సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
సంపుటి: 17 | సంచిక: 136
పేజీలు: 08 | వెల: రూ.2:00
హైదరాబాద్ | గురువారం 14 మే 2026
Published from Hyderabad, Vijayawada.



## పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యం

**పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల అనివార్యం**

**ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ,మే13(సాక్ష్యం): పశ్చిమాసియా ఉద్రిక్తతల ఫలితంగా చమురు ధరలు పెంచక తప్పదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇలానే కొనసాగితే భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చున్నారు. స్విట్జర్లాండ్‌లో స్విస్

మిగతా 2 లో..



## నీట్ పేపర్ లీక్‌లో సిబిఐ దూకుడు

- దేశంలో ఏకకాలంలో సోదాలు
- ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ప్రకటన

న్యూఢిల్లీ,మే13 (సాక్ష్యం): దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సీబీఐ అధికారులు దర్యాప్తులో కీలక మలుపు చోటుచేసుకుంది. నీట్ యూజీ-2026

మిగతా 2 లో..



## క్రైమ్‌లో తెలంగాణ రైజింగ్

**వెల్‌డన్ రాహుల్ గాంధీ అంటూ.. కేటీఆర్ ట్వీట్**

హైదరాబాద్,మే13(సాక్ష్యం): తెలంగాణలో ఆడబిడ్డలపై నేరాలు పెరగడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. అత్యధిక కేసులు కలిగిన

మిగతా 2 లో..



## భారత్‌కు ఇంధన కొరత రానివ్వం

**సరఫరాలో లోటు రాకుండా చూస్తాం**

**రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ హామీ**

మాస్కో,మే13 (సాక్ష్యం): ఇంధన సరఫరా విషయంలో భారత ప్రయోజనాలకు నష్టం జరగనివ్వబోమని రష్యా విదేశాంగ మంత్రి

మిగతా 2 లో..



## హైదరాబాద్‌లో ఊబర్ ఎక్సలెన్స్ సెంటర్

### ఫ్యూచర్ సిటీలో ఊబర్ కార్పోరేట్ ఆఫీస్

### సీఎం రేవంత్‌రెడ్డితో భేటీలో ఖోస్రోషాహి వెల్లడి

హైదరాబాద్,మే 13 (సాక్ష్యం): హైదరాబాద్‌లో ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డికి ఉబర్ సీఈవో తెలిపారు. అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన ఈ మొదటి సెంటర్‌లో 600 మంది ఇంజనీర్లు పనిచేస్తున్నారని సీఈవో వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఉబర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఆసక్తి చూపించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జూబ్లీహిల్స్ నివాసంలో ఉబర్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దారా ఖోస్రోషాహి బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఉబర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మధు కన్నన్, ఉబర్ ఇండియా, సౌత్ ఆసియా ప్రెసిడెంట్ ప్రభ్‌జీత్ సింగ్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ప్రవీణ్ నిప్పల్లి నాగ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఉబర్ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ముందుకు సాగుతామని సీఈవో ఖోస్రోషాహి స్పష్టం చేశారు. పార్కింగ్ వ్యాపారంలోకి వచ్చే అంశాన్ని పరిశీలించాలని ఉబర్ సీఈవోకి సూచించారు ముఖ్యమంత్రి. దేశంలోని ప్రముఖ నగరాల్లో పార్కింగ్ సమస్యను ఉబర్ ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు సీఎం. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మల్టీ లెవల్ పార్కింగ్

మిగతా 2 లో..

# నెగ్గిన విజయ్

## విశ్వాస పరీక్షలో నెగ్గిన విజయ్

- తమిళనాడు అసెంబ్లీలో 144 మంది మద్దతు
- విశ్వాస పరీక్షను బహిష్కరించిన డీఎంకే
- అన్నాడీఎంకే చీలిక వర్గం టీవీకేకు అనుకూల ఓటు
- ప్రజల విశ్వాసాన్ని కాపాడుకుంటామన్న సీఎం విజయ్




చెన్నై,మే13(సాక్ష్యం): తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ తన బలాన్ని నిరూపించుకున్నారు. బుధవారం జరిగిన బలపరీక్షలో 144 మంది ఎమ్మెల్యేలు అధికార టీవీకే పార్టీకి అనుకూలంగా ఓటు వేశారు. మరో 22 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. ఐదుగురు ఎమ్మెల్యేలు తటస్థంగా ఉన్నారు. ఈ సందర్భంగా మూజువాణి ఓటుకు బదులుగా స్పీకర్ సభలో ఒక్కో సభ్యుడి మద్దతు గురించి అడిగి తెలుసుకుని వారి ఓటును నమోదు చేసుకున్నారు. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు, వీసీకే, ఐయూఎమ్ఎల్ పార్టీల ఎమ్మెల్యేలు టీవీకేకు అనుకూలంగా ఓటు వేశారు. అన్నాడీఎంకేకు చెందిన పలువురు రెబెల్ ఎమ్మెల్యేలూ విజయ్‌కు మద్దతుగా నిలిచారు. ఇక డీఎంకే ఈ విశ్వాసపరీక్షను బహిష్కరించింది. పార్టీకి చెందిన 59 మంది ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. దీంతో, సభలో సభ్యుల సంఖ్య తగ్గి మ్యాజిక్ మార్కులో కూడా ఆ మేరకు కోత పడింది. ఈ క్రమంలో బలపరీక్షలో సీఎం విజయ్ సులువుగా నెగ్గారు. ఈ సందర్భంగా సీఎం విజయ్ ప్రసంగిస్తూ పలు కీలక

మిగతా 3 లో..

## ములాయం చిన్నకొడుకు ప్రతీక్ హఠాన్మరణం

- ఆస్పత్రికి తీసుకెళ్లేలోగానే మరణించినట్లు వెల్లడి
- ప్రతీక్ మృతికి అఖిలేశ్, సీఎం యోగి సంతాపం




లక్నో,మే13(సాక్ష్యం): సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ములాయం సింగ్ యాదవ్ చిన్న కుమారుడు ప్రతీక్ యాదవ్ (38) హఠాన్మరణం చెందారు. బుధవారం ఉదయం 6:15 గంటల సమయంలో ప్రతీక్ యాదవ్ తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను లక్నో ఆసుపత్రికి

మిగతా 3 లో..

# బండి భగీరథ్ అప్‌స్కాండింగ్

- నగరంలో పలుచోట్ల పోస్టర్ల కలకలం
- పోలీసుల విచారణకు భగీరథ్ గైర్హాజరు
- 15న ఆధారాలతో విచారణకు వస్తా
- పోలీసులకు బండి భగీరథ్ లేఖ



హైదరాబాద్,మే13(సాక్ష్యం): కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అవడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. నగరంలోని పలు ప్రాంతాల్లో బండి భగీరథ్ అబ్‌స్కాండింగ్ అంటూ పోస్టర్లు వెలిశాయి. ఈ పోస్టర్లలో 'బండి భగీరథ్ పరారీలో ఉన్నాడు. ఆచూకీ తెలిస్తే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో తెలియజేయండి' అని రాసి ఉంది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఈ పోస్టర్లు దర్శనమిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా బండి భగీరథ్ మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉందని.. అతడు పరారీలో ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు. భగీరథ్

మిగతా 3 లో..

## పుదుచ్చేరి సీఎంగా రంగస్వామి ప్రమాణం

- వరుసగా ఐదోసారి సీఎంగా బాధ్యతలు
- ప్రమాణ కార్యక్రమానికి నితిన్ నబీన్ హాజరు
- ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని



పుదుచ్చేరి,మే13(సాక్ష్యం): కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ఎన్.రంగస్వామి ప్రమాణ స్వీకారం చేశారు. లోక్ భవన్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ కె. కైలాసనాథన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. నమశ్శివాయం, మల్లాడి కృష్ణారావు కేబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. పుదుచ్చేరిలో ఐదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎన్.రంగస్వామి రికార్డు నెలకొల్పారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా

మిగతా 2 లో..

# బంగారం, వెండిపై కస్టమ్స్ డ్యూటీ పెంపు

## 6నుంచి 15 శాతానికి పెంచిన కేంద్రం

న్యూఢిల్లీ,మే13(సాక్ష్యం): బంగారం, వెండి దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని కేంద్రం తాజాగా పెంచింది. బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 10 శాతానికి, అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్టక్చర్ అండ్ డెవలప్‌మెంట్ సెస్‌ను 5 శాతానికి పెంచింది. దీంతో, మొత్తం దిగుమతుల సుంకం 15 శాతానికి చేరింది. గతంలో ఇది 6 శాతంగా ఉండేది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 95.75కి పతనమైన నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వం

మిగతా 2 లో..





## బక్రీద్ సందర్భంగా ప్రత్యేక చర్యలు

**అధికారులతో డీజీపీ సివి ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్**

హైదరాబాద్,మే13 (సాక్ష్యం): ఈ నెల 27వ తేదీన జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలని పోలీస్ అధికారులను

మిగతా 3 లో..

## బండి భగీరథ్ అరెస్ట్ తప్పదు

- ఆయనను రక్షించాల్సిన అవసరం మాకేముంది
- మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్



హైదరాబాద్,మే13 (సాక్ష్యం): పోక్సో కేసులో ఆరోపణలు రాగానే అరెస్ట్ చేయాలని.. చట్టం ప్రకారం నడుచుకోకపోతే ఇబ్బందులు తప్పవని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను తప్పకుండా అరెస్ట్ చేస్తారని తెలిపారు. బండి సంజయ్ కొడుకు పరారీలో ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిఖార్సైన కాంగ్రెస్ లీడర్ అని చెప్పుకొచ్చారు. బండి సంజయ్ కుమారుడి కేసులో ఎలాంటి జాప్యం లేదని వెల్లడించారు. పోక్సో చట్టం

మిగతా 2 లో..

# సంపాదకీయం

## ఎన్‌టిఎ వైఫల్యంతో విద్యార్థులకు శాపం!

కొందరు మాఫియాతో చేతులు కలపడం వల్లనే పేపర లీకేజీలు జరుగుతున్నాయి. వారిని గుర్తించాలి. కఠినంగా శిక్షించాలి. నీట్ పేపర్ దోషులకు కఠిన శిక్షలు పడితే తప్ప ఇలాంటి తప్పిదాలు పునరావృతం అవుతూనే ఉంటాయి. ఒకప్పుడు టెన్త్ లేదా ఇంటర్ పరీక్ష పేపర్లు లీక్ అయితే సంబంధిత మంత్రి రాజీనామా చేసేవారు. అంతగా నైతిక బాధ్యత వహించేవారు. కానీ నీట్ పేపర్ లీక్ కావడం లక్షల మంది విద్యార్థుల భవితవ్యాన్ని ప్రమాదంలో పడేసింది. దేశంలో వైద్య విద్య పట్టణ ప్రాంతాల్లోని ఎగువ మధ్యతరగతి, ఉన్నత వర్గాల వారికే అందుబాటులో ఉంది. సామాన్యులు వైద్య విద్య చదివించడం దాదాపు అసాధ్యమైన పరిస్థితి ఏర్పడింది. గతంలో ప్రతి రాష్ట్రం ఎంసెట్ నిర్వహించుకోవడంతో ఇలాంటి బాధలు ఉండేవి కావు. నీట్‌ను తమిళనాడు అస్సలు ఒప్పుకోలేదు. కానీ 2017లో మోడీ ప్రభుత్వం కేంద్రీకరణ విధానాల్లో భాగంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్‌టిఎను తీసుకొచ్చి, రాష్ట్రాల పరిధిలో ఉన్న వైద్య విద్య ప్రవేశార్హత నీట్ లో భాగం చేశారు. అన్ని పరీక్షలను తన చెప్పు చేతల్లో ఉంచుకోవాలన్న మోడీ ప్రభుత్వ విధానంతో లీక్ లు, అవకతవకలు షరా మామూలుగా మారిపోయాయి. నీట్ విధానం అన్యాయమని, ఈ విధానాన్ని రద్దు చేసి, వికేంద్రీకరించాలని దక్షిణాది రాష్ట్రాలు కేరళ, తమిళనాడు, కర్ణాటక అసెంబ్లీలో తీర్మానాలు చేశాయి. దాదాపు 400 మందితో ఏర్పడిన ఎన్‌టిఎ నీట్ సహా 46 పరీక్షలను సమన్వయం చేయాల్సి ఉండటం, అందులోనూ అనర్హులు, అక్రమార్కులు భాగస్వాములు కావడం వల్ల ఇవాళ నీట్ పరీక్ష రద్దుకు కారణమయ్యింది. గతంలో నాలుగు సార్లు నీట్, ఒకసారి యుజిసి నెట్ లీక్ కావడమే ఇందుకు నిదర్శనం. 2024లో నీట్ యుజి పరీక్ష అవకతవకలపై బీహార్‌లో అరెస్టులు, సకాలంలో పేపర్ ఇవ్వక పోవడం వల్ల గ్రేస్ మార్క్ లు ఇవ్వాల్సి రావడం సహా ఎన్నో అంశాలు కలకలం రేపాయి. చర్చనీయాంశం అయ్యాయి. పూర్తి భద్రతా ప్రోటోకాల్ పాటించామని, జిపిఎస్ ట్రాక్ చేసిన వాహనాలు, ఎ.ఐ నియంత్రిత సిసి టివి, బయోమెట్రిక్, 5 జి జామర్లు వంటి చర్యలు తీసుకున్నామని ఎన్‌టిఎ చెబుతున్నా అక్రమాలు జరుగుతున్నాయంటే పేపర్ లీక్ మాఫియాను అరికట్టడంలో వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. విద్యార్థుల కలలను భగ్నం చేసే పేపర్ లీక్ లను అడ్డుకోకపోగా, కనీసం నోరుమెదపని ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉండటం సిగ్గుచేటు. పరీక్షా పే చర్చ అంటూ విద్యార్థులతో చర్చించే ప్రధానికి ఏటా జరుగుతున్న పేపర్ లీక్ లపై కనీసంగా మాట్లాడడం లేదు. అవిశ్రాంతంగా శ్రమించి ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులు మరోసారి మానసిక ఒత్తిడి, తల్లిదండ్రులపై ఆర్థిక భారం, అనిశ్చితితో శిక్ష అనుభవిస్తున్నారు. వ్యవస్థ ఇన్ని లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుంటే మోడీ ఇప్పుడు ఎందుకు మాట్లాడరన్నదే ప్రశ్న. నిజానికి నీట్ పరీక్షను తప్పించి ఆయా రాష్ట్రాలకు మునుపటి మాదిరి ఎంసెట్ నిర్వహించుకునే వెసలుబాటు కల్పించడం మేలు. లేదా నీట్ వైఫల్యాలపై చర్యలు తీసుకోవాలి. సిబిఐ విచారణకు ఆదేశించినా అది ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నది కూడా అనుమానమే. పేపర్ లీక్ పై కేంద్రప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలి. బాధ్యులకు కఠిన శిక్షలు పడేలా చేయాలి. విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడకుండా తక్షణ చర్యలు చేపట్టాలి. ఈ నెల 3వ తేదీన నిర్వహించిన నీట్ (యూజీ)–2026 పరీక్షను ఎన్‌టీఏ రద్దు చేసింది. పరీక్షను మళ్లీ నిర్వహించటం అనేక మంది విద్యార్థులకు, వారి కుటుంబాలకు ఇబ్బంది కలిగించే నిర్ణయమేనని చెప్పకతప్పదు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై సీబీఐ దర్యాప్తునకు కేంద్రం ఆదేశించింది. పరీక్ష రద్దు నేపథ్యంలో లక్షలాది మంది విద్యార్థులు మళ్లీ పరీక్ష రాయాల్సిన దుస్థితి నెలకొంది. సాధారణంగా ఈ అక్రమాలు గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోతుంటాయి. అయితే, ఈసారి ఏజెంట్లు ఒకర్ని మించి మరొకరు సొమ్ము చేసుకునే ఉద్దేశంతో విచ్చలవిడిగా పేపర్‌ను అమ్మటంతో ఈ వ్యవహారం బయటపడింది.ఇలా లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం కేవలం కేంద్ర వైఫల్యంగానే చూడాలి. వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నేషనల్ ఎలిజబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) కుంభకోణాలకు ఆలవాలంగా మారడం గర్హనీయం. ఈ నెల 3న జరిగిన నీట్ యుజి 2026 పరీక్ష ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని తేలడంతో పరీక్షను రద్దు చేసి, సిబిఐ విచారణకు జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్‌టిఎ) ఆదేశించింది. పేపర్ లీక్, పరీక్ష రద్దుతో 22 లక్షల మంది విద్యార్థులు అనవసరమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. పరీక్షలకు 42 గంటల ముందే రాజస్థాన్‌లోని సీకర్‌లో వాట్సాప్ లో అందుబాటు లోకి వచ్చిన 'అంచనా పేపర్' లో కెమిస్ట్రీ, బయాలజీ విభాగాల్లో 120 నుంచి 140 ప్రశ్నలు నీట్ పరీక్షలో వచ్చాయంటే పరీక్ష నిర్వహణలో డొల్లతనం వెల్లడవుతుంది. ఈ పేపర్‌లోని ప్రశ్నలు ప్రిపేరైన విద్యార్థులు 720 మార్కుల్లో 600 వరకు స్కోర్ చేసి ఉండవచ్చన్నది నిపుణుల మాట. ఈ నెల 1 నుండి అంచనా పేపర్ అభ్యర్థులకు చేరిందని, రూ.20 వేల నుంచి రూ.2 లక్షల వరకూ విక్రయించారని అధికారులు గుర్తించి, పలువురు నిందితులను అరెస్టు చేశారు. ఏదేమైనా ఇలాంటి విషయాల్లో కేంద్రం కఠినంగా వ్యవహరించాల్సి ఉంది.

## నీట్ పేర్ లీక్‌లో సిబిఐ దూకుడు

మొదటిపేజీ తరువాయి..

పేపర్ లీక్ కేసులో సీబీఐ తన దర్యాప్తును మరింత వేగవంతం చేసింది. ఈ కేసులో ఇప్పటి వరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు సీబీఐ అధికారికంగా ప్రకటించింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఒకేసారి సోదాలు నిర్వహిస్తోంది. ఈ లీకేజ్ వెనుక ఉన్న ప్రధాన ముఠాను బయటకు తీసుకురావడానికి అధికారులు కృషి చేస్తున్నారు. నీట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలిగించింది. ఈ నేపథ్యంలో సీబీఐ ప్రత్యేక బృందాలు




రాజస్థాన్, హరియాణా, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నాయి. సోదాల సమయంలో అనేక ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, డాక్యుమెంట్లు, బ్యాంక్ లావాదేవీలకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సీబీఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ కేసులో ప్రశ్నాపత్రం లీక్, మధ్యవర్తుల వ్యవస్థ, భారీ మొత్తాల్లో డబ్బుల లావాదేవీలు జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు లభించాయి. ఈ వ్యవహారంలో పరీక్షకు ముందుగానే కొందరు అభ్యర్థులకు ప్రశ్నాపత్రం అందించినట్లు అనుమానిస్తున్నారు. సీబీఐ అధికారులు ఇప్పటివరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురు రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందినవారు కాగా, ఒకరు హరియాణాలోని గురుగ్రామ్‌కు చెందిన వ్యక్తి. మరొకరు మహారాష్ట్ర లోని నాసిక్ ప్రాంతానికి చెందినవారు. అరెస్టయిన వ్యక్తులు ప్రశ్నాపత్రం సేకరణ, పంపిణీ, అభ్యర్థులతో సంబంధాలు ఏర్పరచడం వంటి కీలక కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. వీరిని కోర్టులో హాజరుపరిచి కస్టడీకి తీసుకుని సమగ్రంగా విచారిస్తున్నారు. రాజస్థాన్ రాష్ట్రంలోని జమ్వా రామ్‌గఢ్ ప్రాంతానికి చెందిన మంగీలాల్, దినేశ్ బివాల్ సోదరులను సీబీఐ అధికారులు బుధవారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు. ఈ ఇద్దరు ఈ పేపర్ లీక్ వ్యవహారంలో ప్రధాన మధ్యవర్తులుగా వ్యవహరిం చినట్లు అనుమానిస్తున్నారు. వారి ఇళ్లలో నిర్వహించిన సోదాల్లో పలు డిజిటల్ ఆధారాలు, బ్యాంక్ ఖాతాల వివరాలు, అభ్యర్థుల జాబితాలు లభించినట్లు సమాచారం. వీరి ద్వారా మరికొందరు అనుమానితుల వివరాలు కూడా సీబీఐకి లభించినట్లు తెలుస్తోంది. రాజస్థాన్‌లో సోదాలు కొనసాగుతుండగానే మహారాష్ట్రలో కూడా సీబీఐ తన దర్యాప్తును విస్తరించింది. అక్కడ ఇద్దరు మహిళలను అధికారులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ మహిళలు అభ్యర్థులు, మధ్యవర్తుల మధ్య సంబంధాలు ఏర్పరచడంలో కీలక పాత్ర పోషించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీరి ఫోన్ కాల్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీలు, సోషల్ మీడియా కమ్యూనికేషన్‌లను అధికారులు విశ్లేషిస్తున్నారు. ఈ వ్యవహారం అంతర్రాష్ట్ర నెట్‌వర్క్ ద్వారా నిర్వహించినట్లు సీబీఐ అధికారులు భావిస్తున్నారు. బుధవారం దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది. మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు సహా పలు డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకుంది. దిల్లీలోని 'జాతీయ పరీక్షల సంస్థ' (ఎన్‌టీఏ) ప్రధాన కార్యాలయాన్నీ సందర్శించి.. రద్దయిన పరీక్షకు సంబంధించిన డాక్యుమెంట్స్‌ను సేకరించింది. ఈ పరీక్షా ప్రక్రియలో పాలుపంచుకున్న అధికారులతో సీబీఐ బృందం మాట్లాడినట్లు అధికారులు తెలిపారు. ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణల నేపథ్యంలో.. ఈ నెల 3న నిర్వహించిన నీట్–యూజీ పరీక్షను ఎన్‌టీఏ రద్దు చేసిన విషయం తెలిసిందే.

## భారత్‌కు ఇంధన కొరత రానివ్వం

మొదటిపేజీ తరువాయి..

సెర్గీ లావ్రోవ్ హామీనిచ్చారు. ఇంధన సరఫరాకు సంబంధించిన ఒప్పందాలన్నింటినీ నెరవేర్చుతామన్నారు. త్వరలో భారత పర్యటనకు రానున్న లావ్రోవ్



ఓ వార్తా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. భారత్, రష్యాల మధ్య సంబంధాలు స్నేహంపై ఆధారపడి ఉన్నాయని, వాటి దారులు వేరయ్యే పరిస్థితి ఎప్పటికీ ఉండదని స్పష్టం చేశారు. ఇంధన సరఫరా విషయంలో భారత ప్రయోజనాలకు నష్టం జరగనివ్వం. చమురు సరఫరాలో ఆటంకం కలగనివ్వం. భారత అవసరాల దృష్ట్యా గ్యాస్, చమురు, బొగ్గు వంటివి సరఫరా చేస్తూనే ఉంటాం. భారత్–రష్యా బంధాలను బలహీనపరిచేందుకు కొందరు చేస్తున్న ప్రయత్నాల పట్ల ఇరు దేశాలు అప్రమత్తంగా ఉండాలి. కుడంకుళం అణు విద్యుత్ కేంద్రం కోసం కొత్త పవర్ యూనిట్ల నిర్మాణంలో మా సహకారం కొనసాగుతుంది' అని లావ్రోవ్ తెలిపారు. హిందూ–రూసీ భాయ్ భాయ్ అనేది మన సంస్కృతిలో ఒక భాగం. భారతీయ సినిమాలు, రాజ్ కపూర్, టెలివిజన్ సిరీస్‌లకు రష్యాలో ఎంతో ఆదరణ ఉంది. సైనిక సహకారం, ఇంధన సరఫరాలు, ఆర్థిక వ్యవస్థ.. ఇలా ఎన్నో రంగాల్లో ఇరు దేశాల మధ్య బంధం చాలా దృఢంగా ఉంది. అది ఎప్పటికీ కొనసాగుతుంది' అని లావ్రోవ్ స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో ఊబర్ ఎక్సలెన్స్ సెంటర్

మొదటిపేజీ తరువాయి..

సెంటర్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. సీఎం సూచనపైన సమగ్ర అధ్యయనం చేస్తామని ఉబర్ ప్రతినిధులు తెలిపారు. వ్యాపార విస్తరణకు అన్నివిధాలుగా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని ఉబర్ ప్రతినిధులకు సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.



## క్రైమ్‌లో తెలంగాణ రైజింగ్

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం.. మహిళలపై నేరాల్లో దేశంలోనే అగ్రస్థానానికి చేరిందని ఆరోపించారు. తెలంగాణ మహిళలపై నేరాల రేటులో దేశంలోనే మొట్టమొదటి స్థానంలో నిలిచిందని, సైబర్ నేరాలు కూడా భారీగానే పెరిగాయని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ ద్వారా కేటీఆర్ మండిపడ్డారు. దేశంలోని ముఖ్యమంత్రుల్లో అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్న సీఎం రేవంత్ రెడ్డి అని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ఇచ్చిన నివేదికను ఈ సందర్భంగా కేటీఆర్ ప్రస్తావించారు. 'దేశంలోనే ఏ ముఖ్యమంత్రికి లేనంతగా సీఎం/హోంమంత్రి రేవంత్ రెడ్డిపై అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఆయన నాయకత్వంలో ఇప్పుడు తెలంగాణ మహిళలపై నేరాల్లో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. సైబర్ నేరాల్లో కూడా టాప్‌లో ఉంది.' అని ట్విట్టర్ (ఎక్స్)లో కేటీఆర్ పేర్కొన్నారు. వెల్‌డన్ రాహుల్ గాంధీ.. నిజంగానే తెలంగాణ రైజింగ్ అంటూ కాంగ్రెస్ నాయకత్వాన్ని వ్యంగ్యంగా అభినందించారు.

# బంగారం, వెండిపై కస్టమ్స్ డ్యూటీ పెంపు

మొదటిపేజీ తరువాయి..

కస్టమ్స్ డ్యూటీని పెంచింది. బంగారం వినియోగంలో భారత్ ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్న విషయం తెలిసిందే. వెండి వినియోగంలో ప్రథమ స్థానంలో ఉంది. దేశీయ అవసరాల కోసం భారత్ ఎక్కువగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇక ఈక్విటీ మార్కెట్‌లో రాబడులు మందగించిన నేపథ్యంలో గతేడాది భారత్‌లో బంగారానికి డిమాండ్ పెరిగింది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ నివేదిక ప్రకారం, ఈ మార్చితో ముగిసిన త్రైమాసికంలో గోల్డ్ ఆధారిత ఎక్స్‌చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లో పెట్టుబడులు గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 186 శాతం మేర పెరిగాయి. కస్టమ్స్ డ్యూటీ పెంపుతో బంగారం, వెండికి డిమాండ్ తగ్గే అవకాశం ఉంది.



ఇప్పటికే ధరలు అధికంగా ఉన్నందున కస్టమ్స్ డ్యూటీ పెంపుతో బంగారం, వెండికి డిమాండ్ తగ్గవచ్చని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. బంగారం, వెండి దిగుమతుల కట్టడి కోసం ఇటీవల ప్రభుత్వం 3 శాతం ఐజీఎస్‌టీ విధించింది. దీంతో, బ్యాంకులు దిగుమతులకు దాదాపు నెల రోజుల పాటు బ్రేక్ చెప్పాయి. ఫలితంగా ఏప్రిల్‌లో దిగుమతులు 30 ఏళ్ల నాటి కనిష్ఠాన్ని తాకాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులను తట్టుకునేందుకు దేశ ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని ప్రధాని మోదీ ఆదివారం పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

## పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యం

మొదటిపేజీ తరువాయి..

నేషనల్ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఎ.ఓ.ఈ) నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో ఈ మేరకు ఆయన మాట్లాడారు. ఇరాన్ యుద్ధం కారణంగా ముడి చమురు సరఫరాకు ఆటంకం కలిగితే, ప్రభుత్వం ఆ భారాన్ని వినియోగదారుల పైకి బదిలీ చేసే అవకాశం ఉందని గవర్నర్ అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలను తగ్గించిందని, చమురు కంపెనీలు నష్టాలను భరిస్తూ ధరలను నియంత్రిస్తున్నాయని గవర్నర్ తెలిపారు. అయితే ఇది ఎంతకాలం సాధ్యమవుతుందనేది ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. చమురు ధరలు పెరిగితే అది దేశ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా వస్తువుల రవాణా ఖర్చులపై ప్రభావం చూపి ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలని, వీలైనంత వరకు ప్రజా రవాణాను ఉపయోగించాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలను కోరారు. బంగారం కొనుగోళ్లను ఏడాది పాటు వాయిదా వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే బంగారంపై కస్టమ్స్ సుంకాన్ని 6 నుంచి 15 శాతానికి కేంద్రం పెంచింది. దీంతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. గత కొంతకాలంగా చమురు ధరలూ పెంచుతారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో గవర్నర్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## బండి భగీరథ్ అరెస్ట్ తప్పదు

మొదటిపేజీ తరువాయి..

తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బండి భగీరథ్‌ను తప్పించే అవసరం తమకు లేదన్నారు. భగీరథ్ విదేశాలకు వెళ్లారని అనుకోవడం లేదని అన్నారు. మోదీని ప్రధాన మంత్రిగా మాత్రమే చూస్తామని పీసీసీ చీఫ్ అన్నారు. ప్రధాని




మోదీ ఏదో ఇస్తారని అనుకుంటే ఏమీ ఇవ్వలేదని విమర్శించారు. బీజేపీలో అంతర్గత కుమ్ములాటలు ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ కంటే బీజేపీలో ఎక్కువ గ్రూపు తగాదాలు ఉన్నాయన్నారు. బండి భగీరథ్ కేసులో బాధితురాలికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వెనుకంజ వేయదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో విజయలక్ష్మికి మహిళా కమిషన్ చైర్మన్ పదవి ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు. ఎవరికి వారు తెలంగాణ జాతిపిత అనుకుంటే ఎలా.. జాతిపిత అనే బిరుదు ప్రజలు ఇవ్వాలన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ ఉద్యమంలో మొదటి నుంచి ఉన్నారని.. కవిత, కేటీఆర్ తర్వాత వచ్చారని తెలిపారు. తెలంగాణలోనూ ÷ూఎఖీతో అక్రమాలు చేయాలని బీజేపీ చూస్తోందని ఆరోపించారు. ఎవరి ఓటును వాళ్లు కాపాడుకోవాలని సూచించారు. మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌజ్‌కు పరిమితమై వ్యక్తిగత జీవితానికి అలవాటు పడ్డారన్నారు. రాష్ట్రంలో గతం కంటే ఈసారి ఎక్కువగా పంట దిగుబడి వచ్చిందని మహేశ్ అన్నారు. ధాన్యం కొనుగోలు జరుగుతోందని.. ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. గత ప్రభుత్వం చేస్తున్న అప్పులు తీర్చుతూనే అభివృద్ధి చేస్తున్నామన్నారు. బెంగాల్‌లో బీజేపీ ప్రజాస్వామ్యబద్ధంగా గెలవలేదని మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు.

# తప్పు చేస్తే ఎంతటివారైనా శిక్షార్హులే

### బండి భగీరథ్ విషయంలో వెనకడుగు లేదు: మంత్రి సీతక్క స్పష్టీకరణ

మహబూబాబాద్,మే13 (సాక్ష్యం): భగీరథ్ కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా తాత్సారం చేయలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే పోక్సో కేసు నమోదు చేశామని వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన కారణంగా కేసు నమోదు చేయడంలో ఒక్క రోజు ఆలస్యం జరిగిన మాట వాస్తవమేనని మంత్రి సీతక్క ఒప్పుకున్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి భగీరథ్‌కు సంబంధించిన కేసు వివాదంపై మంత్రి సీతక్క స్పందించారు. కేంద్ర మంత్రి అయినా, ప్రధానమంత్రి అయినా తప్పు చేస్తే శిక్ష పడాల్సిందేనని అన్నారు. ఈ కేసులో సిట్ ఏర్పాటు చేయడం కాలయాపన కోసం కాదని, నిజానిజాలు వెలికితీయడానికేనని పేర్కొన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు ఎంతటి వారైనా పోలీసుల విచారణకు హాజరు కావాల్సిందేనని మంత్రి స్పష్టం చేశారు. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబాలు మహిళలను గౌరవించాలని, ప్రజలను ప్రేమించాలని ఈ సందర్భంగా సీతక్క విజ్ఞప్తి చేశారు. బాలికపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయ్యింది. అప్పటి నుంచి అతను పరారీలో ఉన్నట్లు సమాచారం. బుధవారం



పోలీసుల ఎదుట భగీరథ్ హాజరుకావాల్సి ఉంది. అయితే, వ్యక్తిగత కారణాల దృష్ట్యా ఈ నెల 15వ తేదీన విచారణకు హాజరవుతానని పేర్కొంటూ పేట్ బషీరాబాద్ పోలీసులకు, సిట్ అధికారులకు ఈ–మెయిల్‌తో పాటు భగీరథ్ ఓ లేఖ పంపించారు.

## పుదుచ్చేరి సీఎంగా రంగస్వామి ప్రమాణం

మొదటిపేజీ తరువాయి..

పలువురు సీనియర్ బీజేపీ నాయకులు, మిత్రపక్షాల నేతలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం మీడియాతో రంగస్వామి మాట్లాడారు. ఎన్డీయే కూటమికి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిపై మరింతగా దృష్టి సారిస్తుందని, ప్రజా సంక్షేమం కోసం అవసరమైన అన్ని పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. పుదుచ్చేరిని ప్రధాన అభివృద్ధి, పర్యాటక కేంద్రంగా మార్చనున్నట్లు కూడా ఆయన తెలిపారు. పుదుచ్చేరిని సింగపూర్‌లా అభివృద్ధి చేయబోతున్నట్లు సీఎం రంగస్వామి ప్రకటించారు. పుదుచ్చేరిలో ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంపై ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ప్రమాణ స్వీకారం చేసిన ముఖ్యమంత్రి, మంత్రులకు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టు పెట్టారు. 'పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎన్.రంగస్వామికి అభినందనలు. అక్కడ అభివృద్ధి ప్రస్థానాన్ని బలోపేతం చేసిన అనుభవజ్ఞుడైన, సమర్థవంతమైన పరిపాలకుడిగా ఆయన తనదైన ముద్ర వేశారు. కొత్త మంత్రులు పురోగతికి దోహదపడతారని, అక్కడి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాను' అని మోదీ పోస్టు చేశారు. 30 స్థానాలున్న పుదుచ్చేరి అసెంబ్లీకి ఇటీవల ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి మెజారిటీ సీట్లు గెలుచుకుంది. ఈ కూటమిలో సీఎం రంగస్వామికి చెందిన ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ 12 స్థానాలు గెలుచుకోగా, బీజేపీ 4 స్థానాలను కైవసం చేసుకుంది. ఏఐఏడీఎంకే, ఎల్జేకే చెరో స్థానాన్ని దక్కించుకున్నాయి.

# నెగ్గిన విజయ్



మొదటిపేజీ తరువాయి..

వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వంలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ప్రజలను నమ్ముకునే ఎన్నికల బరిలోకి దిగామని గుర్తు చేసుకున్నారు. అన్ని వర్గాలకు తమపై నమ్మకం ఉందని అన్నారు. తమను గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇక టీవీకేకు మద్దతిచ్చిన అన్నాడీఎంకే రెబెల్ ఎమ్మెల్యేల తరపున సీనియర్ నేత వేలుమణి మాట్లాడుతూ తాము ఎలాంటి మంత్రి పదవులనూ ఆశించట్లేదని అన్నారు. ప్రలోభాలు చూపించి మద్దతు కూడగట్టాల్సిన అవసరం తమకు లేదని సీఎం విజయ్ ఈ సందర్భంగా బదులిచ్చారు. తమ ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతిచ్చిన పార్టీలకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు. మా ప్రభుత్వం ఐదేళ్ల పాటు ఉంటుంది. లౌకిక విధానాన్ని అవలంబిస్తూ పాలన సాగిస్తాం. గత ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తాం. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టిసారిస్తాం. అందరికీ సామాజిక న్యాయాన్ని అందించే బాధ్యత మాది' అని విజయ్ పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఓఎస్డీ నియామకంపై వచ్చిన విమర్శలపై స్పందిస్తూ.. దాన్ని పునఃసమీక్షిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రికి ప్రత్యేక విధుల అధికారి గా రిక్కి రాధన్ పండిట్ వెట్రివేల్‌ను నియమించడంపై పలు పార్టీల నుంచి వ్యతిరేకత ఎదురైంది. అంతకుముందు చర్చ సందర్భంగా శాసనసభలో ఒకింత గందరగోళం నెలకొంది. అన్నాడీఎంకే అధినేత, మాజీ సీఎం పళనిసామి మాట్లాడుతూ.. విజయ్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. తమ ఎమ్మెల్యేలకు ఆయన డబ్బులు ఆఫర్ చేశారని ఆరోపించారు. బలపరీక్షకు ముందు తమ పార్టీ ఎమ్మెల్యేలను సీఎం కలవడం సమంజసం కాదని పేర్కొన్నారు. అన్నాడీఎంకే పార్టీ ఐక్యంగానే ఉందని.. తమ ఎమ్మెల్యేలంతా విజయ్‌కు వ్యతిరేకంగా ఓటేస్తారని పళనిస్వామి తెలిపారు. అయితే, ఈ వ్యాఖ్యలను అన్నాడీఎంకే రెబల్ వర్గం ఎమ్మెల్యేలు ఖండించారు. తామంతా విజయ్‌కే మద్దతిస్తామని రెబల్ వర్గం నేత వేలుమణి స్పష్టంచేశారు. ఇక చర్చలో డీఎంకే ఎమ్మెల్యే ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ విజయ్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 'ఈ రాష్ట్రానికి రియల్ ప్రభుత్వం కావాలి. రీల్ ప్రభుత్వం కాదు. టీవీకే ప్రభుత్వానికి మెజార్టీ లేదు. మా కూటమిలోని పార్టీలు ఇప్పుడు మద్దతివ్వడం వల్లే విజయ్ గట్టెక్కగలుగుతున్నారు. ప్రభుత్వ ఏర్పాటు కోసం ఎమ్మెల్యేల కొనుగోళ్లకు పాల్పడ్డారు. దీనివల్ల రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటోంది' అని ఉదయనిధి విమర్శించారు. విజయ్‌ను రాష్ట్రంలో మెజారిటీ ప్రజలు తిరస్కరించారని అన్నారు. విశ్వాసపరీక్ష సందర్భంగా అన్నాడీఎంకే మద్దతును కొనుగోలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. ఇప్పటివరకూ డీఎంకే అమలు చేసిన పథకాలను కొనసాగించాలని కూడా డిమాండ్ చేశారు. అనంతరం బలపరీక్ష ఓటింగ్‌లో తాము పాల్గొనబోమంటూ సభ నుంచి డీఎంకే సభ్యులు వాకౌట్ చేశారు. 234 శాసనసభ స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ 108 స్థానాల్లో గెలుపొందింది. ఇందులో విజయ్ రెండుచోట్ల పోటీ చేశారు. డీఎంకే 59, అన్నాడీఎంకే 47 చోట్ల గెలుపొందింది. కాంగ్రెస్ 5, పీఎంకే 4, ఐయూఎంఎల్ 2, సీపీఐ 2, వీసీకే 2, సీపీఎం 2, భాజపా 1, డీఎండీకే 1, ఏఎంఎంకే 1 చోట విజయం సాధించాయి.

## ఎయిర్ ఇండియా సంచలన నిర్ణయం

### పలు అంతర్జాతీయ సర్వీసులు నిలిపివేత



న్యూఢిల్లీ,మే13 (సాక్ష్యం): ఎయిర్ ఇండియా విమానయాన సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పలు అంతర్జాతీయ విమాన సర్వీసులను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇంధన ధరల పెరుగుదల, గగనతల ఆంక్షల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు మొత్తం ఆరు ప్రధాన అంతర్జాతీయ మార్గాల్లో విమానాలను నిలిపివేస్తున్నట్లు ఓ ప్రకటన జారీ చేసింది. ఢిల్లీ-చికాగో, ముంబై-న్యూయార్క్, ఢిల్లీ-షాంఘై, చెన్నై-సింగపూర్, ముంబై-ఢాకా, ఢిల్లీ-మాలే రూట్లలో సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు పేర్కొంది. ఈ నిర్ణయం జూన్ నుంచి ఆగస్టు మధ్యకాలంలో అమలులో ఉంటుందని తెలిపింది. నష్టాల దృష్ట్యా ఇప్పటికే కొన్ని మార్గాల్లో సర్వీసులను ఎయిర్ ఇండియా తగ్గించింది. ఆ నిర్ణయాన్ని మరికొన్ని రూట్లకు విస్తరిస్తూ తాజాగా ప్రకటన జారీ చేసింది. దీని ప్రకారం ఎయిర్ ఇండియా సంస్థ ప్రతి నెలా 1,200కు పైగా అంతర్జాతీయ విమాన సర్వీసులను నడపనుంది. వీటిలో ఉత్తర అమెరికాకు వారానికి 33, ఐరోపాకు 47, యూకేకు 57, ఆస్ట్రేలియాకు 8, ఫార్ ఈస్ట్, ఆగ్నేయాసియా, సార్క్ ప్రాంతాలకు 158 విమానాల చొప్పున నడవనున్నాయి. అలాగే మారిషస్‌కు వారానికి ఏడు విమాన సర్వీసులు ఉన్నట్లు పేర్కొంది.

## ములాయం చిన్నకొడుకు ప్రతీక్ హఠాన్మరణం

మొదటిపేజీ తరువాయి..

తరలించారు. అయితే, అప్పటికే ఆయన చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ప్రతీక్ యాదవ్ మరణానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రాథమిక పరిశీలనలో ఆయన శరీరంపై ఎటువంటి గాయాల గుర్తులు కనిపించలేదని వైద్యులు పేర్కొన్నారు. మరణానికి గల కారణాన్ని నిర్ధారించడానికి కింగ్ జార్జ్ మెడికల్ యూనివర్సిటీ వైద్యుల బృందం మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించనుంది. ప్రతీక్ యాదవ్.. మూలాయం సింగ్ యాదవ్ రెండో భార్య కుమారుడు, బీజేపీ నాయకురాలు అపర్ణా యాదవ్ భర్త. రాజకీయ కుటుంబంలో జన్మించినప్పటికీ, ప్రతీక్ యాదవ్



ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటూ రియల్ ఎస్టేట్, ఫిట్‌నెస్ రంగాల్లో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన అకాల మరణం ములాయం సింగ్ యాదవ్ కుటుంబంలో, రాజకీయ వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రతీక్ కొంతకాలంగా ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్నారు. దీనికి చికిత్స కూడా తీసుకుంటున్నారు. ఈరోజు ఉదయం ఆయన ఆరోగ్యం క్షీణించడంతో కుటుంబసభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించినా ప్రయోజనం లేకపోయింది. ఉత్తర్‌ప్రదేశ్ రాజకీయాల్లో యాదవ్ కుటుంబం కీలకంగా ఉన్నప్పటికీ.. ఆయన మాత్రం దూరంగా ఉండేవారు. 2011లో ప్రతీక్-అపర్ణ వివాహం జరిగింది. అయితే ఇటీవల వీరిమధ్య విభేదాలు తలెత్తాయి. అపర్ణ వల్ల తమ కుటుంబసభ్యుల మధ్య అనుబంధాలు దెబ్బతిన్నాయంటూ భార్యపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. వ్యక్తిగత స్వార్థంతో తమ కుటుంబాన్ని ఆమె ధ్వంసం చేశారంటూ జనవరిలో ఆయన చేసిన పోస్టు చర్చనీయాంశమైంది. ఈ బంధాన్ని వీలైనంత త్వరగా ముగించాలని అనుకుంటున్నట్లు, విడాకులు తీసుకుంటానని పేర్కొన్నారు. 2017లో లఖ్‌నవూ కంటోన్మెంట్ స్థానం నుంచి సమాజ్‌వాదీ తరపున ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన అపర్ణ ఓడిపోయారు. 2022 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తరపున ప్రచారం చేసిన ఆమె.. ప్రస్తుతం ఆ రాష్ట్ర మహిళా కమిషన్ ఉపాధ్యక్షురాలిగా ఉన్నారు. తాజాగా ప్రతీక్‌ను చేర్పించిన ఆసుపత్రి వద్ద అపర్ణ కనిపించలేదు. ప్రతీక్ యాదవ్ ఈ రోజు మన మధ్య లేరు. చిన్న వయసు నుంచే ఆరోగ్యంపై ఎంతో శ్రద్ధ వహించేవాడు. స్వయంకృషితోనే జీవితంలో ఎదగాలని కోరుకునేవాడు. రెండు నెలల క్రితం కలిసినప్పుడు ఆరోగ్యం, వ్యాపార విస్తరణ గురించి మాట్లాడుకున్నాం అంటూ అఖిలేశ్ యాదవ్ విచారం వ్యక్తంచేశారు. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, భాజపా, సమాజ్‌వాదీ పార్టీ నేతలు ప్రతీక్ మృతికి సంతాపం తెలియజేశారు.

## బక్రీద్ సందర్భంగా ప్రత్యేక చర్యలు

మొదటిపేజీ తరువాయి..

డిజిపి సివి ఆనంద్ ఆదేశించారు. అలాగే సోషల్ మీడియాలో పుకార్లు పుట్టించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. తెలంగాణలో బక్రీద్ పండుగను పురస్కరించుకుని శాంతిభద్రతల పరిరక్షణెళి లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపడుతోందని డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, పశుసంవర్ధక శాఖ సెక్రటరీ కే. ఇలంబర్తి తదితరులతో కలిసి డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడారు. ముఖ్యమంత్రి స్థాయిలో జరిగిన చర్చలు, అనంతరం ఉప ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశ నిర్ణయాల మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. బక్రీద్ పండుగ ఇతర పండుగల కంటే అత్యంత సున్నితమైనదని, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా రెండు వర్గాల మధ్య ఘర్షణలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఇటీవల పశువుల అక్రమ రవాణా ఘటనలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ అమలు కోసమే ఈ వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువుల రవాణా విషయంలో కౌ స్లాటర్ యాక్ట్-1977, ట్రాన్స్‌పోర్ట్ యాక్ట్-1978, ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ-1960 చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో 52 అంతరాష్ట్ర చెక్ పోస్టులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు డీజీపీ వెల్లడించారు. అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలను ముమ్మరం చేయాలని, ముఖ్యంగా రానున్న 15 రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే పశువుల సంతలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. చెక్ పోస్టుల వద్ద పశువుల రవాణాకు సంబంధించిన 'ఫీట్ టు ట్రాన్స్‌పోర్టేషన్', 'ఫిట్ టు స్లాటర్' వంటి ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, పండుగ ముగిసే వరకు ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగాలని ఆదేశించారు. శాంతిభద్రతల విషయంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని డీజీపీ హెచ్చరించారు. పశువుల రవాణాపై ఎవరికైనా అనుమానం ఉంటే పోలీసులకు సమాచారం అందించాలే తప్ప, నేరుగా రోడ్లపైకి వచ్చి ఘర్షణ వాతావరణం సృష్టించకూడదని ఖురేషీలు, గోరక్షక బృందాలకు సూచించారు. నిబంధనలు మీరి రాద్ధాంతం చేసే వారిపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు సస్పెక్ట్ షీట్లు కూడా ఓపెన్ చేస్తామని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు రెండువర్గాల వారితో విడివిడిగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని కోరారు. పోలీస్, మున్సిపల్ పశుసంవర్ధక, రెవెన్యూ శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని, ఇందుకోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసుకొని సమాచారాన్ని ఎప్పటికప్పుడు పంచుకోవాలని సూచించారు. సీజ్ చేసిన పశువులను సంరక్షించేందుకు తగిన విస్తీర్ణంలో క్యాటిల్ పాండ్‌లను ఏర్పాటు చేయాలని, అక్కడ పశువులకు అవసరమైన సౌకర్యాలు ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. అలాగే సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఉంచాలని, గందరగోళం సృష్టించేలా పోస్టులు పెట్టే వారిని స్టేషన్లకు పిలిపించి హెచ్చరించాలని చెప్పారు. గతంలో బక్రీద్ సందర్భంగా నమోదైన కేసులను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని స్పష్టం చేశారు. మున్సిపల్ అధికారులు బక్రీద్ పండుగ అప్రమత్తతో ఉన్నారని స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్ తెలిపారు. కౌ స్లాటర్ యాక్ట్, ట్రాన్స్‌పోర్ట్ యాక్ట్, ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ చట్టాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. పశుసంవర్ధక శాఖ సెక్రటరీ కె. ఇలంబర్తి మాట్లాడారు. పశువుల రవాణాకు సంబంధించిన సర్టిఫికెట్లను ఇచ్చేందుకు వెటర్నరీ డాక్టర్లను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో వెటర్నరీ డాక్టర్లు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపీ, శాంతిభద్రతల డీజీపీ మహేశ్ ఎం భగవత్, ఐజీపీలు చంద్రశేఖర్ రెడ్డి, షానవాజ్ ఖాసిం, కార్తికేయ, ఇంటెలిజెన్స్ డీఐజీ భాస్కరన్ తదితరులు తగు సూచనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, అన్ని జిల్లాల ఎస్పీలు, వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.



# బండి భగీరథ్ అప్‌స్కాండింగ్



మొదటిపేజీ తరువాయి..

కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. తనపై లైంగిక దాడి చేశాడంటూ భగీరథ్‌పై బాలిక ఫిర్యాదు చేసింది. ఈ కేసుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్‌గా స్పందిస్తూ.. తక్షణమే చర్యలు తీసుకోవాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించారు. దీంతో ఈ కేసుపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేస్తూ డీజీపీ ఆదేశాలు జారీ చేశారు. కేసును దర్యాప్తు చేస్తున్న సిట్.. భగీరథ్‌కు నోటీసులు జారీ చేసింది. ఈరోజు(బుధవారం) మధ్యాహ్నం 2 గంటలకు విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. మరోవైపు తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ భగీరథ్.. తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

బండి భగీరథ్.. పోలీసుల విచారణకు గైర్హాజరయ్యారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయ్యింది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ఈ కేసును విచారిస్తోంది. ఇందులో భాగంగా విచారణకు రావాల్సిందిగా భగీరథ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు పోలీసుల ముందు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే సమయం గడిచినప్పటికీ భగీరథ్.. పోలీసుల విచారణకు హాజరుకాలేదు. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో పలు సెక్షన్లను పోలీసులు జోడించారు. బాధితురాలి నుంచి రెండో సారి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. తాజాగా నిందితుడిపై తీవ్రమైన లైంగిక దాడి, ముందుగా ప్లాన్ చేసి లైంగిక చర్యలకు పాల్పడినట్లు సెక్షన్ 5 (తి)ను కూడా పోలీసులు జతపరిచారు. మరోవైపు ముందస్తు బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టులో బండి భగీరథ్ పిటిషన్ వేశారు. గురువారం ఈ పిటిషన్‌పై హైకోర్టు వెకేషన్ బెంచ్ విచారణ చేయనుంది.

ఎట్ బషీరాబాద్ పోలీసులకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ఓ లేఖ పంపించారు. బుధవారం మధ్యాహ్నం పోలీసుల ఎదుట హాజరు కావాల్సి ఉన్నప్పటికీ, వ్యక్తిగత కారణాల నేపథ్యంలో మే 15వ తేదీన విచారణకు హాజరవుతానని తన లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు సిట్ అధికారులకు ఈమెయిల్‌తో పాటు అధికారిక లేఖను కూడా బండి భగీరథ పంపించారు.

ఈ కేసులో విచారణకు హాజరయ్యే సమయంలో కీలక ఆధారాలు, సాక్ష్యాలతో వస్తానని ఆయన స్పష్టం చేశారు. అలాగే సిట్ అధికారుల దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని భగీరథ తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో అవసరమైన సమాచారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. బండి భగీరథ పంపిన లేఖ ప్రస్తుతం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మే 15వ తేదీన జరగనున్న విచారణలో ఆయన సమర్పించే ఆధారాలు కీలకంగా మారే అవకాశం ఉంది. అయితే భగీరథ బెయిల్ కేసులో గురువారం 14న హైకోర్టులో విచారణ జరగాల్సి ఉంది.

**ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లి.**
Altum Credo Home Finance
CIN: U65999PN2016PTC166384
రిజిస్టర్డ్ ఆఫీస్: ప్లాట్ నం. 1-4-249/82, సర్వే నం. 282, ఫ్లోర్ 01, స్ట్రీట్ బ్రహ్మణ్‌కల్, యనమండపం నార్త్ రోడ్, బాలాజీ నగర్ కాలనీ, కొత్త బస్టాండ్ దగ్గర, సూర్యాపేట, తెలంగాణ 508213

**టిజి-సూర్యాపేట బ్రాంచ్ మూసివేత**

సామాన్య ప్రజలకు మరియు మా విలువైన వినియోగదారులకు తెలియజేయునదేమనగా, **సూర్యాపేట**లోని మా బ్రాంచ్ **15 ఆగస్టు 2026** నుండి మూసివేయబడుతోంది.
కొత్త చిరునామాకు సంబంధించిన వివరాల కోసం మరియు తదుపరి సహాయం కోసం, దయచేసి మా వెబ్‌సైట్ **www.altumcredo.com** ను సందర్శించండి లేదా **020-27293709 / 020-27293710 / 7378555666** నంబర్ల ద్వారా మమ్మల్ని సంప్రదించండి.

SILK MARK
**రాష్ట్ర స్థాయి చేనేత ప్రదర్శన-2026**
**చేనేత వస్త్ర ప్రదర్శన మరియు అమ్మకం**
**తేది 08-05-2026 నుండి 17-05-2026 వరకు**
ఉ॥ 10 గంటల నుండి రా॥ 10 గంటల వరకు
బనారస్ ప్రత్యేక సేకరణ | పశ్చిమ బెంగాల్ బొటిక్ వస్తువులు | తస్సర్ కాంత & ప్రింటెడ్ | చందేరి / మహేశ్వరి | కోట | రాజ్‌కోట్ పటోలా | పోచంపల్లి ఇక్కత్ | బెంగుళూరు ప్యూర్ క్రేప్ సిల్క్స్ | బిహార్ & జార్ఖండ్ టస్సర్ డ్రెస్ మెటీరియల్స్ | గద్వాల్ | కళంకారి | కాంచీపురం | పైథాని చీరలు | వెంకటగిరి / ఉప్పాడ జమధాని చీరలు మరియు కాటన్ డ్రస్ మెటీరియల్స్ | బెడ్ షీట్స్ | జ్యూయలరీ.
వేదిక : సత్యసాయి నిగమాగమం, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్
రండి... చేనేతల అద్భుతాలతో అనుభూతి చెందండి
చేనేతను ధరించండి మరియు ప్రోత్సహించండి
ప్రవేశం ఉచితం | అందరూ ఆహ్వానితులే
చేనేతకు ప్రోత్సాహం - నేతన్నల్లో ఉత్సాహం
సౌజన్యం: చేనేత అభివృద్ధి కమీషనర్, జౌళి మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వము, న్యూఢిల్లీ.
నిర్వహణ: కమీషనర్, చేనేత & జౌళి శాఖ తెలంగాణ, హైదరాబాద్.

**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**
Can Fin Homes Ltd
తార్నాక బ్రాంచ్, 12-13-416/1, 3వ అంతస్తు, మణి మాన్షన్ తార్నాక, వీధి నెం. 01, హైదరాబాద్-500017, మెయిల్ ఐడి: taranaka@canfinhomes.com, CIN No. L85110KA1987PLC008699, సెల్: 7625079156 మరియు ల్యాండ్ లైన్: 040-27005553

తేది: 13-05-2026

**స్వాధీనత ప్రకటన**
**(రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 మరియు సదరు చట్టము క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింద సంతకముదారు **తేది: 03-03-2026**తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము రుణగ్రహీతలు అయిన **శ్రీ కోటూరి సతీష్ కుమార్ తండ్రి కోటూరి సత్యనారాయణ (దరఖాస్తుదారు) మరియు శ్రీ కోటూరి సురేష్ భర్త కోటూరి సత్యనారాయణ (హామీదారు)**లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 36,38,044/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల ముప్పై ఎనిమిది వేల నలభై నాలుగు మాత్రమే)** మరియు వసూలయ్యే తేదీ వరకు ఒప్పంద రేటు వంతున తదుపరి వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించమని కోరడమైనది. సదరు రుణగ్రహీత రుణ బకాయి చెల్లించుటలో విఫలమైనందున (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని) రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 13-05-2026**న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి చార్జీకి లోబడి రావలసిన బకాయి మొత్తం **రూ. 36,38,044/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల ముప్పై ఎనిమిది వేల నలభై నాలుగు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

**స్థిరాస్తి వివరణ**
**తఖా ఆస్తి యొక్క షెడ్యూల్**

తెలంగాణ రాష్ట్రం, బాలాపూర్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ రెవెన్యూ మం॥, బాలాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 112/పి, 113/పి & 116/పి లలో మొత్తం విస్తీర్ణము 127 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 106.18 చ॥మీ॥లు కలిగిన ప్లాట్ నెం. 17 పడమటి భాగము విస్తీర్ణము 122 చ॥గ॥లు & ప్లాట్ నెం. 18 ఉత్తర భాగము (పడమటి వైపు) విస్తీర్ణము 5 చ॥గ॥లలో 962 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఆర్.సి.సి. రూఫ్‌తో ఇంటి నెం. 18-7-ఎల్ఎ0009 (అసెస్‌మెంట్ నెం. 1177030503) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 25' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 18 దక్షిణ భాగము, తూర్పు: ప్లాట్ నెం. 17 తూర్పు భాగము & 18 ఉత్తర భాగము (తూర్పు వైపు), పడమర: 30' వెడల్పు రోడ్డు.

తేది: 13-05-2026, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Protium
**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
(గతంలో గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లి.)
రిజిస్టర్డ్ & కార్పోరేట్ కార్యాలయ చిరునామా: 7వ అంతస్తు, బ్లాక్ బి2, ఫేజ్-1, నిర్లోన్ నాలెడ్జ్ పార్క్, పహడి విలేజ్, ఆఫ్. వెస్టన్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరేగావ్(E), ముంబై- 400063, మహారాష్ట్ర.

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)తో చదవబడిన కింద స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ నోటీసు.**
ప్రజలకు, ముఖ్యంగా రుణగ్రహీత / సహ-రుణగ్రహీత / తనఖాదారు (లు) కు నోటీసు ఇవ్వబడుతున్నది ఏమిటంటే, సెక్యూర్డ్ క్రెడిటర్ కు తనఖా పెట్టిన క్రింద వివరించిన స్థిరాస్తులు, వాటి భౌతిక స్వాధీనాన్ని ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి తీసుకోవడం జరిగింది. సెక్యూర్డ్ ఆస్తులను ఇ-వేలం ద్వారా **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదైతే ఉందో అది"** ఆధారంగా సెక్యూర్డ్ అసెట్స్‌ను విక్రయించబడతాయి.
మేము **http://bankauctions.in/** వెబ్‌సైట్ ద్వారా పబ్లిక్ ఈ-వేలం నిర్వహించబోతున్నామని దీని ద్వారా సాధారణ ప్రజలకు తెలియజేయడం జరిగింది.

| | | |
|---|---|---|
| 1 | అకౌంట్ నంబర్ | GS045EEL276500 |
| 2 | రుణగ్రహీత, సహ-రుణగ్రహీత/ తనఖాదారుల పేరు | (ఎ) నరేష్ డైరీ ఫామ్, దాని యజమాని నరేష్ యడల ద్వారా (బి) నరేష్ యడల (సి)యడల బీరమ్మ - వీరందరి చిరునామా: ఇంటి నం. 12-15-306, మణికేశ్వర్ నగర్, ఓయు క్యాంపస్, సర్కిల్, హైదరాబాద్, తెలంగాణ - 500007. అలాగే, తెలంగాణ, నిజామాబాద్ జిల్లా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విలీనం చేయబడింది - నిజామాబాద్ - 503230, బోర్గావ్ (P) గ్రామం, ముగ్పాల్ మండలం, బోర్గావ్ (P) గ్రామ పంచాయతీ పరిధిలో మున్సిపల్ నం. 4-54లో భాగంగా ఉన్న, సర్వే నం. 254/Aలో గల, ఆర్‌సిసి పైకప్పు కలిగిన, ఖాళీ స్థలంతో కూడిన, గ్రౌండ్ ఫ్లోర్ నివాస గృహం. అలాగే, డి నం. 4-54, బోర్గావ్ (P), నిజామాబాద్, 503230, తెలంగాణ. |
| 3 | డిమాండ్ నోటీసు తేదీ | తేదీ: 15 జులై 2024 |
| 4 | U/s 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు | తేదీ 15 జులై 2024 నాటికి రూ. 23,37,616.7/- (ఇరవై మూడు లక్షల ముప్పై ఏడు వేల ఆరు వందల పదహారు రూపాయల డెబ్బై పైసలు మాత్రమే), మరియు 15 జులై 2024 నుండి పూర్తి మొత్తం చెల్లించే వరకు 18% వడ్డీతో పాటు, మా నోటీసులో కోరిన ఇతర రుసుములను కూడా కలిపి ఈ నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల చట్టబద్ధమైన గడువులోగా చెల్లించవలెను. |
| 5 | సింబాలిక్ పొజిషన్ తేదీ | 8 అక్టోబర్ 2024 |
| 6 | ప్రస్తుతానికి అమౌంట్ | రూ. 27,94,289.04/- (ఇరవై ఏడు లక్షల తొంభై నాలుగు వేల రెండు వందల ఎనభై తొమ్మిది మరియు నాలుగు పైసలు మాత్రమే) 9 మే 2026 నాటికి |
| 7 | స్థిరాస్తులు/ఆస్తుల వివరణలు:- నిజామాబాద్ జిల్లా, ముగ్‌పాల్ మండలం, ఇటీవల నిజామాబాద్ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు రిజిస్ట్రేషన్ నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విలీనం చేయబడిన బోర్గావ్ (పి) గ్రామ పంచాయతీ పరిధిలో బోర్గావ్ (పి) గ్రామంలోని సర్వే నం. 254/ఎ లో ఉన్న మున్సిపల్ నం. 4-54 లో భాగమైన, సంస్థాగత ఆస్తిగా ఉన్న భూభాగం మొత్తం, 351.33 చదరపు గజాల మొత్తం విస్తీర్ణంలో 175.66 చదరపు గజాలు లేదా 146.85 చదరపు మీటర్ల అవిభక్త వాటా భూమిని కలిగి ఉంది. దీని జిఎఫ్ ఆర్‌సిసి పైకప్పు ప్లింత్ ఏరియా 880.87 చదరపు అడుగులు. ఇది ఉంది మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులను కలిగి ఉంది: ఉత్తరం: 24'0" వెడల్పు రోడ్డు, దక్షిణం: గ్రామ పంచాయతీ నెం. 4-54 యొక్క మిగిలిన భాగం, తూర్పు: 9'-0" వెడల్పు గల కామన్ పాసేజ్, పశ్చిమం: బెండ లింగయ్య మరియు ఇతరుల ఇల్లు. ఇతర హక్కులు, భవనాలు, మెరుగుదలలు మరియు వాటికి అనుబంధంగా ఉన్న ఈజ్‌మెంట్స్. | |
| 8 | రిజర్వ్ ధర | రూ. 23,00,000/- (ఇరవై మూడు లక్షలు మాత్రమే) |
| 9 | ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ | రూ. 2,30,000/- (రెండు లక్షల ముప్పై వేలు మాత్రమే) |
| 10 | బిడ్ ఇంక్రిమెంట్ అమౌంట్ (రూ. లో) | (బిడ్ ఇంక్రిమెంటల్ విలువ: రూ. 5,000/-) |
| 11 | ఇ-వేలం తేదీ మరియు సమయం | 02-జూన్-26న ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 2:00 గం॥ల వరకు ( ప్రతిదానికి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో) |
| 12 | ఇఎండి సమర్పణకు చివరి తేదీ | 01-జూన్-26న సా॥ 5:00 గం॥ల వరకు |
| 13 | తనిఖీ తేది | 22-మే-2026న ఉ॥ 11:00 గం॥ల నుండి సా॥ 5:00 గం॥ల మధ్య |

1. ఆసక్తిగల పాల్గొనేవారు/బిడ్డర్లు అందరూ https://bankauctions-.in & https://protium.co.in/ వెబ్‌సైట్‌ను సందర్శించాలని అభ్యర్థించారు. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ కోసం, కాబోయే బిడ్డర్లు **శ్రీ నితేష్ డి పవార్‌ను సంప్రదింపు నంబర్: 8142000725/ 8142000066. ఇమెయిల్ ఐడి: nitesh@bankauctions.in / info@bankauctions.in**వద్ద సంప్రదించవచ్చు.
- నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం దయచేసి https://bankauctions.in సందర్శించండి & ఇ-వేలంలో పాల్గొనడానికి https://protium.co.in/ ని సందర్శించండి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)/రూల్ 9(1) ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు నోటీసు కూడా

తేది: 14.05.2025
ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ
సం/- ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు అధీకృత అధికారి

సాక్ష్యం

ఆంధ్రప్రదేశ్

హైదరాబాద్
గురువారం 14 మే 2026



## రొయ్యల ఫీడ్ ధరలతో ఆక్వా రైతుల కుదేలు

### వెంటనే రైతులను ఆదుకోవాలి

### కేంద్రానికి చంద్రబాబు లేఖ

అమరావతి,మే13 : రొయ్యల ఫీడ్ తయారీలో ఉపయోగించే ముడి పదార్థాల ధరలు పెరగడంతో ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. రొయ్యల ఫీడ్ ధరల పెరుగుదల వల్ల రైతులపై పడుతున్న భారం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా రైతుల ఇబ్బందులపై కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు లేఖ రాశారు. అలాగే, ముడి పదార్థాల ధరలను నియంత్రించేందుకు కేంద్రం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని ఆక్వా రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఫీడ్ ధరల పెరుగుదల కారణంగా రైతుల పెట్టుబడి వ్యయం గణనీయంగా పెరిగిందని, ఒక్కో టన్ను ఫీడ్‌పై సుమారు రూ.25 వేల వరకు అదనపు భారం పడుతోందని లేఖలో పేర్కొన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రొయ్యల సాగు తగ్గే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశీయ అవసరాలకు సరిపడా ముడి పదార్థాల లభ్యత ఉండేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చంద్రబాబు కోరారు. సోయాబీన్ మీల్, సోయా ఆయిల్ దిగుమతులపై సడలింపులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ల÷తులకు అందుబాటు ధరల్లో రొయ్యల ఫీడ్ లభించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు కోరారు. అలాగే, ఫీడ్ ధరల పర్యవేక్షణ కోసం ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేయాలని సూచించారు. ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తన లేఖలో పేర్కొన్నారు.

## పోగొట్టుకున్న మంగళసూత్రం భక్తురాలికి అప్పగింత


**దర్శనానికి వెళుతుండగా జారి పడిపోగా గుర్తించిన సెక్యూరిటీ**

నంద్యాల,మే13 : ప్రస్తుత మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు సామాన్యులకు అందనంత ఎత్తుకు చేరుకుంటున్నాయి. బంగారం కొనడం సామాన్యులకు ఎంతో కష్టంగా మారింది. అలాంటిది.. బంగారు వస్తువు దొరికినప్పటికీ దురాశకు పోకుండా నిజాయితీతో ఆ వస్తువును పోగొట్టుకున్న వారికి అప్పగించారు సెక్యూరిటీ సిబ్బంది. ఈ ఘటన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో చోటు చేసుకుంది.
శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనార్థం వచ్చిన ఓ భక్తురాలు ఆలయ ప్రాంగణంలో నడుచుకుంటూ వెళ్తుండగా, ఆమె మెడలోని బంగారు మంగళసూత్రం జారి కింద పడిపోయింది. ఆ సమయంలో అక్కడే విధుల్లో ఉన్న సెక్యూరిటీ సిబ్బందికి మంగళసూత్రం దొరికింది. వెంటనే ఆ బంగారు గొలుసును ఆలయ సూపరింటెండెంట్ గంజి రవికి అప్పగించారు. దీనిపై సమాచారం అందుకున్న చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాసరావు వెంటనే అప్రమత్తమై, ఆలయ పరిసరాల్లోని సీసీ కెమెరాలను పరిశీలించారు. ఫుటేజీ ఆధారంగా ఆ ఆభరణం ఎవరికి సంబంధించిందో గుర్తించి, సదరు భక్తురాలిని సంప్రదించారు. ఆమె వద్ద తగిన ఆధారాలను సేకరించిన అనంతరం, అధికారుల సమక్షంలో ఆ బంగారు మంగళసూత్రాన్ని ఆమెకు క్షేమంగా అందజేశారు. తమ విలువైన ఆభరణం తిరిగి లభించడంతో భక్తురాలు ఆనందభాష్పాలతో అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. నిజాయితీగా వ్యవహరించిన సెక్యూరిటీ సిబ్బందిని సిఎస్ఓ శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించగా, ఈ విషయం తెలుసుకున్న ఇతర భక్తులు కూడా వారిని కొనియాడారు

## జ్ఞానాపురం కూరగాయల మార్కెట్ విస్తరణ

### విశాఖ ఎంపి శ్రీభరత్ వెల్లడి

విశాఖపట్టణం,మే13 : విశాఖ నగరానికి కీలక వాణిజ్య కేంద్రంగా ఉన్న జ్ఞానాపురం హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌ను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆధునికీకరించాల్సిన అవసరం ఉందని ఎంపీ శ్రీభరత్ అన్నారు. బుధవారం జ్ఞానాపురం హోల్‌సేల్



మార్కెట్‌లో పర్యటించిన ఆయన.. అక్కడ దైనందిన కార్యకలాపాలను పరిశీలించారు. వర్తకులు, కార్మికులు, రైతు ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రస్తుతం మార్కెట్లో వ్యాపార కార్యకలాపాలు భారీ స్థాయిలో జరుగుతున్నప్పటికీ పార్కింగ్, లోడింగ్, అన్‌లోడింగ్, రహదారులు, నిల్వ సదుపాయాలు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నిర్వహణ వంటి అంశాల్లో మౌలిక సదుపాయాల విస్తరణ అత్యవసరమని తెలిపారు. ప్రస్తుతం ఉన్న వ్యాపార పరిమాణాన్ని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్‌లో మరింత సౌకర్యవంతమైన హోల్‌సేల్ మార్కెట్ నిర్మాణంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం హైవేలకు అనుసంధానం ఉండే ప్రదేశంలో సమగ్ర మార్కెట్ యార్డును అభివృద్ధి చేయడం ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగుపడి వర్తకులు, వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుందని ఎంపీ తెలిపారు.

# అమరావతితో పాటే విశాఖ అభివృద్ధి

- అక్కడ ఇప్పటికే అనేక సంస్థలు రాక
- టెక్నాలజీ హబ్‌గా రాయలసీమ
- తిరుపతిలో ఏరోస్పేస్ సిటీ అభివృద్ధి
- కర్నూలులో డ్రోన్ సిటీ ఏర్పాటు
- కిమ్స్ ఆసుపత్రి శంకుస్థాపనలో సిఎం బాబు
- ప్రధాని మోడీ పొదుపు పిలుపు ఆవశ్యం
- మనం కూడా ఆచరించి భాగస్వాములం అవుదాం
- కాన్వాయ్‌లు, భద్రతా సిబ్బందిని కుదించుకుందాం
- నిడమర్రులో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు




అమరావతి,మే13 : అభివృద్ధి విషయంలో ఒక్క అమరావతిపైనే శ్రద్ధ పెట్టట్లేదని.. విశాఖనూ విశ్వనగరంగా చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విశాఖను ఐటి పరంగా అభివృద్ధి చేస్తున్నామని, ఇప్పటికే అనేక ప్రాజెక్టులు అక్కడ వచ్చాయని అన్నారు. రాజధాని ప్రాంతంలో కిమ్స్ ఆసుపత్రి, వైద్య విశ్వవిద్యాలయం నిర్మాణానికి బుధవారం సీఎం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 'రాయలసీమను రతనాల సీమగా మారుస్తున్నాం. ఆ ప్రాంతానికి అనేక పరిశ్రమలు వస్తున్నాయి. ఏరో స్పేస్ హబ్‌గా అనంతపురం మారబోతోంది. రాయలసీమ 'టెక్నాలజీ హబ్'గా తయారవుతోంది. తిరుపతిలో ఏరో స్పేస్ సిటీ, కర్నూలులో డ్రోన్ సిటీ ఏర్పాటు కాబోతున్నాయి. శ్రీసిటీ.. ఇండస్ట్రియల్ హబ్‌గా తయారైందని వివరించారు. ఇకపోతే కిమ్స్ అధినేత భాస్కర్‌రావు ఒక విజన్ ఇచ్చారు. 2027 మే 13న కిమ్స్ ఆసుపత్రిని ప్రారంభిస్తాం అన్నారు. 2028 ఆగస్టు 15 కంటే ముందే విశాఖలో గూగుల్ తన కార్యకలాపాలు ప్రారంభిస్తుంది. 2028 డిసెంబరులోపు ఫేజ్-1 పూర్తి చేయాలని ఆర్సెల్లార్ మిత్తల్‌కు ఆదేశాలు ఇచ్చాం. ఎలాంటి అనుమతులు కావాలన్నా త్వరగా ఇస్తాం. లక్ష మందికి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇస్తాం. వైద్యులు కూడా ఏఐని నేర్చుకుంటున్నారు. లక్ష మందికి ఉద్యోగాలు ఇవ్వాలనేదే మా ప్రభుత్వ ఆలోచన. ప్రపంచంలో ప్రతి ముగ్గురు వైద్యుల్లో ఒకరు ఇక్కడి నుంచే ఉండాలి. డిసెంబరు నాటికి భారత్‌లో క్వాంటం కంప్యూటింగ్‌కు చిరునామాగా అమరావతి అవుతుందని చంద్రబాబు అన్నారు. విదేశాలపై ఆధారపడకుండా గ్రీన్ ఎనర్జీని మన రాష్ట్రంలోనే ఉత్పత్తి చేసుకునేలా కార్యాచరణ రూపొందిస్తున్నాం. ప్రతి పొలంలో, ఇంటిపైనా సోలార్ రూఫ్‌టాప్ లాంటి విద్యుదుత్పత్తి కేంద్రాలు తీసుకొస్తాం. పశ్చిమాసియా యుద్ధం వల్ల పెట్రోల్, గ్యాస్, డీజిల్ కొరత వచ్చింది. భవిష్యత్తులో వర్క్‌ఫ్రమ్ హోం వస్తుంది.. ప్రభుత్వంలో కూడా తీసుకొస్తాం. 10 కార్లతో కాన్వాయ్‌గా రావడం ఫ్యాషనైంది..
సెక్యూరిటీ అర్థవంతంగా ఉండాలి. హాలిడే వస్తే విదేశాలకు వెళ్తున్నారు. మంచి పర్యాటక ప్రదేశాలు మన దేశంలోనే ఉన్నాయి. అరకు, పాపికొండలు, గండికోట వంటి ప్రదేశాలు మన రాష్ట్రంలో ఉన్నాయి. గోవాను మించిన టూరిజం కేంద్రంగా సూర్యలంక మారుతుందని సీఎం అన్నారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పశ్చిమాసియా యుద్ధ పరిస్థితుల వల్ల దేశంపై పలు విధాలుగా భారం పడుతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధాని ప్రకటించిన 8 పొదుపు సూచనలు పాటించాలని ప్రజలకు సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. మరో రెండు రోజుల్లో ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వ పరంగా కూడా ఓ కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో ప్రభుత్వాలతో పాటు, ప్రజలు కూడా బాధ్యతగా ఉండాలని సూచించారు. ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపు మేరకు 8 సూచనలను మనం పాటించాలని.. తాత్కాలికంగా వచ్చే ఇబ్బందులను అధిగమించాలని దిశానిర్దేశర చేశారు. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించిన పొదుపు సూచనలపై సీఎం స్పందించారు. నిడమర్రులో సీఎం చంద్రబాబు బుధవారం పర్యటించారు. కిమ్స్ ఆస్పత్రికి భూమి పూజ చేశారు. బైసర్ స్కిల్ వర్సిటీ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, అమలాపురం ఎంపీ హరీశ్ బాలయోగి, మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. పెట్రోలు, డీజిల్ వినియోగం తగ్గించాలని.. దీని వల్ల విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. వర్క్ ఫ్రమ్ హోమ్ అనేది రియాలిటీ అని.. ఇంటి నుంచే ప్రపంచం మొత్తం పనిచేసే పరిస్థితి వస్తుందని.. దీనిని ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వంలోనూ ఈ తరహా విధానాన్ని అమలు చేసే పరిస్థితులు వస్తాయని.. దేశం మొత్తం దుబారాను తగ్గించాలని మార్గనిర్దేశర చేశారు. పెద్ద పెద్ద కాన్వాయ్ వాహనాల్లో వెళ్లటం అందరికీ చాలా పెద్ద ఫ్యాషన్‌గా మారిందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. కాన్వాయ్ వాహనాల సంఖ్య తగ్గించి ప్రజాప్రతినిధులు ఆదర్శంగా నిలవాలని.. సెక్యూరిటీని కూడా కుదించుకోవాలని సూచించారు. విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలని ప్రధాని మోదీ సూచించారని.. దీనిని కూడా మనం పాటిద్దామని పిలుపునిచ్చారు. మన దేశంలో, రాష్ట్రంలోనూ మంచి పర్యాటక ప్రాంతాలున్నాయని వివరించారు. ప్రజలు విదేశాలకు వెళ్లడం కంటే మన పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. 'నాదేశం- నా బాధ్యత' అనే ఆలోచనను ప్రజలంతా ఆచరించాలని అన్నారు. రెండు రోజుల్లో ఈ విషయంపై చర్చించి స్పష్టమైన ప్రకటన చేస్తామని తెలిపారు. బంగారం కొనడాన్ని కూడా తగ్గించాలని ప్రధాని చెప్పారని ప్రస్తావించారు. దీనిపైనా ప్రజలు ఆలోచన చేయాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ఎపిలో డిజిటల్ కనెక్టివిటీ పెంపు

### బిఎస్ఎన్ఎల్‌తో ఎపి ప్రభుత్వం ఒప్పందం

### హైస్పీడ్ ఇంటర్‌నెట్ సరఫరాతో గ్రామాలకు మేలు

న్యూఢిల్లీ,మే13 : ఆంధ్రప్రదేశ్‌లో డిజిటల్ కనెక్టివిటీని మరింత విస్తరించే దిశగా కీలక ముందడుగు పడింది. భారత్ నెట్ అమలుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం, బీఎస్ఎన్ఎల్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య చారిత్రాత్మక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలకు హై-స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను విస్తరించేందుకు భారీ ప్రణాళికలు సిద్ధమయ్యాయి.భారత్‌నెట్ ఒప్పందంతో రాష్ట్రంలో డిజిటల్ విప్లవానికి మరింత వేగం రానుంది. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ అసమానతలను తగ్గించడం, ప్రజలకు సాంకేతిక సేవలను అందుబాటులోకి తేవడం, ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించడం వంటి లక్ష్యాలకు ఈ ప్రాజెక్టు తోడ్పడనుంది. డిజిటల్ ఇండియా లక్ష్యాలను గ్రామీణ స్థాయికి తీసుకెళ్లడంలో ఈ ఒప్పందం కీలక మైలురాయిగా నిలవనుందని అధికారులు భావిస్తున్నారు.
ఆంధ్రప్రదేశ్‌లో 'సవరించిన భారత్‌నెట్ ప్రోగ్రామ్' అమలుకు కేంద్ర ప్రభుత్వం రూ.2,432 కోట్ల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. ఈ నిధులు డిజిటల్ భారత్ నిధి ద్వారా విడుదల కానున్నాయి. ఈ ప్రాజెక్టు అమలుతో రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలు వేగవంతం కావడంతో పాటు టెలికాం మౌలిక వసతులు మరింత బలోపేతం కానున్నాయి. కొత్త ఒప్పందం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని 13,426 గ్రామ పంచాయతీలకు హై-స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ అందించనున్నారు. ÷బైర్ నెట్ నెట్‌వర్క్‌ను విస్తరించడం ద్వారా గ్రామీణ ప్రజలకు వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రత్యేకంగా విద్య, వైద్యం, వ్యవసాయం, ఈ-గవర్నెన్స్ సేవలు గ్రామీణ ప్రాంతాల్లో మరింత సులభంగా చేరేలా ఈ ప్రాజెక్టు ఉపయోగపడనుంది. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న 3,942 గ్రామాలకు 'ఆన్-డిమాండ్ కనెక్టివిటీ' సౌకర్యం కల్పించనున్నారు. ఇప్పటివరకు సరైన నెట్‌వర్క్ లేని ప్రాంతాల్లో కూడా ఇంటర్నెట్ సేవలు అందించేందుకు ప్రత్యేక సాంకేతిక వ్యవస్థలను వినియోగించ నున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సేవలు మరింత వేగంగా విస్తరించే అవకాశం ఏర్పడింది. ఈ ప్రాజెక్టు అమల్లో కేంద్ర టెలికాం శాఖ, బీఎస్ఎన్ఎల్‌తో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ÷బైర్ నెట్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌బ్యాండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ కీలక భాగస్వామ్య సంస్థలుగా వ్యవహరించనున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన డిజిటల్ సేవలను అందించడమే ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యంగా ఉంది. భారత్‌నెట్ ప్రాజెక్టు అమలుతో గ్రామీణ ప్రాంతాల్లో ఆన్‌లైన్ విద్యా సేవలు మరింత విస్తరించనున్నాయి. విద్యార్థులు డిజిటల్ క్లాసులు, ఆన్‌లైన్ కోర్సులు, వర్చువల్ లెర్నింగ్ సదుపాయాలను సులభంగా వినియోగించుకోగలరు. అలాగే గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో టెలిమెడిసిన్ సేవలు అందుబాటులోకి రావడంతో వైద్య సేవలు కూడా మరింత చేరువ కానున్నాయి. ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్ ద్వారా పొందేందుకు ఈ-గవర్నెన్స్ వ్యవస్థకు కూడా ఇది బలాన్నిస్తుంది. రాష్ట్రంలో ఇప్పటికే అమలులో ఉన్న ÷బైర్ నెట్ సేవలను మరింత బలోపేతం చేయడమే ఈ కొత్త ఒప్పందం ముఖ్య ఉద్దేశంగా ఉంది. ప్రతి గ్రామానికి మాత్రమే కాకుండా ప్రతి ఇంటికీ ఇంటర్నెట్ చేరేలా దశలవారీగా చర్యలు చేపట్టనున్నారు. ఇంటర్నెట్‌ను మౌలిక అవసరంగా మార్చే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును కీలకంగా భావిస్తోంది.

## రైతులపైనే దాడి చేస్తారా

### ఎమ్మెల్యే ధూళిపాళ్లపై అంబటి మండిపాటు

గుంటూరు,మే13 : ఏపీలో రైతులపై ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర దౌర్జన్యం చేస్తారా అని మాజీ మంత్రి అంబటి రాంబాబు ప్రశ్నించారు. మామిళ్లపల్లి ఘటనపై సిగ్గుపడాలి అని ఘాటు విమర్శలు చేశారు. రైతుల కాలి ధూళికి ధూళిపాళ్ల ఓడిపోతారు. ప్రశ్నించే వారిపైనే దాడులు చేస్తారా అంటూ మండిపడ్డారు. మొక్కజొన్న రైతులకు అండగా వైఎస్సార్‌సీపీ చలో మామిళ్లపల్లి పిలుపు నిలిచింది. మొక్కజొన్న రైతులపై దాడి, అక్రమ కేసులపై నిరసనలు చేపట్టింది. ఇందులో భాగంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ..'ఎమ్మెల్యే ధూళిపాళ్ల రైతుల గోడౌన్లు, ఇళ్లపై దాడులు చేయిస్తున్నారు. రైతులు దాచుకున్న మొక్కజొన్న గోడౌన్‌పై ధూళ్ళిపాళ్ల అనుచరులు దాడిచేశారు. మామిళ్ళపల్లి దాడితో సిగ్గు పడాలి. ప్రశ్నించే వారే లేరని దాడులు చేస్తున్నారా?. మా కుటుంబంపై, మా కులంపై, మా పార్టీపై కక్ష కట్టారా?. ఎన్నాళ్ళు మీకు అధికారం ఉంటుంది. అంతకుముందు ఓడిపోలేదా?. అన్నారు. మూడేళ్ళ ముందే చెబుతాను రాసుకోండి.. వచ్చే ఎన్నికల్లో ధూళ్ళిపాళ్ల నరేంద్ర ఓడిపోవడం ఖాయం. గోడౌన్లు, ఇళ్లు, కార్యాలయాలపై దాడి చేస్తున్నారు. గుంటూరు ఐజి త్రిపాఠీ ఖాకీ డ్రెస్ వేసుకోవడం లేదు. పచ్చ డ్రెస్ వేసుకుంటున్నాడు. లోకేష్, పెమ్మసాని ఏది చెబితే అది చేస్తున్నాడు. అదే చేస్తున్నాడు. మీరు భయపడితే వంగవీటి మోహన్ రంగాలా చంపేస్తారు. తప్పు చేస్తే ఎంత పెద్ద అధికారి అయినా చట్ట ప్రకారం బట్టలు ఊడదీస్తాం. త్రిపాఠికి చెబుతున్నా.. తప్పుడు కేసు తొలగించాలి. అరెస్ట్ చేస్తే జైలు కొచ్చి కూర్చొంటాం. గోడౌన్‌లో ఉన్న మొక్కజొన్న వెంటనే రిలీజ్ చేయాలి' అని డిమాండ్ చేశారు.

## శ్రీవాణి బుకింగ్స్‌లో ఎలాంటి లోపం లేదు

### సోషల్ మీడియా ప్రచారాలను నమ్మవద్దు: టిటిడి

తిరుమల,మే13 : శ్రీవాణి ట్రస్టు టికెట్ల బుకింగ్‌పై సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మవద్దని తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులకు విజ్ఞప్తి చేసింది. భక్తుల సౌకర్యార్థం టీటీడీ ఈ విషయంలో పూర్తి స్పష్టతనిచ్చింది. 2019 మే నెలలో ప్రవేశపెట్టిన శ్రీవాణి టికెట్ బుకింగ్ విధానాన్ని మరింత పారదర్శకంగా మార్చేందుకు టీటీడీ నిరంతరం కృషి చేస్తోంది. ముఖ్యంగా 2024 జూన్ నుండి భక్తులకు సురక్షితమైన సేవలు అందించేలా అత్యంత పటిష్టమైన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించింది. శ్రీవాణి టికెట్ బుకింగ్ సైట్‌ను హ్యాక్ చేయడం కానీ, ఆ వ్యవస్థలో చొరబడటం కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ సాధ్యం కాదు. అయితే, కొందరు దళారులు ఏఐ ఆధారిత ఆటో-ఫిల్లింగ్, ఆటో-కాపీయింగ్ వంటి పద్ధతుల ద్వారా వేగంగా టికెట్లు బుక్ చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు టీటీడీ గుర్తించింది. ఇలాంటి అనుమానాస్పద కార్యకలాపాలను సాంకేతిక విభాగం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అక్రమ బుకింగ్‌లను నిరోధిస్తోంది. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. సాఫ్ట్‌వేర్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ, ముందు వచ్చిన వారికి ముందు అనే ప్రాతిపదికన పారదర్శక బుకింగ్‌ను టీటీడీ అందుబాటులోకి తెచ్చింది. భక్తులు కేవలం అధికారిక టీటీడీ వెబ్‌సైట్ ద్వారానే టికెట్లు బుక్ చేసుకోవాలని, దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని టీటీడీ కోరింది.

## కస్టోడియల్ టార్చర్ కేసు.. జగన్‌ను వదిలే ప్రసక్తి లేదు: డిప్యూటి స్పీకర్ రఘురామ

భీమవరం,మే13 :
వైసీపీ హయాంలో తనపై నమోదైన కస్టోడియల్ టార్చర్ కేసును వదిలే ప్రసక్తే లేదని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, తెలుగుదేశం పార్టీ ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు స్పష్టం చేశారు.
ఈ కేసుపై తాను పట్టువదలని విక్రమార్కుడిలా న్యాయం కోసం ప్రయత్నిస్తున్నానని వ్యాఖ్యానించారు. బుధవారం పశ్చిమగోదావరి జిల్లాలో రఘురామ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. గురువారం తన పుట్టినరోజు అని.. తన కేసు రేపటికి ఐదేళు అవుతుందని తెలిపారు. తన కేసులో మూడో ముద్దాయిగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉన్నారని ప్రస్తావించారు. మొదటి ముద్దాయి విచారణకు రాయల్‌గా వచ్చి రాయల్‌గా వెళ్లిపోయారని రఘురామ విమర్శించారు. రెండో ముద్దాయిని, మూడో ముద్దాయిని ఇంకా విచారణకు ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. ఈ కేసులో జగన్ రెడ్డి, సునీల్ కుమార్ పేర్లు ఉన్నాయని అన్నారు.



కూటమి ప్రభుత్వం పోలవరం పనులను శరవేగంగా పూర్తి చేస్తోందని తెలిపారు. 2027 జూన్‌లో పోలవరం పూర్తి అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని అన్నారు. పోలవరంతో పాటు తన కస్టోడియల్ టార్చర్ కేసును కూడా పూర్తి చేస్తారనే నమ్మకం తనకు ఉందని చెప్పుకొచ్చారు. తనపై మహాసేన రాజేశ్ పెట్టిన పోస్టును చూశానని తెలిపారు. జగన్ రెడ్డిని ఇప్పటివరకు తాను ఎందుకు ప్రశ్నించలేదని రాజేశ్ అడిగారని చెప్పారు. ఈ విషయంపై ఆయనతో మాట్లాడతానని అన్నారు. జగన్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడే ఆయన చేసిన దారుణాల గురించి తాను మాట్లాడానని చెప్పుకొచ్చారు. రచ్చబండ ద్వారా జగన్ రెడ్డిని ఓడించే వరకు మాట్లాడానని తెలిపారు. ఎన్నికల్లో జగన్ దారుణంగా ఓడిపోయారని విమర్శించారు. ఇంకా జగన్ గురించి తాను మాట్లాడేది ఏముందని రఘురామ ప్రశ్నించారు.

## వివిధ కాలనీల్లో వయోవృద్ధుల సంక్షేమ సంఘాలు ఏర్పాటు కావాలి: ఎంవి రామ్ చంద్ర మూర్తి




**సికింద్రాబాద్, మే 13 (సాక్ష్యం) :** ప్రతి కాలనీలో వయోవృద్ధులు ఒక సంక్షేమ సంఘంగా ఏర్పడి తమ హక్కులు, సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు రావాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎం.వి. రామ్ చంద్ర మూర్తి పిలుపునిచ్చారు. నాచారం లోని బహుజన సాహిత్య అకాడమీ కార్యాలయంలో భవానీనగర్ సీనియర్ సిటిజన్స్ సమావేశం నిర్వహించారు. జేఏసీ సంస్థల వ్యవస్థాపకులు నల్లా రాధాకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామ్ చంద్ర మూర్తి మాట్లాడుతూ.. నాచారం పరిధిలోని అన్ని కాలనీల్లో ప్రభుత్వం సీనియర్ సిటిజన్స్ సంక్షేమ భవనాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. వయోవృద్ధుల కోసం ప్రత్యేక సౌకర్యాలు, ఆరోగ్య సేవలు, సమావేశాల కోసం కమ్యూనిటీ హాల్స్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సీనియర్ సిటిజన్స్ సమాజానికి మార్గదర్శకులని, వారి అనుభవం యువతకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ స్టేట్ అసిస్టెంట్ ట్రెజరర్ ఎం.వి. ప్రేమ్ కుమార్ గౌడ్, జిల్లా ఈసీ సభ్యులు పడాల సాయిబాబా, హెచ్. విష్ణు, కొమ్మగాళ్ళ వెంకటేష్, ఎం.డి. రజాక్, మారుపాకల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రింగ్ కాంట్రాక్టర్లు, కార్మికులకు బీజేపీ అండగా ఉంటుంది: మేకల సారంగపాణి



**సికింద్రాబాద్, మే 13 (సాక్ష్యం) :** సెంట్రింగ్ వ్యవస్థపై ఆధారపడి జీవనం సాగిస్తున్న పేద, మధ్యతరగతి చిరు కాంట్రాక్టర్లు మరియు కార్మికులకు భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి అన్నారు. సెంట్రింగ్ కాంట్రాక్టర్లు, కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితుల్లో ఎంతోమంది కుటుంబాలు సెంట్రింగ్ పనులపై ఆధారపడి జీవిస్తున్నాయి. ప్రస్తుతం వారి పరిస్థితి ముందు గొయ్యి, వెనుక బావి అన్నట్టుగా మారింది" అని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రమాదాలు, ప్రాణనష్టాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. వారి న్యాయమైన డిమాండ్లు, హక్కుల సాధన కోసం బీజేపీ పూర్తి మద్దతు అందిస్తుందని భరోసా ఇచ్చారు. సెంట్రింగ్ కార్మికులు చేపట్టే ఆందోళనలు, బంద్ కార్యక్రమాలకు కూడా సంపూర్ణ మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. బడా బిల్డర్లు మరియు సంబంధిత రంగాల వారు సెంట్రింగ్ కార్మికుల ఉద్యమానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమస్యలను కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి మరియు రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు దృష్టికి తీసుకెళ్లామని, వారు కూడా కార్మికుల పోరాటానికి మద్దతుగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ కాంట్రాక్టర్లు మరియు కార్మికుల సంఘం చైర్మన్ ఏ. యాదగిరి, అధ్యక్షులు అంజయ్య, అశోక్, ఎం. యాదగిరి, నరసింహ, రాము, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం: ఇద్దరు దినసరి కూలీలు మృతి





**ఉప్పల్, మే 13 (సాక్ష్యం)..** నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లాపూర్ స్వాగత్ కన్వెన్షన్ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. వేగంగా వచ్చిన కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న మౌలాలికి చెందిన గణేష్ (49), గంగాధర్ (41) లు బొల్లి గూడెం వైపు వెళుతున్నారు. ఈ క్రమంలో మల్లాపూర్ బెల్ కంపెనీ నుంచి స్వాగత్ గ్రాండ్ హోటల్ వైపు మీదుగా వెళుతున్న క్రమంలో వీరి ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్నది. దీనితో వీరిద్దరిని ఆసుపత్రులకు తరలించగా గాంధీ హాస్పిటల్ లో గంగాధర్ మృతి చెందగా, సో ప్రైవేట్ హాస్పిటల్ లో గణేష్ మృతి చెందాడు.. మృతులు దినసరి కూలీలుగా పని చేస్తూ కుటుంబాలను పోషిస్తున్నట్లు తెలిసింది. ఈ ఘటనతో మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "మాకు ఉన్న ఆధారం కోల్పోయాం.. కుటుంబాలను ఆదుకోవాలి.. మాకు న్యాయం చేయాలి" అంటూ వారు నాచారం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఆందోళనకు దిగారు. దీనితో నాచారం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కారు డ్రైవర్ అతివేగమే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం అనంతరం కారును అక్కడే వదిలేసి పరారైన నిందితుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రిజమ్ జాన్సన్ రెడీమిక్స్ ప్లాంట్ మూసివేతపై కార్మికుల ఆందోళన

– కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం

– ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సత్య ప్రసాద్ బాబు




**ఉప్పల్, మే 13 (సాక్ష్యం):** నాచారం పారిశ్రామిక ప్రాంతంలోని ప్రిజమ్ జాన్సన్ లిమిటెడ్ రెడీమిక్స్ ప్లాంట్ మూసివేతకు నిరసనగా కార్మికులు చేపట్టిన ఆందోళనకు ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ బాబు సంఘీభావం తెలిపారు. బుధవారం ప్లాంట్ వద్ద కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించి, వారి సమస్యలపై ప్రభుత్వ దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా టి. సత్య ప్రసాద్ బాబు మాట్లాడుతూ, గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా రోడ్డున వదేయడం అన్యాయమన్నారు. పరిశ్రమ మూసివేతకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలు పాటించకుండా యాజమాన్యం వ్యవహరిస్తోందని ఆరోపించారు. కార్మికులకు సరైన పరిష్కారం చూపకుండా, వారిని దూర ప్రాంతాలకు బదిలీ చేయాలని ఒత్తిడి తీసుకురావడం దుర్మార్గమన్నారు. పరిశ్రమ మూసివేతకు కనీసం రెండు నెలల ముందు కార్మికులకు, ప్రభుత్వానికి సమాచారం ఇచ్చి అనుమతులు పొందాల్సి ఉన్నప్పటికీ, ఎలాంటి అనుమతులు లేకుండానే ప్లాంట్ మూసివేత చర్యలు చేపట్టడం కార్మిక చట్టాలకు విరుద్ధమని పేర్కొన్నారు. ప్రభుత్వం, లేబర్ కమిషనర్ తక్షణమే జోక్యం చేసుకుని యాజమాన్యంతో చర్చించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు గిరిబాబు, ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు వికాస్ రెడ్డి, కార్మికులు నరసింహ, బుల్ ప్రధాన్, వెంకట్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సీనియర్ నాయకుడు అంపాలా పద్మారెడ్డి తొలి వర్ధంతి ఘనంగా నిర్వహణ



**సికింద్రాబాద్, మే 13 (సాక్ష్యం) :** నాచారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో, బీజేపీ సీనియర్ నాయకులు ప్రకాష్ అధ్యక్షతన నాచారం లోని అను ఫర్నిచర్ వద్ద బీజేపీ సీనియర్ నాయకుడు శే. అంపాలా పద్మారెడ్డి తొలి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాచారం బీజేపీ శ్రేణులు పద్మారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల నర్సింగ్ రావు, రవి నాయక్ మాట్లాడుతూ పద్మారెడ్డితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. "పద్మారెడ్డి అజాత శత్రువు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరితో సమానంగా మెలిగేవారు. అలాంటి నాయకుడిని కోల్పోవడం చాలా బాధాకరం. వ్యక్తిగతంగా నాకు కూడా ఎంతో నష్టం కలిగింది" అని భావోద్వేగంగా పేర్కొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు మల్లెల నరసింగరావు, జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, బెక్కరి రవీందర్ రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు మంకేనా శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి, రవికాంత్, దయగౌడ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అభిషేక్ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు పాదం వెంకటేష్, ఉదయ్ కిరణ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నవీన్ రెడ్డి, ఆనంద్ గుప్తా, రాజిరెడ్డి, శ్రీమూర్తి నాగరాజు, ప్రవీణ్, జ్యోతి రెడ్డి, మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షురాలు మంజువాణి, వరలక్ష్మి దింపుల్, యువ మోర్చా నాయకులు బాలు, భాస్కర్, పవన్, కాంటేకర్ కిశోర్, డివిజన్ నాయకులు శేఖర్, కృష్ణా గౌడ్, వెంకటేశ్వర్లు, నరసింహ రెడ్డి, వెంకటేష్, జయంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పద్మారెడ్డి కుటుంబ సభ్యులు కూడా కార్యక్రమంలో హాజరయ్యారు.

## నీట్-2026 నిర్వహణపై తీవ్ర విమర్శలు

– విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్రం ఆటలాడుతోంది: కూరెల్లి నాగరాజు గౌడ్




**సికింద్రాబాద్, మే 13 (సాక్ష్యం) :** నీట్-2026 పరీక్షలో వెలుగుచూసిన పేపర్ లీకేజీ, అవకతవకల వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిపై బీఆర్ఎస్ యువజన విభాగం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెల్లి నాగరాజు గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే జాతీయ స్థాయి పరీక్షను పారదర్శకంగా నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షలకు పైగా విద్యార్థులు హాజరైన ఈ పరీక్షలో అక్రమాలు వెలుగుచూడటం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలిగించిందన్నారు. గతంలో జరిగిన నీట్ పేపర్ లీకేజీ ఘటనల నుంచి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి పాఠాలు నేర్చుకోలేదని, అదే నిర్లక్ష్యం ఇప్పుడు మరింత పెద్ద వివాదానికి దారితీసిందని ఆరోపించారు. పరీక్షల నిర్వహణ వ్యవస్థపై కోచింగ్ మాఫియా ప్రభావం పెరిగిందని, అవినీతి కారణంగా నిజాయితీగా చదివిన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. పరీక్ష రద్దు కావడంతో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, కోచింగ్ ఫీజులు, హాస్టల్ ఖర్చులు, ప్రయాణ వ్యయాలతో పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ)లో సమూల మార్పులు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నీట్-2026 వ్యవహారంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపి, విద్యార్థులకు ఎటువంటి అదనపు భారం లేకుండా మళ్లీ పరీక్ష నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎర్రగొండపాలెంలో ' కరెంట్ ' తీగలకు కన్నీళ్లు..?

– 'కరెన్సీ' తీగలకు మాత్రం పండగ..!



**మార్కాపురం జిల్లా బ్యూరో : సాక్ష్యం** ఎర్రగొండపాలెం ఊళ్లో కరెంట్ లేదు.కానీ ' కరెంటు ' పేరుతో జరిగే దందా మాత్రం 440 వోల్టులతో నడుస్తోంది..! రాత్రి 7 కాగానే ఎర్రగొండపాలెం మొత్తం ' అమావాస్య ' అవుతుంది.ఫ్యాన్ ఉలకదు, పలకదు.మోటార్ అయితే మొరపెడుతుంది. పిల్లాడు చీకట్లో హోంవర్క్ రాస్తాడు.అవ్వ మాత్రం విసనకర్రతో విసిగిపోతుంది.మరి కరెంట్ బిల్లు మాత్రం టైంకి టంకం లేకుండా వచ్చేస్తుంది.ఇదేం పాలన రా నాయనా..?

**ట్రాన్స్‌ఫార్మర్ ఏడుపు – అధికారి నవ్వు..!**

ఊరి జనాభా డబుల్ అయ్యింది.మీటర్లు 12 వేలు దాటాయి.కానీ ట్రాన్స్‌ఫార్మర్లు మాత్రం తాతల కాలం నాటివి.ఒక్కో ట్రాన్స్‌ఫార్మర్ ' నా వల్ల కాదు,నన్ను చంపేయండి ' అని ఏడుస్తోంది.మరి కొత్తవి ఎందుకు పెట్టరంటే..? "ప్రపోజల్ పంపాం సార్,ఫైల్ తిరుగుతుంది సార్ " అని 3 ఏళ్లుగా అదే పాట.ఫైల్ తిరుగుతుందో,ఫైలు కింద ఫైల్ చేతులు మారుతున్నాయో ఎవరికి తెలుసు..?

**పగలు ' పవర్ 'రాత్రి ' పామరుల 'కు షాక్..!**

ఆర్టీసీ కాంప్లెక్స్‌లో 40 షాపులు,ఊళ్లో 60 వెల్డింగ్ షాపులు,15 హాస్టళ్లు,8 డెయిరీలు. ఇవన్నీ సాయంత్రం కాగానే కరెంటును ' గుటక ' మంటూ మింగేస్తాయి. పాపం సామాన్యుడి ఇంట్లో బల్బు మాత్రం ' సిగ్గుతో ' డిమ్ అయిపోతుంది.వీళ్ల లోడ్ చెక్ చేసే దమ్ము అధికారులకు ఉందా..? లేదు..ఎందుకంటే ' అక్కడ ' నెలనెలా ' కరెంట్ ' పుడుతుంది.

**విద్యుత్ చౌర్యం..పట్టించుకునే నాథుడు లేడు..!**

కొన్ని డెయిరీలకు రాత్రంతా మిషన్లు తిరుగుతాయి.కానీ బిల్లు మాత్రం రోజుకి 200 రూపాయలు.ఎలా సాధ్యం సార్..?అని ఓ ఆటో డ్రైవర్ ప్రశ్న.మీటర్ పక్కన నుండి డైరెక్ట్ లైన్.నెలనెలా ' మామూలు ' ఇచ్చేస్తే సరిపోతుంది.6 నెలల్లో బుక్ అయిన చౌర్యం కేసులు 3 మాత్రమే.అంటే ఊళ్లో దొంగలు లేరా..? లేక దొంగల్ని పట్టుకునే వాళ్లే ' దొరలు 'గా మారారా..?

**ఇన్‌ఛార్జ్ పాలన – ఇన్‌ఛార్జ్ ఎవరికి..?**

ఏఈ సీటు 8ఏళ్ళుగా నెలలుగా ఇన్‌ఛార్జ్. " నేను పర్మినెంట్ కాదు,రిస్క్ ఎందుకు..? పై నుండి ఫోన్ వస్తే సైలెంట్ అయిపోవాలి " అనేది ఆయన మాట.మరి ప్రజల గోడు ఎవరికి చెప్పుకోవాలి..? కలెక్టర్‌కి చెబితే "ఏఈ ని అడగండి" అంటారు.ఏఈ ని అడిగితే "డిఈ ని కలవండి " అంటారు.డి.ఈ.ని కలుద్దాం అంటూ పోతే ఏకంగా పదేళ్ళ నుండి డిఈ పోస్టు రెగ్యులర్ రాక ఈ పోస్టు ఇప్పటికీ " ప్రపోజల్ లోనే ఉందంటా..?ఈ ' ప్రపోజల్ పురాణం ' వినీవినీ జనానికి చెవులు తుప్పు పట్టాయి.

**' మీ కష్టం మాకు తెలుసు ' – చేత మాత్రం ' చిల్లర ' ఏరుకోవడం..!**

" మీ సమస్య నా దృష్టిలో ఉంది,త్వరలోనే పరిష్కరిస్తాం " – ఎన్నికల ముందు ప్రతి నేత డైలాగ్ ఇదే.గెలిచాక మాత్రం కరెంట్ ఆఫీసు మెట్లు ఎక్కరు.ఎందుకంటే అక్కడ ' నెలవారీ వసూళ్ల ' లెక్కలు చూసుకోవాలి.ప్రజల కన్నీళ్లు కనిపించవు,' కరెన్సీ' కట్టలు మాత్రమే కనిపిస్తాయి.

**మరి పరిష్కారం లేదా..? ఉంది – ' షాక్ ' ట్రీట్‌మెంట్ ఇస్తే..!**

విజిలెన్స్ దెబ్బ ఒకే రోజు ఊరంతా దాడులు చేసి చౌర్యం చేసే డెయిరీలు,షాపులకు 5 లక్షల ఫైన్ ం కేసు పెడితే ఒళ్ళు దగ్గర పెట్టుకుంటారు. కొత్త సబ్‌స్టేషన్ 4 కోట్లతో 33/11 ఖఎ సబ్‌స్టేషన్ తెస్తే 20 ఏళ్లు ఈ బాధ ఉండదు. దమ్మున్న నేత ఉంటే ఒక్క ఫోన్ కాల్‌తో పని అవుతుంది.పబ్లిక్‌లో ఊరి ప్రతి నెల 'కరెంట్ అదాలత్' పెట్టి ఎంత లోడ్ ఉంది,ఎన్ని కేసులు పెట్టారు,ఎంత వసూలు చేశారు అని గోడకు పేపర్ అతికించాలి.పారదర్శకత లేకనే ఈ ' చీకటి ' దందా..?ఎర్రగొండపాలెంలో బల్బుకు వోల్టేజ్ లేదు.కానీ కొందరి జేబులకు మాత్రం ' ఫుల్ కరెంట్ ' సప్లై అవుతోంది.కరెంట్ బిల్లు కట్టేవాడు చీకట్లో మగ్గిపోతున్నాడు.కరెంట్ దొంగిలించేవాడు వెలుగులో పండగ చేసుకుంటున్నాడు. ' ఛీ ఛీ 'పాలన చూస్తుంటే ఒకటే అనిపిస్తుంది "వీళ్లకు ఓటు వేసింది వెలుగు కోసం,వీళ్లు మాత్రం మన బతుకుని చీకటి చేస్తున్నారు..!అధికారులూ,నేతలారా..ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకోండి.లేకపోతే వచ్చే ఎన్నికల్లో ప్రజలే మీకు ' పవర్ కట్ ' చేస్తారు.అది శాశ్వతం..!

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సమిష్టి కృషి అవసరం

– వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య




**హనుమకొండ 13 మే (సాక్ష్యం)** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక విద్యా వారోత్సవాలు ప్రభుత్వ విద్యాభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తున్న చిత్తశుద్ధికి నిదర్శనమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సర్పంచుల అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కడియం కావ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలను అన్ని తరాల భవిష్యత్తును తీర్చిదిద్దే కేంద్రాలుగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, తాగునీరు, శానిటేషన్, మరుగుదొడ్లు, పరిశుభ్రత వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించి సమస్యల పరిష్కారానికి సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. బాలికల విద్యపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. మహిళ అభివృద్ధిపైనే దేశ అభివృద్ధి ఆధారపడి ఉంటుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలికలు చదువు మానేయకుండా తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు 590కు పైగా మార్కులు సాధిస్తూ ప్రతిభ చాటుతున్నారని తెలిపారు. సరైన అవకాశాలు, నాణ్యమైన బోధన అందితే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఏ రంగంలోనైనా రాణించగలరని, ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో స్కిల్ డెవలప్మెంట్, కంప్యూటర్ ఎడ్యుకేషన్కు ప్రాధాన్యత పెరుగుతోందని, విద్యార్థులను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను విద్యాశాఖ అధికారులు తన దృష్టికి తీసుకువస్తే కేంద్ర ప్రభుత్వంతో చర్చించి ప్రత్యేక నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సర్వ శిక్ష అభియాన్ వంటి పథకాల ద్వారా మరిన్ని నిధులు సాధించేందుకు ప్రయత్నిస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యకు ప్రత్యేకంగా వారం రోజుల సమయం కేటాయించడం విద్యారంగంపై ప్రభుత్వ నిబద్ధతను చాటుతోందని, రాష్ట్రంలోని పాఠశాలలను ఎడ్యుకేషన్ హబ్లుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. 2026 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తుందని దీని ద్వారా విద్యార్థుల ఆరోగ్యం, హాజరు శాతం మెరుగుపడుతాయని తెలిపారు. సమాజం ముందుకొచ్చి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పడితేనే అవి మరింత బలోపేతం అవుతాయని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు అందరూ కలిసికట్టుగా పనిచేస్తే ప్రభుత్వ పాఠశాలలు మరింత శక్తివంతంగా మారుతాయని, విద్యారంగంలో తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, సర్పంచులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా అభివృద్ధికి సర్పంచ్ పాత్ర కీలకం

– ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్ సత్య శారద





**వరంగల్,13 మే (సాక్ష్యం)** ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికా లో భాగంగా మే 11 నుండి 17 వరకు నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలలో భాగంగా బుధవారం వర్ధన్నపేట మున్సిపల్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన సర్పంచ్,కౌన్సిలర్లకు అవగాహన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని గ్రామ స్థాయిలో విద్యాభివృద్ధికి సర్పంచ్‌ల పాత్ర ముఖ్య భూమిక పోషించేందుకు అవగాహన కార్యక్రమాల నిర్వహణ, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల హాజరు పెంపు, మౌలిక వసతుల అభివృద్ధి, విద్యా ప్రమాణాల మెరుగుదల పై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో
# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన భూపాలపల్లి ఎమ్మెల్యే



**(సాక్ష్యం) న్యూస్ జయశంకర్ - భూపాలపల్లి, మే 13 :** భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి రూరల్, అర్బన్ , ఘనపూర్ మండలాలకు చెందిన సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి అర్బన్ ఽ రూరల్ కు చెందిన మొత్తం 46 చెక్కులను రూ. 18,45,700 విలువ, ఘనపూర్ మండలానికి చెందిన 31 చెక్కులను రూ. 9,74,300 విలువ పంపిణీ చేశారు. అదేవిధంగా 23వ వార్డుకు సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను కూడా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమం, వైద్య సేవలు ,పేద ప్రజల అభ్యున్నతి కోసం ప్రత్యేకంగా కృషి చేస్తుందని తెలిపారు. సీఎం ఆర్ ఎఫ్ ద్వారా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, డీసీసీ అధ్యక్షులు, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, అధికారులు, కౌన్సిలర్లు, నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పాఠశాలలు బలోపేతానికి సర్పంచులు కృషి చేయాలి

– ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి మే 13 సాక్ష్యం న్యూస్** ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. బుధవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రత్యేక విద్యా వారోత్సవాల రోజు వారి కార్యాచరణ కార్యక్రమాలపై మండల విద్యాశాఖ అధికారులు, సర్పంచ్ లతో వర్క్ షాప్ నిర్వహించారు. ముందుగా సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే దేవాలయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ మీద పటిష్టమైన ఆలోచనతో ముందుకు వెళుతున్నట్లు స్పష్టం చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన జరగాలన్న లక్ష్యంతో ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్య అందించేందుకు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలో ఒక ప్రాథమికోన్నత పాఠశాలను ఎంపిక చేసి సెమి రెసిడెన్షియల్ పాఠశాలలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ ఉచిత విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి వసతి గృహాల్లోని విద్యార్థులకు 200 శాతం కాస్మెటిక్ చార్జీలు, 40 శాతం డైట్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. సర్పంచులు తమ తమ పరిధిలో గల పాఠశాలలను తనిఖీ చేసి విద్యాబోధన, మెనూ అమలును పరిశీలించాలని ఆయన సూచించారు. భవిష్యత్ తరాలను మంచి మార్గంలో నడిపించాల్సిన బాధ్యత మనందరిపైం

## గురుకులం కౌన్సిలింగ్‌లను
# విద్యార్థులు వినియోగించుకోవాలి

– కళాశాల ప్రిన్సిపల్ విమల






**ఏటూరునాగారం, మే 13, (సాక్ష్యం) :** ఏటూరునాగారం మండలం ప్రభుత్వ ఆశ్రమ ఇంటర్ బాలికల కళాశాలలో ఈనెల 18న ప్రవేశాలకు కౌన్సిలింగ్ ప్రక్రియ ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ విమల బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. 2025 - 26 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్ష పాస్ అయి ఉన్న విద్యార్థినిలు ఈ కౌన్సిలింగ్లో పాల్గొనాలని కోరారు. కౌన్సిలింగ్ కు హాజరయ్యే విద్యార్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు రెండు జిరాక్స్ సెట్లు తీసుకొని కౌన్సిలింగ్ సెంటర్ కు హాజరుకావాలని రావాలని కళాశాల ప్రిన్సిపాల్ విమల ప్రకటనలో పేర్కొన్నారు.

## 5 ఏళ్లకే చక్కెర వ్యాధి బారిన
# పడి కంటిచూపు కోల్పోయిన చిన్నారి..?

– చైతన్య జ్యోతి మిత్రుల వృత్తం ఆర్థికసాయం..!





**మార్కాపురం జిల్లా బ్యూరో : సాక్ష్యం** "నాన్నా,నా కోసం అప్పులు చేయొద్దు. నాలుగు రోజులు తిండి పెట్టకుండా ఉంటే నేను చనిపోతా కదా..!అని పదకొండు ఏళ్ల చిన్నారి భారతి తన తండ్రితో అన్న మాటలు విన్న ప్రతి ఒక్కరి హృదయం ద్రవించిపోయింది. వీరభద్రాపురం ఎస్సీ కాలనీకి చెందిన ఇజ్రాయిల్,నాగమ్మ దంపతుల కుమార్తె భారతి పదకొండు సంవత్సరాలు,కుమారుడు సిద్దు పదమూడు సంవత్సరాలు. ఈ ఇద్దరు పిల్లలు ఐదేళ్ల వయసులోనే చక్కెర వ్యాధి బారిన పడ్డారు. చెరకు,పత్తి,మిరప కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఈ నిరుపేద కుటుంబానికి పిల్లల అనారోగ్యం పెనుభారంగా మారింది. చక్కెర వ్యాధి కారణంగా భారతికి కంటి చూపు పూర్తిగా దెబ్బతింది. అప్పులు చేసి లక్షల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది .ఇటీవల భారతి చక్కెర స్థాయి వెయ్యి మూడు వందలకు చేరడంతో కోమాలోకి వెళ్లిపోయింది. ఎర్రగొండపాలెం వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటలోని లైఫ్ లైన్ ప్రైవేట్ వైద్యశాలకు తీసుకెళ్లగా అక్కడ ఒక్కరోజు వైద్య ఖర్చులకే నలభై వేల రూపాయలు అయ్యాయి. ఇంకా వైద్యం కొనసాగించడానికి చేతిలో చిల్లిగవ్వ లేక ఆ కుటుంబం ప్రభుత్వం మరియు దాతల సహాయం కోసం ఎదురుచూస్తోంది. కుటుంబ ఆర్థిక పరిస్థితి గమనించిన భారతి తన తండ్రితో పలికిన మాటలు విన్న ప్రతి ఒక్కరూ కంటతడి పెట్టుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న చైతన్య జ్యోతి మిత్రుల వృత్తం సభ్యులు వెంటనే స్పందించి తొమ్మిది వేల ఐదు వందల రూపాయల ఆర్థిక సహాయాన్ని పిల్లల వైద్య ఖర్చుల నిమిత్తం అందించారు. ఈ సందర్భంగా ఎర్రగొండపాలెం పుల్లలచెరువు మండల విద్యాశాఖ అధికారులు పి. ఆంజనేయులు,ఇందిరా మాట్లాడుతూ " ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న " అన్న సూక్తిని అనుసరించి తమకు చేతనైనంతలో అనాథ, వృద్ధ, వికలాంగ, నిరాశ్రయులకు సహాయ సహకారాలు అందించుటకు తమ సభ్యులు ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి తమ వంతు సహాయ సహకారాలు అందించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ,మానవత్వం కలిగిన స్థానిక, స్థానికేతర దాతలు,స్వచ్ఛంద సంస్థలు ఈ పిల్లలకు తోచిన సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పి.ఆంజనేయులు, మండల విద్యాశాఖ అధికారిణి ఇందిరా,వి. కోటేశ్వర్లు, ఎ.నాగయ్య, ఎం.రవీంద్రబాబు, గ్రంధిశిల కృష్ణ,షేక్ మహబూబ్ బాష,కె. పిచ్చయ్య, డి.శ్రీను, ఇమ్రాన్, జ్యోతి ప్రసాదరావు, బాధితుల మేనమామ మల్లికార్జున, బాబాయి తిరుమలరావు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం ఫెడరేషన్ నిరంతర కార్యాచరణ

– 15న తమిళనాడుకు జర్నలిస్టుల విజ్ఞాన యాత్ర




**మహబూబ్‌నగర్, మే 13 ( సాక్ష్యం బ్యూరో ) :** జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నిరంతర కార్యాచరణ కొనసాగిస్తోందని సంఘం రాష్ట్ర కో కన్వీనర్ డాక్టర్ బండి విజయ్ కుమార్ తెలిపారు. బుధవారం మహబూబ్‌నగర్ ప్రెస్ క్లబ్‌లో జిల్లా కార్యదర్శి మొలకలపల్లి గోపాల్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లా అక్రిడియేషన్ కమిటీ ఆమోదంతో జర్నలిస్టులకు ఒకే విడతలో అక్రిడియేషన్ కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నిధులతో జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలు కొనసాగడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ విధానాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఇతర ఎమ్మెల్యేలు కూడా ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించే అంశంపై కూడా చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, నగర డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తున్నారని వెల్లడించారు. 25 సర్వే నంబర్‌లో ప్రభుత్వ అనుమతులతో చేపట్టిన జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణ పనులకు ఆటంకాలు కల్పించవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా కార్యదర్శి మొలకలపల్లి గోపాల్ మాట్లాడుతూ ఫెడరేషన్‌ను జిల్లాలో మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. కొత్త సభ్యులుగా కటికే రవీందర్ జీ, శ్రీనివాస్ గౌడ్, రామకొండ, శ్యాముల్ సుందర్ చారి, అరగిద్ద అనిల్ కుమార్ ఫెడరేషన్ కార్యకలాపాల్లో అధికారికంగా పాల్గొంటారని చెప్పారు. త్వరలో మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గ కమిటీలను నియమిస్తామని, ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత కోసం బ్యాంకు ఖాతా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎండి రఫీ మాట్లాడుతూ ఫెడరేషన్ కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా ఉంటుందని తెలిపారు. జాతీయ కమిటీ సభ్యుడు పసుపుల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులకు స్వేచ్ఛ లభించిందని పేర్కొన్నారు. 15న తమిళనాడుకు విజ్ఞాన యాత్ర ఈనెల 15న ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు విజ్ఞాన యాత్ర నిర్వహిస్తున్నట్లు డాక్టర్ బండి విజయ్ కుమార్, మొలకలపల్లి గోపాల్ తెలిపారు. బెంగళూరు, ఊటీ, కేరళ ప్రాంతాల వరకు ఈ యాత్ర కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రమాకాంత్ రెడ్డి, లింగగళ్ల నరసింహులు, ఏముల నర్సిములు, మోయిజ్, ఖాజా మైనోద్దీన్, కృష్ణ మనోహర్ గౌడ్, జి. రామకృష్ణ, ఎం. దాసు, జంగం దిలీప్ కుమార్, కాడం రాఘవేందర్, మిట్టమీది బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

– ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి – ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధికి కీలక నిర్ణయాలు – ప్రతి నెల హెచ్‌డీసీ సమావేశాలు



**మహబూబ్‌నగర్, మే 13 ( సాక్ష్యం బ్యూరో )** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేసి పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు చేపడుతున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. సమావేశానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధ్యక్షత వహించారు. సమావేశంలో గత సమావేశ చర్యల నివేదిక, ఆసుపత్రిలో రోగులకు అవసరమైన సౌకర్యాలు, వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలు, విభాగాల వారీ అవసరాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి వార్డుకు అవసరమైన పరికరాల వివరాలను హెచ్‌వోడీలు సమర్పించనున్నట్లు, వాటి ఆధారంగా అవసరమైన సదుపాయాలు కల్పించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రతి నెల తప్పనిసరిగా హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఆసుపత్రి సేవలను మరింత మెరుగుపరచడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఆశా వర్కర్ల కోసం ప్రత్యేక షెడ్‌తో పాటు అటెండెంట్ల కోసం కూడా అదనపు షెడ్ నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. యెన్నం హెల్త్ కిట్ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు సుమారు 900 మందికి కిట్లు అందించామని తెలిపారు. ప్రసవించిన తల్లులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నగరంలోని నర్సింగ్ హోమ్స్, ప్రైవేట్ వైద్యులతో చర్చించి సుమారు 25 మహిళల ఆసుపత్రులు, 30 పిల్లల ఆసుపత్రుల్లో ఉచిత ఓపీ సేవలు అందించేందుకు హెల్త్ కార్డులు జారీ చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ జె. రాంమోహన్ మరియు ప్రైవేట్ వైద్యులు సహకరిస్తున్నందుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. మహబూబ్‌నగర్ నగరంలో విద్య తర్వాత ఆరోగ్య రంగానికే అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, వచ్చే ఆరు నెలల నుంచి ఏడాది వ్యవధిలో గణనీయమైన అభివృద్ధి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. పేద కుటుంబాల నుంచి అధిక సంఖ్యలో రోగులు ఆసుపత్రికి వస్తున్నందున వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ ఆసుపత్రిలో ఉన్న వనరులు, నిధులను సమర్థంగా వినియోగించి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆసుపత్రికి ఎంతో నమ్మకంతో వచ్చే ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని అన్నారు. సూపరింటెండెంట్ రెగ్యులర్‌గా మానిటరింగ్ చేయాలని, వైద్యులు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. సమావేశంలో ఆసుపత్రి కమిటీ నిధులతో ఫిజియోథెరపిస్ట్, బయోమెడికల్ ఇంజనీర్ నియామకానికి ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. వచ్చే నెలలో మళ్లీ సమావేశం నిర్వహించి అభివృద్ధి పనులను సమీక్షించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర, ఇంచార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ శశికాంత్, కార్పొరేటర్ సల్మాన్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ జె. రాంమోహన్, డాక్టర్ సామ్యూల్, బెజ్జుగం రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తాలు, తడక పేరుతో రైతులను
# దోపిడీకి గురిచేస్తే ఎంతమాత్రం సహించేది లేదు

– భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు

**(సాక్ష్యం) న్యూస్ జయశంకర్ - భూపాలపల్లి, మే 13 :** తాలు, తడక పేరుతో రైతులను దోపిడీకి గురిచేస్తే ఎంతమాత్రం సహించేదిలేదని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మిల్లర్లను హెచ్చరించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ధాన్యం, మక్కలు కొనుగోలుపై రెవిన్యూ, పౌరసరఫరాలు, పౌరసరఫరాల సంస్థ, వ్యవసాయ, మార్కెటింగ్ రవాణ, డిఆర్డిఓ, సహకార, పంచాయతీరాజ్, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుకు ట్రక్ షీట్ ఇవ్వకపోవడం పట్ల రైతుల ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ 30 రోజులు దాన్యం, మక్కల కొనుగోలులో చాలా ప్రతిష్టాత్మమని ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుందని తెలిపారు. సమావేశాల్లో మాట్లాడుకున్నది క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంటా వేసిన తదుపరి రైతుకి ఏమి సంబంధమని, ట్రక్ షీట్ జారీ చేయకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారని, దాని వల్ల రైతుల ఇబ్బందులకు గురి గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఫల్యం జరుగుతుందని అందుకు ఆయా శాఖల అధికారులు బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. తాలు పేరుతో అబద్ధాలు ఆడొద్దని సూచించారు. మండల స్థాయిలో రెవెన్యూ, పోలీస్ వ్యవసాయ శాఖ అధికారులతో వరి కోత యంత్రాల యజమానులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. తాలు, తరుగులు తీయొద్దని మిల్లర్లుకు పలుమార్లు చెబుతున్నప్పటికీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వహిస్తున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. మీ సమస్యలు ఉంటే పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం కానీ రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే ఎంత మాత్రం ఉపేక్షించేది లేదు



# వృత్తిలో అందరి గృహాలలో "వెలుగులు" నింపుతున్నాం

## – ప్రవృత్తిలో అందరి జీవితాలలో వెలుగులు" నింపుతున్నాం: సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి





హనుమకొండ 13 మే (సాక్ష్యం) హోప్‌ఫుల్ హార్ట్స్ సొసైటీ కెవి జాన్సన్ ఆధ్వర్యంలో బుధవారం పీఎంఎస్ఎస్‌వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కాకతీయ మెడికల్ కాలేజీ (కేఎంసీ), వరంగల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక పూర్తి ఆటోమేటిక్ 250 ఎల్‌పిహెచ్ రివర్స్ ఆస్మోసిస్ (ఆర్వో) వాటర్ ప్లాంట్ ను ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించిన సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ హాస్పిటల్ కు చికిత్సకొరకు వచ్చే పేదలు , వారి కుటుంబ సభ్యుల కొరకు 365 రోజులు స్వచ్ఛమైన మంచి నీరు అందియడం హోప్‌ఫుల్ హార్ట్స్ సొసైటీ సేవానిరతికి నిదర్శనమని, సమాజ సేవలో ఏన్పీడీసీఎల్ ఉద్యోగులు ఎల్లపుడు ముందుటారని అందుకు సమాజంలోని నిరుపేదలకు సేవ చేయాలనే లక్ష్యంతో 2023 మే నెలలో 30 మందితో స్థాపించబడిన హోప్‌ఫుల్ హార్ట్స్ సొసైటీ అందుకు నిదర్శనమని కొనియాడారు . డాక్టర్లు ప్రజల ప్రాణాలను ఎలా కాపాడుతున్నారో అలాగే ఎన్పీడీసీసీఎల్ ఉద్యోగులు ప్రతి ఒక్కరి ఇళ్లలో వెలుగులు నింపుతున్నారని వ్యక్తం చేశారు . వేసవి కాలంలో దాహార్తిని తీర్చేందుకు హనుమకొండ నక్కలగుట్టలోని టీజీఎన్‌పీడీసీఎల్ ఆపరేషన్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట మూడోసారి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తున్నారని., సమాజ సేవలో ఎక్కడ అవసరం ఉన్న వారికి చేతనైన సహాయం చేయలని కోరారు. అనంతరం కాకతీయ మెడికల్ కాలేజీ ప్రినిపాల్ సంధ్య రాణి, మహాత్మ గాంధీ మెమోరియల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ హరిచంద్ర రెడ్డి , బాలరాజు , ప్రతాప్ , మురళి మాట్లాడుతూ ప్రజలకు దాహార్ధి ని తీర్చడానికి ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన హోప్‌ఫుల్ హార్ట్స్ సొసైటీ సేవలను కొనియాడారు . ప్రతి ఒకరు ఇలా సమాజ సేవలో తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకతీయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ సంధ్యా రాణి , పీఎంఎస్ఎస్‌వై సూపర్ స్పెషాలిటీ డిప్యూటీ సూపరింటెండెంట్ సి.హెచ్ మురళి, ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. హరీష్ చంద్రా రెడ్డి, పీఎంఎస్ఎస్‌వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పీడియాట్రిక్ సర్జరీ హెచ్ఓడీ ఁ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ బాలరాజ్, పీఎంఎస్ఎస్‌వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ ప్రతాప్ కల్లోగి ,టీజీఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్లు వి. మోహన్ రావు, వి. తిరుపతి రెడ్డి, పి. మధుసూదన్, సి. ప్రభాకర్ ,సీఎఈలు, సీజీఎంలు, ఎస్ఈలు, అధికారులు . హోప్‌ఫుల్ హార్ట్స్ సొసైటీ సభ్యులు ఫాతిమా రెడ్డి సెక్రటరీ , నరేంద్ర పాల్ ట్రెజరర్ , ఆర్ రఘు అడ్వైజర్, భాస్కర్ , బి. ప్రభాకర్, ఏ .మధుసూదన్ రెడ్డి, పి . అనిల్ కుమార్ వైస్ ప్రెసిడెంట్, అక్బర్, ఎం .దేవేందర్ రెడ్డి, ఎస్ .రఘునందన్ , సిహెచ్ సమతా అసిస్టెంట్ సెక్రటరీ , కిరణ్ కుమార్ , రవీందర్ దేవ్ , వి .శ్రీనివాస్ రావు, రాజ్ పాల్ రెడ్డి ,మురళి కృష్ణ , రాజేందర్ , కమల , హరి ప్రసాద్ , అంజాద్ , విజయ్ కుమార్ , కాంతం రాజు , మొహిసిన్ , నాగరాజు , ప్రదీప్ , ప్రేమ్ కుమార్ , ప్రేమ్ రెడ్డి , యం .శ్రీనివాస్ , సుధీర్ , నవీన్ , శ్రీనివాస రావు వివిధ ట్రేడ్ యూనియన్లు , సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రెడ్లకుంటలో సాగునీటి కాలువ పునరుద్ధరణ పనుల ప్రారంభం

## – ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చొరవ పట్ల రైతుల హర్షం



కోదాడ మే 13, (సాక్ష్యం) కోదాడ మండలం, రెడ్లకుంట గ్రామంలోని ఎస్సీ మాన్యాల రైతులకు సాగునీటి కష్టాల నుండి విముక్తి కల్పిస్తూ ఎన్.హెచ్.పి కెనాల్ నుండి సాగునీటి కాలువ పునరుద్ధరణ పనులను సర్పంచ్ పోలంపల్లి కుటుంబరావు బుధవారం ప్రారంభించారు. సర్పంచ్ కుటుంబరావు మాట్లాడుతూ కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రత్యేక సహకారం, ఓ అండ్ ఎం కమిటీ నిధులతో ఈ పనులను చేపట్టామన్నారు. , రెడ్లకుంట గ్రామ అభివృద్ధిపై ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ఉన్న ప్రత్యేక శ్రద్ధను కొనియాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా, చివరి భూములకు కూడా సాగునీరు అందాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపి నిధులు మంజూరు చేయించారన్నారు. ఎస్సీ మాన్యాల కాలువ పూడికతీత, పునరుద్ధరణ పనుల వల్ల ఇక్కడి ఎస్సీ సోదరులైన రైతులందరికీ ఎంతో మేలు జరుగుతుందన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను పరిష్కరించినందుకు గ్రామస్థులు, రైతులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ డి.ఈ సువర్ణరేఖ, ఉప సర్పంచ్ మల్లెల ప్రసాద్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగవరపు లక్ష్మణరావు, గుండె సత్యనారాయణ, వార్డ్ సభ్యులు మరియు రైతులు చిర్రా నరసింహారావు, నారసాని వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బండి సాయి భగీరథ విషయం మీద డిజిపి ఆనందని కలిసి కంప్లైంట్ ఇచ్చిన బిఆర్ఎస్ మహిళా నాయకులు



యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్... బుధవారం రోజు బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ విషయం మీద డిజిపి జ.ఎ ఆనంద్ ని కలిసి కంప్లయింట్ ఇచ్చిన బిఆర్ఎస్ మహిళ నాయకులు మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ గారు, మాజీ జెడ్పీ ఛైర్మన్ తుల ఉమ, బిఆర్ఎస్ లీగల్ సెల్ అడ్వకేట్ లలిత రెడ్డి అనంతరం మీడియాతో గొంగిడి సునిత కామెంట్స్ కేసు అయ్యి వారం రోజులు గడిచిన కాని వెనువెంటనే చర్యలు తీసుకోవడం లేదని డిజిపి దృష్టికి తీసుకెళ్లాము. రెండు గంటల లోపు అప్పజెప్పకపోతే వెంటనే ట్రేస్ ఔట్ చేసి అరెస్టు చేస్తాను అని తెలిపిన డిజిపిబండి సంజయ్ గారు నిన్న జరిగిన హిందూ ఏక్తా యాత్రలో అందరూ చూస్తుండగానే బహిరంగంగా ఎవరైతే నా కొడుకు మీద మాట్లాడుతున్నారో వాళ్ళ అంతు చూస్తామంటూ పార్టీ శ్రేణులను రెచ్చగొడుతు రౌడీయిజం చేసే ప్రయత్నం చేస్తున్నారని డిజిపి కి తెలియజేసము. వాస్తవంగా ఁాజూూ కేసు బండి సంజయ్, సంగప్ప గార్ల పైన కావలసిన అవసరం ఉన్నది, ఏప్రిల్ 22 నుండి 26 మధ్య స్వయంగా వీరిద్దరు ఇన్వాల్వ్ అయ్యారు.. పేట్ బషీర్బాగ్ లో ఉన్న పోలీస్ యంత్రాంగం జ× గాని-ాజూ గాని దీని పైన దృష్టి పెట్టలేదు, కేసు పెట్టడానికి వెళ్లిన బాధితురాలిని తన తల్లిని రాత్రి 7.00 గంటల నుండి 10.00 గంటల వరకు కూర్చోబెట్టుకొని దారి మళ్లించే ప్రయత్నం చేశారు.. కొందరు బిఆర్ఎస్ పార్టీ వాళ్ళే మాట్లాడుతున్నారని అంటున్నారు, అవును బిఆర్ఎస్ పార్టీకి బాధ్యత ఉంది, బిఆర్ఎస్ పార్టీకే ప్రజల పట్ల శ్రద్ధ ఉంది, బిఆర్ఎస్ పార్టీకే ప్రజలను రక్షించుకోవాలి, కాపాడుకోవాలనే శ్రద్ధా ఉంది కాబట్టే మాట్లాడుతున్నాము అని అన్నారు.. బిజెపి పార్టీలో ఉన్న వాళ్లు తప్పు చేశారు కాబట్టి మాట్లాడలేకపోతున్నారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కేసును నీరుకార్చే ప్రయత్నం చేశారు కాబట్టి మాట్లాడుతలేరని చెప్పారు.. గతంలో కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక కేసు జరిగితే సీతక్క ఇష్టం ఉన్నట్లు మాట్లాడారు, ఈరోజు సీతక్క నోరు ఎందుకు మూగబోయింది ఒక ఆడ పిల్లకి అన్యాయం జరిగితే మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న మీరు ఎందుకు స్పందిస్తలేరని మండిపడ్డారు..ఈరోజు డిజిపి దృష్టికి అన్ని విషయాలు తీసుకెళ్లి ఆ అమ్మాయికి, వారి కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తెలిపారు..

### శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం

# నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవం

## – దేవస్థానం నూతన చైర్మన్‌గా కంచర్ల అశ్విన్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



చౌటుప్పల్ మే 13 (సాక్ష్యం) చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలోని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం నూతన చైర్మన్ గా కంచర్ల అశ్విన్ రెడ్డి, ప్రమాణ స్వీకారం చేశారు. వారితోపాటు ధర్మకర్తలు జొన్న గంటి దాసు, దేప రాజీవ్,ఈడుదుల బాలు యాదవ్, పంతంగి రమేష్, మన్నే మహేందర్ రెడ్డి, పన్నాల మహేందర్ రెడ్డి,దౌడీ రాజేష్, బొంతల యువరాజ్, బాలగోని శ్రీకాంత్ గౌడ్, వెంకిర్యాల శివ, సిద్దిపేట ఆనంద్ రెడ్డి, బేతాళ నరసింహ, చితంపల్లి సబితా యాదయ్య, ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. దేవస్థానం అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,చౌటుప్పల్ మండల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటి నెంబర్ల నమోదుకు దరఖాస్తు చేసుకోండి

## – సర్పంచ్ శ్రీలత



ఏటూరునాగారం, మే 13, (సాక్ష్యం) : ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలోని 16 వార్డులలో గల నిరుపేద, మధ్యతరగతి కుంటుంబాల వారు ఇంటి నెంబర్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సర్పంచ్ కాకులమర్రి శ్రీలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీకి నేరుగా వచ్చి దరఖాస్తు అందజేస్తే వారికి ఇంటి నెంబర్ ను పది రోజులలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా అన్ని వర్గాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనగుతుందని, అలాగే కుటుంబ సభ్యులు వారి ఇండ్లను బై నెంబర్లు కూడా తీసుకునే అవకాశం కల్పించడం జరుగుతుందని, సంబంధిత వార్డు నెంబర్ తో కలిసి సమాచారాన్ని గ్రామ పంచాయతీకి వార్డు మెంబర్ ద్వార కార్యదర్శి కి వివరాలను అందించాలన్నారు. అంతే కాకుండా కేవలం ప్రభుత్వ గ్రామ పంచాయతీ చాలన్ చెల్లించి పొందాల్సి ఉంటుందని, ప్రలోబాలకు గురికాకుండా ఎవరికి ఏ ఒక్క రూపాయి లంచం ఇవ్వకుండా మీ ఇంటి నంబర్‌ను పొందగలిగే అవకాశాన్ని కల్పించడం జరుగుతుంది. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని సర్పంచ్ శ్రీలత కోరారు.

# ఆలయంలో ఏకాదశి లక్ష పుష్పార్చన పూజలు





యాదగిరి కొండ సాక్ష్యం న్యూస్.. ఏకాదశి పర్వదినం సందర్భంగా బుధవారం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో లక్ష్మీ నరసింహులకు లక్ష పుష్పార్చన ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ప్రధానాలయం లోని ముఖమండపంలో నయన మనోహరంగా అలంకరించిన ఉత్సవ మూర్తులకు వేద మంత్రాలు,మంగళ వాయిద్యాల నడుమ సహస్రనామలతో లక్ష పుష్పార్చన అత్యంత వైభవంగా చేపట్టారు.పాంచ రాత్ర ఆగమ శాస్త్రోక్తంగా లక్ష్మీ నరసింహుడికి వివిధ రకాల పుష్పాలతో లక్ష పుష్పార్చన నిర్వహించారు.లక్ష పుష్పార్చన విశిష్టతను ఆలయ అర్చకులు భక్తులకు తెలియజేసారు.లక్ష పుష్పార్చనలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ లక్ష పుష్పార్చన లో ఆలయ ఈవో భవాని శంకర్ పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలు తెలుసుకుంటున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని తొమ్మిదవ, పదవ, 12వ వార్డుల్లో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మార్నింగ్ వాక్ నిర్వహించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల పరిస్థితిని స్వయంగా పరిశీలిస్తూ ఉదయం 6 గంటల నుంచే ఆయా వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీలు, సీసీ రోడ్లు, పారిశుధ్యం, తాగునీటి వంటి సమస్యలపై అక్కడికక్కడే అధికారులతో చర్చించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా ముందుగా డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేసి, అనంతరం సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులతో పాటు గుత్తేదారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ప్రజలకు నిత్యం అవసరమయ్యే మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయా లేదా అనే విషయాన్ని స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రజా సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించే విధానానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, మార్నింగ్ వాక్ కార్యక్రమం ద్వారా ప్రతి వార్డులో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భరత్ గౌడ్, పెల్లిమెల్లి శ్రీధర్ గౌడ్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్, బందారపు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.


# యూత్ ట్రైనింగ్ సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ




ఏటూరునాగారం, మే 13, (సాక్ష్యం) : ఏటూరునాగారం మండలం కేంద్రంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్ ని అధికారులతో కలిసి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వాట్సన్ టోపో ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూత్ ట్రైనింగ్ సెంటర్ లో ఉన్నటువంటి క్లాస్ రూమ్స్, కంప్యూటర్ ల్యాబ్స్, డార్మెంటరీ రూమ్ లను తనిఖీ చేయడం జరిగింది. అదే విధంగా గిరిజన సంక్షేమ శాఖ, ట్రై కార్ సంస్థ ద్వార ఉచిత భోజన వసతి తో నిర్వహించబడుతున్న శిక్షణ కార్యక్రమాలను, టైలరింగ్, బ్యూటిషన్ కోర్సులలో శిక్షణ తీసుకుంటున్న టువంటి యువతులతో మాట్లాడి వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా అవకాశము ఆసక్తిగల గిరిజన నిరుద్యోగ యువతి, యువకులు ఇలాంటి శిక్షణ తరగతులను వినియోగించుకోవాలని లెనిన్ వత్సల్ టోపో కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అధికారులు, ట్రైనింగ్ జేడీఎం పాల్గొన్నారు.

### మట్టపల్లి ఆర్య వైశ్య సత్రం

# సహాయ కార్యదర్శి బోనాల సైదారావుకు సన్మానం





కోదాడ మే 13, (సాక్ష్యం) మట్టపల్లి ఆర్య వైశ్య సత్రం నూతన కార్యవర్గం సహాయ కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం అనంతరం కోదాడ వాసి బోనాల సైదారావును ఆర్యవైశ్య నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఎన్నికల్లో విజయం సాధించిన బోనాల సైదారావును పలువురు నాయకులు పూలమాలలు, శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు ఇచ్చి సన్మానించారు. సైదారావు గత 17 సంవత్సరాలుగా వాసవీ క్లబ్ లో చురుగ్గా ఉంటూ పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వాసవి క్లబ్ నిర్వహించే పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో సైదారావు పాల్గొనడంతో పాటు నందిగామలో వెచ్చించి ఆశ్రమం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో సైదారావు ఎల్లప్పుడూ ముందుంటారని పలువురు ఆయన సేవలను గుర్తుచేస్తున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు స్వర్ణ భారతి సభ్యులు అవపా సభ్యులు ఆర్యవైశ్య సంఘం ఈ ప్రమాణస్వీకారం మహోత్సవంలో పాల్గొనడం కోదాడ పట్టణంలో ప్రముఖులు పాల్గొని ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

## అమరావతిలో వేగంగా పనులు

### రైతులకు 98.6% ప్లాట్ల కేటాయింపు పూర్తి – మంత్రి నారాయణ

అమరావతి, మే 12: రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతుల్లో 98.6 శాతం మందికి రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు పూర్తయ్యిందని మంత్రి నారాయణ వెల్లడించారు. ఇప్పటికీ కేవలం 674 మంది రైతులకు సంబంధించిన ప్లాట్ల కేటాయింపులు మాత్రమే వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే కేటాయించిన ప్లాట్లలో 89.3 శాతం రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. అమరావతిలో దాదాపు పూర్తయిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లను పరిశీలించిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ప్లాట్ల కేటాయింపులు పూర్తిగా నిబంధనల ప్రకారం, పారదర్శకంగా ఆన్‌లైన్ లాటరీ విధానంలో నిర్వహించామని స్పష్టం చేశారు. రైతుల సమక్షంలోనే మ్యాపులు ప్రదర్శించి లాటరీ ద్వారా ప్లాట్లు కేటాయించామని చెప్పారు.



వైసీపీ నేతలు రాజకీయ దురుద్దేశంతో అసత్య ఆరోపణలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. "ప్రభుత్వంపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తే ప్రజలు క్షమించరు" అని వ్యాఖ్యానించారు. అనుకూల వ్యక్తులకు మాత్రమే మంచి ప్లాట్లు ఇచ్చారన్న ఆరోపణలను ఖండించారు. మంత్రి వెల్లడించిన వివరాల ప్రకారం, రాజధాని కోసం 30,753 మంది రైతులు 35,017 ఎకరాల భూమిని ఇచ్చారు. అందులో 30,079 మంది రైతులకు సంబంధించిన 34,527 ఎకరాలకు ప్లాట్ల కేటాయింపు పూర్తయింది. మిగిలిన 489 ఎకరాలకు సంబంధించిన 674 మంది రైతుల కేసులు కోర్టు వివాదాలు, కుటుంబ సమస్యలు, అసైన్డ్ భూముల అంశాలు తదితర కారణాలతో పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ఇక ప్లాట్ల రిజిస్ట్రేషన్ విషయంలో కూడా గణనీయమైన పురోగతి నమోదైందన్నారు. మొత్తం 70,824 ప్లాట్లలో 63,295 ప్లాట్ల రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన రిజిస్ట్రేషన్లు కోర్టు కేసులు, కుటుంబ వివాదాలు, ఇనాం మరియు దేవదాయ భూముల సమస్యల కారణంగా ఆలస్యమవుతున్నాయని వివరించారు. అమరావతిలో ట్రంక్ రోడ్లు, లే–అవుట్ రోడ్లు, ప్రభుత్వ భవనాలు మరియు ఇతర మౌలిక వసతుల నిర్మాణం వేగంగా కొనసాగుతోందని మంత్రి తెలిపారు. అధికారులు, ఉద్యోగుల కోసం 4,026 ఇళ్ల నిర్మాణం చేపట్టామని, ఎమ్మెల్యేలు మరియు ఎమ్మెల్సీల కోసం నిర్మిస్తున్న 12 టవర్లు దాదాపు పూర్తయ్యాయని చెప్పారు. వారం రోజుల్లో ఎమ్మెల్యే క్వార్టర్లను జీఏడీకి అప్పగిస్తామని, మరో 15 రోజుల్లో ఎమ్మెల్సీ భవనాలను హ్యాండోవర్ చేస్తామని వెల్లడించారు. ఆల్ ఇండియా సర్వీస్ అధికారుల నివాస భవనాలు, మంత్రుల బంగ్లాలు కూడా తుదిదశకు చేరుకున్నాయని తెలిపారు. గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–డి భవనాల అంతర్గత పనులు వేగంగా సాగుతున్నాయని చెప్పారు. ఐకానిక్ టవర్స్ నిర్మాణాన్ని 2028 ఆగస్టు నాటికి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారని, ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం అన్ని పనులు పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ల్యాండ్ పూలింగ్‌కు రైతులు ముందుకు రాని ప్రాంతాల్లో మాత్రమే తప్పనిసరి పరిస్థితుల్లో భూసేకరణ నోటిఫికేషన్లు జారీ చేశామని మంత్రి నారాయణ తెలిపారు. అయినప్పటికీ రైతులను ఇప్పటికీ ల్యాండ్ పూలింగ్‌లో పాల్గొనాలని కోరుతున్నామని చెప్పారు. కొందరు కోర్టును ఆశ్రయించారని, న్యాయస్థానం ఇచ్చే తీర్పు ప్రకారం ప్రభుత్వం ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు.

## ఆలూరు గేట్ వద్ద ఉద్రిక్తత

### దోపిడీ దొంగలపై జీఆర్పీ కాల్పులు.. 10 రౌండ్లు ఫైరింగ్

గుంటూరు జిల్లా:
గుంటూరు జిల్లా పొన్నూరు మండలం నిడుబ్రోలు రైల్వే స్టేషన్ సమీపంలోని ఆలూరు గేట్ వద్ద మంగళవారం తెల్లవారుజామున ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దోపిడీ ప్రయత్నాలకు పాల్పడుతున్న అనుమా




నితులపై జీఆర్పీ పోలీసులు కాల్పులు జరిపిన ఘటన సంచలనం సృష్టించింది. పోలీసుల వివరాల ప్రకారం.. తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో రాత్రి గస్తీ నిర్వహిస్తున్న జీఆర్పీ సిబ్బంది ఇద్దరు అనుమానాస్పద వ్యక్తులను గుర్తించారు. వారి వద్ద వైర్లు కత్తిరించే పరికరాలు ఉండటంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. అయితే, దుండగులు ఒక్కసారిగా పోలీసులపై రాళ్లు రువ్వడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీనితో అప్రమత్తమైన జీఆర్పీ పోలీసులు హెచ్చరిక కాల్పులు జరిపారు. మొత్తం 10 రౌండ్లు ఫైరింగ్ చేసినట్లు జీఆర్పీ డీఎస్పీ అక్కేశ్వరరావు తెలిపారు. కాల్పుల అనంతరం అనుమానితులు సమీపంలోని పొలాల వైపు పారిపోయినట్లు సమాచారం. ఇటీవల గుంటూరు, విజయవాడ రైల్వే డివిజన్ల పరిధిలో సిగ్నల్ టాంపరింగ్ చేసి దోపిడీలకు పాల్పడుతున్న ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో జీఆర్పీ పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి రాత్రి తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ తనిఖీ బృందంలో నరసరావుపేట రైల్వే పోలీస్ ఎస్సైతో పాటు ఇద్దరు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. ఘటన అనంతరం స్థానిక పోలీసులకు సమాచారం అందించగా, పొన్నూరు పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. సంఘటనా స్థలంలో అనుమానితులు వదిలివెళ్లిన వైర్ కట్టర్, టెస్టర్, గ్లౌజులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## నేడు ఎపి కేబినేట్ భేటీ

అమరావతి,మే13 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం కేబినెట్ భేటీ జరగనుంది. ఉదయం 10:30 గంటలకు ఏపీ సచివాలయంలో మంత్రిమండలి సమావేశం కానుంది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పొదుపు పిలుపు, చర్యలపై సీఎం, మంత్రులు ప్రత్యేకంగా చర్చించనున్నారు. అనంతరం దీనిపై అధికారులు, మంత్రులకు సీఎం చంద్రబాబు పలు కీలక సూచనలు చేసే అవకాశం కనిపిస్తోంది.ఏపీలోని ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ అంశంపైనా మంత్రిమండలిలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. 17వ ఎస్ఐపీబీ ఆమోదించిన పలు అంశాలపైనా చర్చించి ఆమోదం తెలపనున్నారు.

# ఢిల్లీలో సీఐఐ సమ్మిట్‌లో చంద్రబాబు విజన్

### "భారత్ అన్‌స్టాపబుల్... 2047 నాటికి ఏపీ 2.4 ట్రిలియన్ ఎకానమీ"

న్యూఢిల్లీ:
దేశ ఆర్థికాభివృద్ధి, సాంకేతిక విప్లవం, గ్రీన్ ఎనర్జీ, ఉపాధి సృష్టి లక్ష్యాలతో భారత్ ప్రపంచ అగ్రస్థానానికి దూసుకెళ్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఢిల్లీలోని తాజ్ ప్యాలస్‌లో నిర్వహించిన సీఐఐ బిజినెస్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన, దేశ భవిష్యత్‌పై తన దూరదృష్టిని వివరించారు. సీఐఐతో తనకు సుదీర్ఘ అనుబంధం ఉందని, పెట్టుబడుల ఆకర్షణలో సంస్థ కీలక పాత్ర పోషించిందని చంద్రబాబు తెలిపారు. "దేశ ప్రయోజనాలు, రాష్ట్ర ప్రయోజనాలే నా అజెండా" అని స్పష్టం చేశారు. నాలెడ్జ్, టెక్నాలజీ, ట్రస్ట్, స్పీడ్ ఆధారంగా ప్రపంచవ్యాప్తంగా పోటీ నెలకొన్నదని, భారత్ కూడా అదే దిశగా ముందుకు సాగుతోందన్నారు. క్వాంటం టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అడ్వాన్స్డ్ మాన్యుఫాక్చరింగ్, ఇంటెలిజెంట్ లాజిస్టిక్స్ వంటి రంగాల్లో భారత్ భారీ అవకాశాలను అందిపుచ్చుకుంటోందని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ సంస్కరణల నాయకుడిగా దేశాన్ని సరైన దిశలో నడిపిస్తున్నారని కొనియాడారు. 1990 ఆర్థిక సంస్కరణల తర్వాత టెలికాం డీరెగ్యులేషన్, ఓపెన్ స్కై పాలసీ, విద్యుత్ సంస్కరణలు, రహదారుల అభివృద్ధి వంటి విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు. "ఆ సంస్కరణల్లో నేను కూడా భాగస్వామిని కావడం ఆనందంగా ఉంది" అని అన్నారు. ప్రతి ఇల్లు, పరిశ్రమ, పొలం విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలుగా మారాల్సిన అవసరం ఉందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. గ్రీన్ ఎనర్జీ, బయోగ్యాస్, ఇథనాల్, ఎలక్ట్రిక్



వాహనాలు, వికేంద్రీకృత ఇంధన వ్యవస్థలే భవిష్యత్ అవసరాలని పేర్కొన్నారు. ఏపీలో ఇప్పటికే "ప్రోజ్యూమర్ పాలసీ" అమలు చేస్తున్నామని, సోలార్ రూఫ్‌టాప్‌లు, మైక్రోగ్రిడ్ వ్యవస్థల ద్వారా ట్రాన్స్‌మిషన్ నష్టాలను తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో 20 లక్షల మంది రైతులు ప్రకృతి సేద్యం చేస్తున్నారని తెలిపారు. దీనివల్ల భూసారం పెరగడంతో పాటు ఎరువుల దిగుమతులు తగ్గి స్వయం సమృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. విద్యా సంస్థలు, ప్రభుత్వం, పరిశ్రమలు కలిసి పనిచేస్తేనే భవిష్యత్ అవసరాలకు తగిన నైపుణ్య మానవ వనరులు సిద్ధమవుతాయని చంద్రబాబు పేర్కొన్నారు. "ఎంప్లాయబిలిటీని జాతీయ మిషన్‌గా మార్చుకోవాలి" అని పిలుపునిచ్చారు. పరిశోధన, స్కిల్లింగ్, స్టార్టప్‌లు, మాన్యుఫాక్చరింగ్, ఇన్నోవేషన్ ఆధారంగానే దేశ అభివృద్ధి సాధ్యమని చెప్పారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. గత 22 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు, 24 లక్షల ఉద్యోగాలను రాష్ట్రానికి తీసుకువచ్చామని తెలిపారు. భారత గ్రీన్ ఎనర్జీ లక్ష్యంలో భాగంగా ఏపీలోనే 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. విశాఖలో భారీ డేటా సెంటర్ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగిందని, రిలయన్స్ వంటి సంస్థలు కూడా పెట్టుబడులకు ముందుకు వచ్చాయని పేర్కొన్నారు. రెన్యూ పవర్ సంస్థ సోలార్ వేఫర్ తయారీకి ఆసక్తి చూపుతోందన్నారు. "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్" లక్ష్యాలతో ప్రభుత్వం పనిచేస్తోందని చంద్రబాబు చెప్పారు. అమరావతిని టెక్నాలజీ ఇంటిగ్రేటెడ్, నెట్‌జీరో కాన్సెప్ట్‌తో అభివృద్ధి చేస్తున్నామని, అక్కడే క్వాంటం కంప్యూటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు.

# మీ దగ్గరకొచ్చే చేనేత వస్త్రాలు కొంటాం

- ★ సహకార సంఘాలతో మంత్రి సవిత
- ★ నాణ్యమైన వస్త్రాలనే ఆప్కోకు విక్రయించండి
- ★ ట్రెండ్ కు తగ్గట్లు వస్త్రాలు నేయండి
- ★ నేతన్నల స్కిల్ పెంచేలా శిక్షణిస్తాం
- ★ చేనేతల రెట్టింపు ఆదాయమే కూటమి లక్ష్యం
- ★ 23 నెలల కాలంలో ఆప్కో ద్వారా రూ.190 కోట్ల వస్త్రాల విక్రయం
- ★ రాబోయే మహానాడులో ప్రత్యేక చేనేత స్టాల్లు ఏర్పాటు
- ★ ఆప్కోకు తొలిసారి టీటీడీ ఆర్డర్
- ★ చేనేతల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాం
- ★ త్వరలో నేతన్న భరోసా కు శ్రీకారం : మంత్రి సవిత

అమరావతి :
నేతన్నలకు రెట్టింపు ఆదాయం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, వారికి ఆర్థిక మేలు కలిగేలా చేనేత సహకార సంఘాల చెంతకు వచ్చి చేనేత వస్త్రాలను కొనుగోలు చేస్తామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. ఇండెంట్ లో పేర్కొన్న నాణ్యమైన వస్త్రాలనే ఆప్కోకు విక్రయించాలని, ఆ సంస్థను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలుచేస్తున్నామని, ఇప్పటికే ఉచిత విద్యుత్ అందజేశామని తెలిపారు. చేనేతల ఆరోగ్య రక్షణకు యూనివర్సల్ హెల్త్ పాలసీని తీసుకొస్తున్నామని, నేతన్న భరోసా పథకం ద్వారా రూ.25 వేల ఆర్థిక సాయం అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేనేత సహకార సంఘాల ప్రతినిధులతో మంత్రి సవిత సోమవారం భేటీ అయ్యారు. చేనేత సహకార సంఘాల నుంచి చేనేత వస్త్రాల కొనుగోలు, ఇతర సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చేనేతల బాగుకోరే ప్రభుత్వం తమదన్నారు. చేనేత కళాకారులు కాలరు ఎగరేసేలా బతకాలన్నది సీఎం



చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ లక్ష్యమన్నారు. 365 రోజులూ చేనేతలకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 23 నెలల కాలంలో ఆప్కో ద్వారా రూ.190 కోట్ల అమ్మకాలు చేశామన్నారు. ఆప్కో షో రూమ్ ల్లో అమ్మకాలు పెంచడానికి సిబ్బందికి శిక్షణ ఇచ్చామన్నారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా నేతన్నల కుటుంబాలకు ఎంతో మేలు కలుగుతోందన్నారు. 90 శాతం సబ్సిడీతో మగ్గం పనిముట్లు అందజేస్తున్నామని, నూలు కొనుగోలుపై 15 శాతం సబ్సిడీ ఇస్తున్నామని తెలిపారు. నేతన్నలకు రెట్టింపు ఆదాయం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత వెల్లడించారు.

**రాబోయే మహానాడులో చేనేత ఎగ్జిబిషన్ ఏర్పాటు**

చేనేత అమ్మకాలకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తున్నామని, సోషల్ మీడియాలో విస్తృతం ప్రచారం చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. ఆన్ లైన్ ద్వారా అమ్మకాలు చేస్తున్నామని, 6,770 చేనేత ఉత్పత్తులను 40 ఆప్కో షో రూమ్ ల ద్వారా ఈ కామర్స్ ద్వారా విక్రయిస్తున్నామని వెల్లడించారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామని, వాటికి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీలో ఆవరణలో ఏర్పాటు చేసిన చేనేత ఎగ్జిబిషన్లకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రుల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. గతేడాది నిర్వహించిన మహానాడు సహా టీటీడీ బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో నెల్లూరులో జరిగే మహానాడు సందర్భంగా చేనేత ఎగ్జిబిషన్ స్టాళ్లు ఏర్పాటు చేయబోతున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

**నాణ్యమైన వస్త్రాలనే ఆప్కోకు విక్రయించండి...**

చేనేతలకు ఆర్థిక మేలు కలిగేలా చేనేత సహకార సంఘాల చెంతకు వచ్చి చేనేత వస్త్రాలను కొనుగోలు చేస్తామని మంత్రి సవిత స్పష్టంచేశారు. చేనేత వస్త్రాలను ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తామన్నారు. చేనేత అధికారులు స్వయంగా సహకార సంఘాల వద్దకు వచ్చి వస్త్రాలను కొనుగోలు చేస్తారన్నారు. అధికారులు ఇచ్చిన ఇండెంట్ ను దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన వస్త్రాలను, ప్రస్తుత తరం అభిరుచులకు అనుగుణంగా చేనేత వస్త్రాలను తయారు చేసి ఆప్కోకు విక్రయించాలన్నారు. ఆప్కోను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు నేతన్నలపైనా ఉందన్నారు. చేనేత రెడీ మేడ్ వస్త్రాలను తయారుచేయాలని, ఇందుకు అవసరమైన శిక్షణ అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు.


**ఆప్కోకు తొలిసారి టీటీడీ ఆర్డర్**

ఆప్కో చరిత్రలో తొలిసారిగా తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి రూ.20 కోట్లకు పైబడి ఆర్డర్ వచ్చినట్లు మంత్రి సవిత తెలిపారు. కండువాలు, దుశ్శాలువాలు, చీరలు, దుప్పట్టాలు, బ్లౌజ్ లను టీటీడీకి అందజేయాల్సి ఉంటుందన్నారు. ఆ వస్త్రాలపై శంకు చక్రాలతో పాటు ఓం నమో వెంకటేశాయ అని ముద్రించాలన్నారు. ఆసక్తి కలిగిన ముందుకొస్తే, టీటీడీకి వస్త్రాలను తయారు చేసే అవకాశమిస్తామని మంత్రి సవిత తెలిపారు. చేనేత వస్త్రాలను ధరించేలా సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారన్నారు. నేతన్నల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. నేతన్న భరోసా పథకం కింద రూ.25 వేల ఆర్థిక సాయం అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా మాట్లాడుతూ, నాణ్యమైన వస్త్రాలను మాత్రమే ఆప్కో కు విక్రయించాలని స్పష్టంచేశారు. కమిషనర్ రేఖారాణి మాట్లాడుతూ, చేనేత అమ్మకాలు పెంచేలా మరిన్ని ఎగ్జిబిషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం వివిధ జిల్లాలకు చెందిన చేనేత సహకార సంఘాల ప్రతినిధులు తీసుకొచ్చిన చేనేత వస్త్రాలను మంత్రి సవిత పరిశీలించారు. వాటి ధరలతో పాటు ఏయే ప్రాంతాల నుంచి తీసుకొచ్చారో అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన చేనేత సహకార సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉచిత విద్యుత్ పథకం అందజేసినందుకు కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రులు నారా లోకేశ్,సవితకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రమాద ఘంటికలు

**ఏపీలో కూటమి పాలనకు రెండేళ్లు పూర్తి దశలో...**
**అభివృద్ధి పరుగులు తీస్తున్నా ప్రజల్లో పెరగని సంతృప్తి?**
**పాలనపై నేతలు పట్టు కోల్పోతున్నారా..?**
**అధికార యంత్రాంగమే అసలు అడ్డంకా?**
**నవ్యాంధ్ర రాజకీయాలపై "సాక్ష్యం " ఎక్స్‌క్లూజివ్ విశ్లేషణ**

అమరావతి: నవ్యాంధ్రలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మరో నెల రోజుల్లో రెండేళ్లు పూర్తి చేసుకోనుంది. దాదాపు 23 నెలల పాలనలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం వేగవంతంగా అమలు చేస్తోందనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న రాష్ట్రాన్ని గాడిలో పెట్టడం నుంచి ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించడం వరకు ప్రభుత్వం క్రమశిక్షణతో ముందుకెళ్తోందనే భావన ఉంది. రాజధాని అమరావతి నిర్మాణ పనులకు మళ్లీ ఊపిరి పోయడం, పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడం, "సూపర్ సిక్స్" హామీల అమలు, మెగా డీఎస్సీ, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ వంటి అంశాలు కూటమి ప్రభుత్వ ప్రతిష్ఠను పెంచాయి. "23 నెలల్లో 100 విజయాలు" అంటూ ప్రభుత్వం చేపడుతున్న ప్రచారానికి కూడా ప్రజల్లో కొంతమేర ఆదరణ కనిపిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనుభవం, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం, జాతీయ స్థాయిలో ఉన్న సంబంధాలు రాష్ట్ర పునర్నిర్మాణానికి దోహదపడుతున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. అభివృద్ధి–సంక్షేమం అనే రెండు చక్రాలపై పాలనను పరుగులు పెట్టిస్తామని కూటమి నేతలు చెబుతుండగా, ఆ దిశగా కార్యాచరణ కూడా వేగంగా సాగుతోంది. అయితే... ఈ అభివృద్ధి, సంక్షేమ ఫలితాలు ప్రజల్లో ఆశించిన స్థాయిలో సంతృప్తిని కలిగిస్తున్నాయా? అనే ప్రశ్నకు మాత్రం స్పష్టమైన "అవును" అనే సమాధానం వినిపించడం



లేదు. పాలనలో కనిపించని పట్టు ప్రభుత్వ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నప్పటికీ, పాలనపై రాజకీయ నాయకత్వం పూర్తి స్థాయి పట్టు సాధించలేకపోయిందనే అభిప్రాయం బలపడుతోంది. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అధికార యంత్రాంగం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని, ప్రజాప్రతినిధులను పట్టించుకోని ధోరణి పెరుగుతోందని కూటమి శ్రేణుల నుంచే విమర్శలు వినిపిస్తున్నాయి. సంక్షేమం, అభివృద్ధి మాత్రమే ప్రజాభిప్రాయాన్ని నిర్ణయిస్తాయని పాలకులు భావిస్తుంటే, వాస్తవ పరిస్థితులు మాత్రం భిన్నంగా కనిపిస్తున్నాయి. అభివృద్ధినే ప్రమాణంగా తీసుకుంటే చంద్రబాబునాయుడుకు ఎప్పుడూ ఓటమి ఉండకూడదు. సంక్షేమాన్నే గీటురాయిగా తీసుకుంటే జగన్ మోహన్ రెడ్డికి 2024 ఎన్నికల్లో పరాజయం సంభవించకూడదు. అంటే ప్రజా తీర్పును ప్రభావితం చేసే అంశాలు అభివృద్ధి, సంక్షేమం కంటే ఎక్కువగా పాలనా తీరు, స్థానిక నాయకత్వం, అధికార వ్యవస్థ ప్రవర్తన వంటి అంశాలేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**కూటమికి దూరమవుతున్న 5 శాతం ఓటర్లు?**

"" సాక్ష్యం"" నిర్వహించిన సర్వే ప్రకారం, 2024 ఎన్నికల్లో కూటమికి మద్దతుగా నిలిచిన ఓటర్లలో దాదాపు 5 శాతం మంది ప్రస్తుతం ప్రభుత్వ పనితీరుపై అసంతృప్తిగా ఉన్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. వీరిలో కూటమి పార్టీలకు చెందిన కరుడుగట్టిన కార్యకర్తలు కూడా ఉండటం గమనార్హం. అయితే ఈ వర్గం నేరుగా ప్రతిపక్షం వైపు మొగ్గుచూపుతోందా అంటే, ఇప్పటికైతే అలాంటి పరిస్థితి కనిపించడం లేదు. కానీ ఇదే ధోరణి కొనసాగితే ఎన్నికల సమయానికి ఈ అసంతృప్తి మౌన వ్యతిరేకతగా మారే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అసలు లోపం ఎక్కడ? అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు సమాంతరంగా సాగుతున్నప్పటికీ ప్రజల్లో అసంతృప్తి ఎందుకు పెరుగుతోంది? నాయకత్వం–అధికార యంత్రాంగం మధ్య సమన్వయ లోపమా? స్థానిక స్థాయిలో పెరుగుతున్న నిర్లక్ష్యమే కారణమా? లేక ప్రజల అంచనాలు మరింత పెరిగిపోయాయా? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాల కోసం "సాక్ష్యం " నిర్వహించిన ప్రత్యేక సర్వేలో వెలుగులోకి వచ్చిన కీలక అంశాలను "ప్రమాద ఘంటికలు" శీర్షికన వరుస కథనాల రూపంలో అందించనున్నాము.

# ప్రమాదఘంటికలు – 1

## అధికార యంత్రాంగమే ప్రభుత్వాలకు శాపమా..?
## వైసిపిని కూల్చిన అదే వ్యవస్థ ఇప్పుడు కూటమికి కూడా ముప్పుగా మారుతోందా..?

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో 2024 సార్వత్రిక ఎన్నికలు చారిత్రాత్మక మలుపుగా నిలిచాయి. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ఏకంగా 93.7 శాతం స్ట్రైక్ రేట్‌తో 164 స్థానాల్లో విజయం సాధించి అధికారాన్ని చేపట్టింది. మరోవైపు, 2019లో అఖండ మెజార్టీతో అధికారంలోకి వచ్చిన వైసిపి కేవలం 11 స్థానాలకు పరిమితమై, ప్రతిపక్ష హోదాను కూడా కోల్పోయింది.



వాస్తవానికి వైసిపి పాలనలో సంక్షేమ పథకాలకు పెద్దపీట వేశారు. "బటన్ నొక్కితే లబ్ధి నేరుగా ఖాతాలో" అన్న విధానంతో కోట్లాది రూపాయలను ప్రజల ఖాతాల్లో జమ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను లక్ష్యంగా చేసుకుని రాజకీయ వ్యూహాలు రచించారు. దాదాపు 95 శాతం హామీలను అమలు చేశామని, 90 శాతం కుటుంబాలకు ఏదో ఒక రూపంలో లబ్ధి చేకూరిందని వైసిపి ప్రచారం చేసింది. "వై నాట్ 175" నినాదంతో మరోసారి ఘన విజయం ఖాయమని భావించింది.

అయితే ఫలితాలు పూర్తిగా విరుద్ధంగా వచ్చాయి. సంక్షేమాన్ని పక్కనబెట్టి ప్రజలు వైసిపిపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. 151 స్థానాల నుంచి 11 స్థానాలకు పడిపోవడం వెనుక అసలు కారణాలపై ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ సాగుతోంది.

### ప్రజాప్రతినిధులు డమ్మీ... అంతా అధికార యంత్రాంగం హవా

వైసిపి హయాంలో వాలంటీర్ వ్యవస్థ బలపడడంతో ఎన్నికైన ప్రజాప్రతినిధుల ప్రాధాన్యం గణనీయంగా తగ్గిపోయిందనే అభిప్రాయం బలపడింది. అదే సమయంలో అధికారుల ఆధిపత్యం పెరిగింది. పాలనలో ప్రజాప్రతినిధులకన్నా అధికారులు కీలక పాత్ర పోషించే పరిస్థితి ఏర్పడింది.

దీంతో అధికార వ్యవస్థలో అవినీతి పెరిగిందన్న విమర్శలు వెల్లువెత్తాయి. స్థానికంగా అధికారులే అన్ని వ్యవహారాలు నడిపిస్తూ, ప్రజాప్రతినిధులను కేవలం "డమ్మీలుగా" మార్చేశారనే ఆరోపణలు వినిపించాయి. అధికారులు చేసిన అక్రమాల ప్రభావం చివరికి ప్రజాప్రతినిధులపై పడటంతో, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగింది.

ఈ వ్యతిరేకతే వైసిపి ఘోర పరాజయానికి ప్రధాన కారణమైందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### కూటమి ప్రభుత్వంలోనూ మారని పరిస్థితులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పరిస్థితుల్లో ఆశించిన మార్పు కనిపించలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తీరుపై ప్రజల్లో కొంత సంతృప్తి ఉన్నప్పటికీ, స్థానిక ప్రజాప్రతినిధులపై అసంతృప్తి రోజురోజుకూ పెరుగుతోందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

ఈ వ్యతిరేకత వెనుక కూడా అధికార యంత్రాంగం వ్యవహార శైలే ప్రధాన కారణమన్న అభిప్రాయం బలపడుతోంది. వైసిపి పాలనలో ఐదేళ్లు చెలరేగిన అదే వ్యవస్థ ఇప్పుడు మరింత దూకుడుగా వ్యవహరిస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్నిచోట్ల అధికారులు ప్రజాప్రతినిధులతో అవినీతి వాటాలు పంచుకుంటుండగా, మరికొన్ని చోట్ల వారిని పూర్తిగా పక్కనబెట్టి స్వతంత్ర శక్తిగా వ్యవహరిస్తున్నారన్న చర్చ నడుస్తోంది.

### "బ్యూరోక్రాట్ మాఫియా"..?

యంత్రాంగంలో క్షేత్ర స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు మెజారిటీ అధికారుల అవినీతి కార్యకలాపాలు విస్తరించాయని, కొందరు ఉన్నతాధికారులపై తీవ్రమైన ఆర్థిక నేరాల ఆరోపణలు వినిపిస్తున్నాయని సమాచారం. విచారణ జరిగితే కేంద్ర దర్యాప్తు సంస్థలు రంగంలోకి దిగే స్థాయిలో ఆధారాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రతినిధులు బలహీనపడిపోవడం, అధికార వ్యవస్థే అసలు పాలక శక్తిగా మారడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతమని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

సౌత్ ఇండియా టైమ్స్ నిర్వహించిన సర్వే ప్రకారం, సార్వత్రిక ఎన్నికలతో పోలిస్తే దాదాపు 5 శాతం ఓటర్లు ఇప్పటికే కూటమి ప్రభుత్వానికి దూరమయ్యారని తేలినట్లు సమాచారం. పాలకులపై కంటే అధికార యంత్రాంగంపైనే ప్రజల్లో ఎక్కువ అసంతృప్తి ఉందని ఆ సర్వే సూచిస్తోందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

### కూటమికీ అదే గతి పడుతుందా..?

నాటి వైసిపిని ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతకు గురిచేసిన అధికార వ్యవస్థ, ఇప్పుడు కూటమి ప్రభుత్వానికీ ముప్పుగా మారుతోందా..? ప్రజాప్రతినిధులను బలహీనపరుస్తున్న "బ్యూరోక్రాటిక్ మాఫియా" భవిష్యత్తులో రాజకీయ సమీకరణాలను మార్చేస్తుందా..? అనే ప్రశ్నలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వ వ్యతిరేకత పెరగడంలో ప్రజాప్రతినిధుల పాత్ర ఎంత..? అధికార యంత్రాంగం పాత్ర ఎంత..? అనే అంశాలపై మరిన్ని విశ్లేషణలు రేపటి కథనంలో...

## ఇంద్రకీలాద్రిపై ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు

### దుర్గమ్మ సన్నిధిలో భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ
### ఈవో శీనా నాయక్ దంపతుల ప్రత్యేక పూజలు

విజయవాడ: విజయవాడలోని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం సన్నిధిలో హనుమజ్జయంతి వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఇంద్రకీలాద్రి అంతా హనుమ



నామస్మరణతో మారుమోగగా, వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వైదిక కమిటీ సూచనల మేరకు ఘాట్ రోడ్డులోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం, ప్రధాన ఆలయ ప్రాంగణంలోని క్షేత్రపాలక శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం, మెట్ల మార్గంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం, సీతానగరం ఉపాలయంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాల్లో ఉదయం 6 గంటల నుంచే ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. స్వామివారికి శాస్త్రోక్తంగా అభిషేకాలు, ఆకుపూజలు, తమలపాకులతో అర్చనలు నిర్వహించారు. రంగురంగుల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించిన ఆలయాల్లో భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం అధికారులు సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేశారు. హనుమజ్జయంతి వేడుకల ముగింపు కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శీనా నాయక్ దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితో పాటు దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు కూడా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తుల రద్దీ మధ్య ఇంద్రకీలాద్రి ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడగా, "జై శ్రీరామ్", "జై హనుమాన్" నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. చివరగా భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ నిర్వహించి వేడుకలను ఘనంగా ముగించారు.

## విజయవాడలో ఘనంగా అభయ వీరాంజనేయ స్వామి పునఃప్రతిష్ఠ మహోత్సవం

త్రిదండి చినజీయర్ స్వామి చేతుల మీదుగా కుంభాభిషేకం

భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించిన మహాసంప్రోక్షణ కార్యక్రమం

హనుమత్ దీక్ష ద్వారా ధర్మరక్షణకు కట్టుబడాలని పిలుపు

విజయవాడ:
విజయవాడ నగరంలోని విజయ పాల ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న శ్రీరామ భక్త అభయ వీరాంజనేయ స్వామి వారి నూతన శిలా ఆలయ జీర్ణోద్ధారణ, పునఃప్రతిష్ఠ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య యాగశాల పూజలు, హోమాలు, ప్రత్యేక





అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మిక గురువు త్రిదండి చినజీయర్ స్వామి చేతుల మీదుగా మహా కుంభాభిషేకం నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి దివ్యానుగ్రహం అందించారు. ఈ కార్యక్రమంలో త్రిదండి చినజీయర్ స్వామి, దుర్గాప్రసాద్ స్వామి, కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, బీఆర్ఎస్ నేత హరీష్ రావు, పలు ఆధ్యాత్మిక ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పునఃప్రతిష్ఠ అనంతరం చలసాని ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన సభా కార్యక్రమం ఆధ్యాత్మిక సందేశాలతో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా త్రిదండి చినజీయర్ స్వామి మాట్లాడుతూ హనుమంతుడి ఆవిర్భావ మహిమను, రామాయణంలో ధర్మరక్షణకు ఆయన చేసిన సేవలను విశదీకరించారు. యువత హనుమత్ దీక్ష, హనుమాన్ చాలీసా పారాయణం ద్వారా శక్తి, యుక్తి, కార్యసామర్థ్యాలను పెంపొందించుకుని దేశం, ధర్మం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో సనాతన ధర్మ విలువలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. దుర్గాప్రసాద్ స్వామిజీ మాట్లాడుతూ 1912లో ప్రారంభమైన హనుమత్ దీక్షా పీఠం నేడు భక్తుల సహకారంతో మరింత వైభవంగా అభివృద్ధి చెందిందన్నారు. ప్రతి ఒక్కరూ హనుమత్ దీక్షను కేవలం ఆచారంగా కాకుండా ఆధ్యాత్మిక సంకల్పంగా స్వీకరించి నియమనిష్ఠలతో ఆచరించాలని సూచించారు. కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ అభయ ఆంజనేయ స్వామి ఆశీస్సులతోనే విజయ పాల ఫ్యాక్టరీ విజయవంతంగా కొనసాగుతోందన్నారు. క్లిష్ట పరిస్థితులు, వరదల సమయంలో కూడా పాల ఉత్పత్తి ఆగకుండా కొనసాగడంలో స్వామివారి కృపే కారణమని పేర్కొన్నారు. లక్షా యాభై వేల మంది పాడి రైతుల కుటుంబాలకు మేలు జరుగుతుండటానికి ఆంజనేయ స్వామి దీవెనలే బలమని తెలిపారు. కార్యక్రమం ముగింపులో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## గ్యాస్ బ్యాక్‌లాగ్స్‌పై కఠిన చర్యలు..
# అక్రమాలపై ఉక్కుపాదం

### జిల్లా అధికారులతో మంత్రి నాదెండ్ల మనోహర్ టెలీకాన్ఫరెన్స్
### ఈ నెల 16లోగా ఎల్పీజీ బ్యాక్‌లాగ్స్ క్లియర్ చేయాలని ఆదేశం
### అక్రమాలకు పాల్పడే గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లపై సస్పెన్షన్ హెచ్చరిక
### పెట్రోల్ బంకుల బల్క్ అమ్మకాలపై ప్రత్యేక నిఘా
### పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై టాస్క్ ఫోర్సుల ఏర్పాటు
### నాణ్యత లేని రేషన్ సరుకులపై సమగ్ర నివేదిక కోరిన మంత్రి

అమరావతి:
రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ సరఫరా బ్యాక్‌లాగ్స్ తగ్గించడం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టడం, పెట్రోలు బంకుల వద్ద ఇంధన సరఫరాను నిరంతరం పర్యవేక్షించడం వంటి కీలక అంశాలపై రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ బుధవారం జిల్లాల పౌర సరఫరాల శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో ఇంకా గ్యాస్ సరఫరా బ్యాక్‌లాగ్స్ అధికంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పశ్చిమ గోదావరి, ఏలూరు, అనకాపల్లి, విశాఖపట్నం, గుంటూరు జిల్లాల్లో పరిస్థితి తీవ్రంగా ఉందన్నారు. కొన్ని గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ల వద్ద 5 వేలకుపైగా పెండింగ్ బుకింగ్స్ ఉండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. "ఈ నెల 16వ తేదీ నాటికి అన్ని జిల్లాల్లో గ్యాస్ బుక్ చేసిన నాలుగు నుంచి ఐదు రోజుల్లోగా డెలివరీ అయ్యే పరిస్థితి తీసుకురావాలి. రాష్ట్రంలో ఎల్పీజీ నిల్వలకు ఎలాంటి కొరత లేదు. సరఫరా వ్యవస్థలో సమన్వయం లోపించకుండా అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలి" అని మంత్రి ఆదేశించారు. అక్రమాలకు పాల్పడే గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సస్పెన్షన్ విధించడానికీ వెనుకాడవద్దని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఓటీపీ విధానం కచ్చితంగా అమలు కావాలని, గ్యాస్ సిలిండర్లు పక్కదారి పట్టకుండా కఠిన పర్యవేక్షణ అవసరమని తెలిపారు. పెట్రోల్ బంకుల వద్ద నిరంతర పర్యవేక్షణ ఇటీవల రాష్ట్రంలో నెలకొన్న ఇంధన కొరత పరిస్థితులను సమష్టి కృషితో అధిగమించామని మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎక్కడా పెట్రోలు బంకులు డ్రై అవుట్ కాకుండా ప్రత్యేక మెకానిజం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పెట్రోలు బంకు వద్ద



"తగినంత నిల్వలు ఉన్నాయి.. ఆందోళన చెందవద్దు" అనే సందేశాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజల్లో భయాందోళనలు తొలగించే చర్యలు తీసుకోవాలని సూచించారు. బల్క్ అమ్మకాలు, నాజిల్ లావాదేవీలపై నిరంతర నిఘా ఉంచాలని, అక్రమాలు గుర్తిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసి ప్రజల్లో భయాందోళనలు సృష్టించే వారిపై పోలీసుల సహకారంతో చర్యలు తీసుకోవాలని కూడా మంత్రి సూచించారు.

### పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై టాస్క్ ఫోర్సులు:

పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా విషయంలో అన్ని జిల్లాల్లో ప్రత్యేక టాస్క్ ఫోర్సులను వెంటనే ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. గోదాములు, రేషన్ దుకాణాల నుంచి అక్రమంగా బియ్యం తరలిపోతున్నట్లు సమాచారం వస్తోందని, దీనిని అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని తెలిపారు. అక్రమాలకు పాల్పడే రేషన్ డీలర్లు, ఎంఎల్ఎస్ పాయింట్ల ఇన్‌ఛార్జీలపై వెంటనే చర్యలకు సిఫార్సు చేయాలని స్పష్టం చేశారు. అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేసి, అక్రమ రేషన్ బియ్యం మాఫియాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అదేవిధంగా కొన్ని జిల్లాల్లో నాణ్యత లేని సరుకులు రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ అవుతున్నాయనే సమాచారం వస్తోందని, దీనిపై వెంటనే సమగ్ర నివేదికలను ప్రధాన కార్యాలయానికి పంపాలని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు.

## రొయ్యల ఫీడ్ ధరల పెంపుకు బ్రేక్

### మంత్రి అచ్చెన్నాయుడు జోక్యంతో కీలక నిర్ణయం..
### రైతులపై అదనపు భారం మోపొద్దని ఫీడ్ కంపెనీలకు హెచ్చరిక
### ఆక్వా రైతుల ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం – ఏకపక్ష నిర్ణయాలు అంగీకరించబోమన్న మంత్రి

అమరావతి, మే 13:
రాష్ట్రంలోని ఆక్వా రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే ఎలాంటి నిర్ణయాన్నీ కూటమి ప్రభుత్వం సహించదని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రొయ్యల ఫీడ్ ధరలను అకస్మాత్తుగా పెంచడం వల్ల వేలాది మంది రైతులపై తీవ్ర ఆర్థిక భారం పడే ప్రమాదం ఉందని పేర్కొంటూ, ఫీడ్ తయారీ సంస్థల ప్రతినిధులు, రైతు సంఘాలు, సంబంధిత శాఖల అధికారులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందిస్తూ, రైతుల అభిప్రాయాలు తీసుకోకుండా ఏకపక్షంగా ధరలు పెంచడం సరైన విధానం కాదన్నారు. ఇప్పటికే ఆక్వా రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, ఇలాంటి సమయంలో రైతులపై అదనపు భారాన్ని మోపే చర్యలను ప్రభుత్వం సహించబోదని హెచ్చరించారు.



"రైతుల కష్టాలపై వ్యాపారం చేయొద్దు" అంటూ ఫీడ్ కంపెనీలకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పునరుద్ఘాటించారు. మంత్రి జోక్యంతో ష్రిమ్ప్ ఫీడ్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. పెంచిన ఫీడ్ ధరల అమలును తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా తెలియజేసింది. ముడి పదార్థాల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ధరల సవరణపై ఆలోచించాల్సి వచ్చిందని అసోసియేషన్ పేర్కొన్నప్పటికీ, మంత్రి సూచనలు, ప్రభుత్వ మార్గదర్శకాలను గౌరవిస్తూ ధరల పెంపును వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. ఈ నెల 15న రైతులు, ఫీడ్ తయారీ సంస్థలు, అధికారులు పాల్గొనే ఉమ్మడి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. అందరి అభిప్రాయాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుని రైతులకు నష్టం కలగకుండా, పరిశ్రమ కూడా కొనసాగగలిగే విధంగా పరస్పర ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆక్వా రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని, రైతుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఏపీఎస్ఎడియే కో–వైస్ చైర్మన్, పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, మత్స్యశాఖ కమిషనర్‌తో పాటు ఎస్ఐఎఫ్టి, సిఐబీఏ, సిఐఎఫ్ఏ, మత్స్య విశ్వవిద్యాలయం ప్రతినిధులు, రొయ్యల రైతులు, ఫీడ్ తయారీ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కళ్లాల సౌకర్యం లేక రైతులకు నష్టం

### అకాల వర్షంతో తడిసి ముద్దవుతున్న ధాన్యం
### తక్కువ ధరలకు దళారులకు అమ్ముకునే దుస్థితి

కాకినాడ,మే13: ధాన్యాన్ని ఆరబోసుకునేందుకు కళ్లాల సౌకర్యం లేకపోవడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రధాన రహదారుల వెంబడి కొంతమంది రైతులు ధాన్యాన్ని ఆరబోస్తున్నారు. 17 శాతం తేమ ఉండాలనే రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. సుమారు నాలుగు రోజుల పాటు ఎండలో ధాన్యాన్ని ఆరబోయాల్సి వస్తోంది. ఇటీవల రెండుసార్లు కురిసిన వర్షాలకు ధాన్యం తడిసిపోయింది. దీంతో, పచ్చి ధాన్యాన్ని దళారులకే తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. 75 కిలోల సాధారణ రకానికి రూ.1,725, 'ఎ' గ్రేడ్ రకానికి రూ.1,740 మద్దతు ధర ఇవ్వాలి. దళారులు కొన్ని ప్రాంతాల్లో 1250 నుంచి రూ.1300, మరికొన్ని ప్రాంతాల్లో రూ.1,400 మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. దీంతో,



బస్తాపై రైతులు రూ.300 నుంచి రూ.400 వరకూ నష్టపోయారు. దళారికి 75 కిలోల బస్తా రూ.1,400కు అమ్ముకోవాల్సి వచ్చిందని వాపోయారు. 70 శాతం మంది ఈ విధంగానే ధాన్యాన్ని అమ్ముకున్నారని తెలిపారు. ప్రభుత్వం సకాలంలో కొనుగోలు ప్రక్రియ ప్రారంభించలేదు. తేమ శాతం నిబంధన వంటి కారణాల వల్ల వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. 75 కిలోల బస్తాను రూ.1,400 కే ఇచ్చేయాల్సి వచ్చిందని వాపోయారు. ధాన్యం కొనుగోళ్లలో దళారుల ఇష్టారాజ్యం కొనసాగుతోంది. దీంతో, మద్దతు ధర లభించక అన్నదాతలు నష్టపోతున్నారు. కాకినాడ జిల్లాలో ఇప్పటికే 90 శాతం వరి కోతలు పూర్తయ్యాయి. ఆరు లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వచ్చింది. ఇందులో ప్రభుత్వం కొన్నది 1.30 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే. ఈ ఏడాది రబీలో ఎకరాకు సుమారు 45 బస్తాల దిగుబడి వచ్చింది. కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్తున్న ధాన్యాన్ని నిబంధనల పేరుతో తిరస్కరిస్తుండడం, మేఘాలు, వర్షాలు భయపెడుతుండడంతో రైతులు గత్యంతరంలేని పరిస్థితుల్లో దళారులను తెగనమ్ముకోవాల్సి వస్తోంది. ఈ ఏడాది రబీ సీజన్లో కాకినాడ జిల్లాలో 1.87 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. 6.76 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఇప్పటి వరకూ 1.65 లక్షల ఎకరాల్లో కోతలు పూర్తయ్యాయి. సుమారు ఆరు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అయ్యింది. ఇందులో 1.30 లక్షల మెట్రిక్ టన్నుల (21.67 శాతం) ధాన్యాన్ని మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసింది. 3.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని దళారులు కొనుగోలు చేశారు. మిగిలిన ధాన్యం కళ్లాల్లోనే ఉంది. వాతావరణ పరిస్థితులు భయపెడుతున్న నేపథ్యంలో వరి కోత, నూర్పిడి పనులను 95 శాతం మేర యంత్రాల ద్వారానే పూర్తి చేస్తున్నారు.



# ఉత్కంఠభరిత పోరుతో ఆర్సీబీ సంచలన విజయం

## 16 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానానికి ఆర్సీబీ

రాయ్‌పూర్ వేదికగా జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఆర్సీబీ సంచలన విజయం సాధించింది. కోల్‌కతా నైట్ రైడర్స్ నిర్దేశించిన 193 పరుగుల భారీ లక్ష్యాన్ని ఆర్సీబీ మరో 6 వికెట్లు ఉండగానే ఛేదించింది. వర్షం కారణంగా మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభమైనప్పటికీ, ఓవర్లలో కోత విధించకపోవడం అభిమానులకు కలిసొచ్చింది. ఈ విజయంతో ఆర్సీబీ 12 మ్యాచ్‌ల్లో 16 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. గత రెండు మ్యాచ్‌ల్లో వరుసగా డకౌట్ అయి నిరాశపరిచిన విరాట్ కోహ్లీ, ఈ మ్యాచ్‌లో పాత పగ తీర్చుకున్నట్లు చెలరేగిపోయాడు. రెండో ఓవర్‌లోనే వైభవ్ అరోరా బౌలింగ్‌లో వరుసగా నాలుగు ఫోర్లు బాది తన ఉద్దేశాన్ని చాటాడు. కేవలం 58 బంతుల్లోనే ఐపీఎల్‌లో తన 9వ శతకాన్ని పూర్తి చేసిన కోహ్లీ.. మొత్తంగా 60 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సర్లతో 105 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. కోహ్లీ విధ్వంసంతో ఆర్సీబీ చివరి ఓవర్‌లో లక్ష్యాన్ని అందుకుని ఘన విజయం సాధించింది. అంతకుముందు టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. ఓపెనర్ ఫిన్ అలెన్ (18) మెరుపు ఆరంభాన్ని ఇవ్వగా, కెప్టెన్ రహానే (19) ఫర్వాలేదనిపించాడు. అయితే యంగ్ సెన్సేషన్ అంగ్క్రిష్ రఘువంశీ (71 పరుగులు, 46 బంతుల్లో) అద్భుత అర్ధసెంచరీతో జట్టును ఆదుకున్నాడు. చివర్లో రింకూ సింగ్ (49 నాటౌట్, 29 బంతుల్లో) మెరుపులు మెరిపించడంతో కోల్‌కతా భారీ స్కోరు సాధించగలిగింది. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్, హేజిల్‌వుడ్, రసిఖ్ సలాం తలో వికెట్ తీశారు. ఈ అద్భుత విజయంతో ఆర్సీబీ ప్లేఆఫ్స్ బెర్తును దాదాపు ఖరారు చేసుకోవడమే కాకుండా పాయింట్ల పట్టికలో నంబర్ 1 స్థానాన్ని కైవసం చేసుకుంది. విరాట్ కోహ్లీ ఫామ్‌లోకి రావడం ఆ జట్టుకు కొండంత బలాన్ని ఇచ్చింది. మరోవైపు ఈ ఓటమితో కేకేఆర్ ప్లేఆఫ్స్ అవకాశాలు అత్యంత క్లిష్టంగా మారాయి. కోహ్లీ సెంచరీతో పాటు టీ20ల్లో 14 వేల పరుగుల మైలురాయిని కూడా అందుకోవడం ఈ మ్యాచ్‌లో హైలైట్‌గా నిలిచింది. నిర్దేశించిన లక్ష్యాన్ని పక్కా ప్రణాళికతో ఛేదించి ఆర్సీబీ తన ఆధిపత్యాన్ని చాటుకుంది. విరాట్ కోహ్లీ కేవలం 58 బంతుల్లోనే 10 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో తన సెంచరీ మార్కును అందుకున్నాడు. ఈ ఇన్నింగ్స్ ద్వారా టీ20 క్రికెట్ చరిత్రలో 14,000 పరుగులు పూర్తి చేసిన తొలి భారతీయ బ్యాటర్‌గా కోహ్లీ చారిత్రాత్మక రికార్డు సృష్టించాడు. ప్రపంచవ్యాప్తంగా ఈ ఘనత సాధించిన 6వ బ్యాటర్‌గా కోహ్లీ నిలిచాడు. కోహ్లీ కంటే ముందు క్రిస్ గేల్, కీరన్ పొలార్డ్, అలెక్స్ హేల్స్, డేవిడ్ వార్నర్, జోస్ బట్లర్ మాత్రమే ఈ మైలురాయిని చేరుకున్నారు. ఒక ఐపీఎల్ సీజన్‌లో 400 కంటే ఎక్కువ పరుగులు సాధించడం కోహ్లీకి ఇది 12వ సారి. ఐపీఎల్ చరిత్రలో ఏ బ్యాటర్ కూడా ఇన్ని సీజన్లలో 400o పరుగులు చేయలేదు. ఈ జాబితాలో కోహ్లీ తర్వాత డేవిడ్ వార్నర్, సురేష్ రైనా తలో 9 సార్లు ఈ ఫీట్ సాధించి రెండో స్థానంలో ఉన్నారు. రోహిత్ శర్మ, శిఖర్ ధావన్ కూడా 9 సార్లు ఈ మార్కును అందుకున్నప్పటికీ.. కోహ్లీ 12 సార్లు సాధించి తన నిలకడను మరోసారి చాటుకున్నాడు. కోహ్లీ తన టీ20 కెరీర్‌లో మొత్తంగా 10 సెంచరీలు పూర్తి చేసుకున్నాడు (అంతర్జాతీయ o ఐపీఎల్ కలిపి). 37 ఏళ్ల వయసులో కూడా కుర్రాళ్లకు ధీటుగా పరుగెత్తుతూ, అదే దూకుడుతో బ్యాటింగ్ చేయడం అభిమానులను మంత్రముగ్ధులను చేస్తోంది.

వరుస వైఫల్యాల తర్వాత బలమైన పునరాగమనం చేయడంలో కోహ్లీకి సాటిలేరని ఈ సెంచరీ మరోసారి నిరూపించింది. ఈ విజయంతో ఆర్సీబీ ప్లేఆఫ్స్ అవకాశాలు మరింత మెరుగయ్యాయి.

# సన్ రైజర్స్ బ్యాటింగ్ వైఫల్యం

ఐపీఎల్ 2026 సీజన్ లో మాజీ చాంపియన్ సన్ రైజర్స్ హైదరాబాద్ ఘోర పరాజయం పాలైంది. మంగళవారం గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్ లో 82 పరుగులతో ఓడిపోయింది. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 168 పరుగులు చేసింది. ఓపెనర్ సాయి సుదర్శన్ సూపర్బ్ ఫిఫ్టీ (44 బంతుల్లో 61, 5 ఫోర్లు, 2 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో ప్రఫుల్ హింగే, షకీబ్ హుస్సేన్ సిరాజ్.. శుభారంభం అందించాడు. అయితే రెండో ఓవర్ వేసిన రబాడ, సన్ కు పెద్ద షాకిచ్చాడు. సూపర్ ఫామ్ లో ఉన్న అభిషేక్ శర్మ (6)ను క్లీన్ బౌల్డ్ చేశాడు. నిజానికి కాస్త రూమ్ తీసుకుని ఆడదామని అభిషేక్ ట్రై చేయగా, అతడిని ఫాలో చేస్తూ, వేసిన బంతి, అభిషేక్ బ్యాట్ ను తాకి, నేరుగా వికెట్లను గిరాటేసింది. ఆ తర్వాత వరుస ఓవర్లలో ఇషాన్ కిషన్ (11), స్మరణ్ రవిచంద్రన్ (9) ను ఔట్ చేసి పెద్ద షాకిచ్చాడు. దీంతో ఇక్కడే ఫలితం దాదాపుగా తేలిపోయింది. ఇక పవర్ ప్లేలో కేవలం 34 పరుగులే



లకు తలో రెండు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ లో సన్ బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. కేవలం 14.5 ఓవర్లలో 86 పరుగులకు ఆలౌటయ్యారు. పాట్ కమిన్స్ కెప్టెన్ ఇన్నింగ్స్ (19) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో కగిసో రబాడ, జేసన్ హోల్డర్ కు తలో మూడు వికెట్లు దక్కాయి. ఈ విజయంతో ఎనిమిదో విజయంతో గుజరాత్ టాప్ ప్లేస్ ను దక్కించుకుంది. ఇక బుధవారం జరిగే మ్యాచ్ లో కోల్ కతా నైట్ రైడర్స్ తో రాయల్ చాలేంజర్స్ బెంగళూరు తలపడనుంది. స్లో వికెట్ పై ఓ మాదిరి టార్గెట్ తో బరిలోకి దిగిన సన్ రైజర్స్ కు శుభారంభం దక్కలేదు. తొలి ఓవర్ వేసిన మహ్మద్ సిరాజ్ వణికించాడు. అతని బౌలింగ్ లో ఆడేందుకు తంటాలు పడిన ఓపెనర్ ట్రావిస్ హెడ్, ఆఖరికి నాలుగో బంతికి డకౌటయ్యాడు. ఆ తర్వాత ఆ ఓవర్ ను మెయిడిన్ చేసిన చేసిన సన్.. టార్గెట్ ఛేదిస్తున్నట్లు ఎప్పుడూ అనిపించలేదు. క్రీజులో డేంజరస్ గా గడిపి, కొన్ని బౌండరీలు కొట్టిన సలీల్ ఆరోరా (16)ను తన తొలి ఓవర్లోనే ప్రసిధ్ కృష్ణ ఔట్ చేశాడు. ఇక తర్వాతి ఓవర్లోనే ఆదుకుంటాడనుకున్న హెన్రిచ్ క్లాసెన్ (14)ను హోల్డర్ పెవిలియన్ కు పంపడంతో సన్ కథ దాదాపుగా ముగిసి పోయింది. బ్యాటింగ్ ఆర్డర్లో చాలా వెనుకగా వచ్చిన తెలుగు కుర్రాడు నితీశ్ రెడ్డి (2) కూడా విఫలమయ్యాడు. ఆఖర్లో కమిన్స్ రెండు సిక్సర్లు, ఒక ఫోర్ బాదడంతో స్కోరు ఆ మాత్రమైన వచ్చింది. తను వెనుదిరిగాక ఆరెంజ్ ఆర్మీ పరాజయం ఖాయమైపోయింది. 3 వికెట్లు తీసిన రబాడకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ఇక 16 పాయింట్లు సాధించిన గుజరాత్ దాదాపుగా ప్లే ఆఫ్ బెర్త్ దక్కించుకున్నట్లేనని తెలుస్తోంది.

## మసూద్ కెప్టెన్సీపై పెద్ద ఎత్తున విమర్శలు

### బాబర్‌కు మళ్లీ కెప్టెన్సీ పగ్గాలు ఇచ్చే చాన్స్!

ఢాకా వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన మొదటి టెస్టులో పాకిస్థాన్ 104 పరుగుల తేడాతో అవమానకరమైన ఓటమిని చవిచూసింది. ఈ ఓటమి పాక్ క్రికెట్ వర్గాల్లో తీవ్ర కలకలం సృష్టించింది.



ముఖ్యంగా కెప్టెన్ షాన్ మసూద్ కెప్టెన్సీపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. 2023 డిసెంబర్‌లో కెప్టెన్సీ చేపట్టిన మసూద్.. ఇప్పటివరకు తాను సారథ్యం వహించిన 15 మ్యాచ్‌ల్లో 11 ఓటములను చూడటం గమనార్హం. కేవలం కెప్టెన్సీలోనే కాకుండా, బ్యాటింగ్‌లో కూడా అతను ఘోరంగా విఫలమవ్వడం జట్టు యాజమాన్యాన్ని అసహనానికి గురిచేస్తోంది. జట్టును గాడిలో పెట్టేందుకు పీసీబీ మళ్లీ బాబర్ ఆజం వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. మోకాలి గాయం కారణంగా మొదటి టెస్టుకు దూరమైన బాబర్.. మే 18 నుంచి ప్రారంభమయ్యే రెండో టెస్టుకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో పాకిస్థాన్ ఇంకా ఏడు టెస్టులు ఆడాల్సి ఉండటంతో అనుభవజ్ఞుడైన బాబర్‌కు మళ్లీ పగ్గాలు అప్పగించాలని బోర్డులోని కొందరు కీలక సభ్యులు భావిస్తున్నారు. బాబర్ కూడా తిరిగి కెప్టెన్సీ చేపట్టేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఓటమి భారంతో తీవ్ర నిరాశలో ఉన్న షాన్ మసూద్.. తన కెప్టెన్సీ నుంచి తప్పుకుని బోర్డులో శాశ్వత బాధ్యతలు చేపట్టే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. గతంలోనే పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ అతనికి 'డైరెక్టర్ ఆఫ్ ఇంటర్నేషనల్ క్రికెట్ అండ్ ప్లేయర్ అఫైర్స్' పదవిని ఆఫర్ చేశారు. అయితే అప్పట్లో డబ్ల్యూటీసీ సైకిల్ పూర్తి చేయాలనే ఉద్దేశంతో మసూద్ ఆ ఆఫర్‌ను తిరస్కరించాడు. ప్రస్తుత పరిస్థితుల్లో అతను ఆ పదవిని చేపట్టే అవకాశం మెండుగా కనిపిస్తోంది. రాబోయే వన్డే ప్రపంచకప్ నాటికి జట్టును సిద్ధం చేయడంలో భాగంగా, బాబర్‌ను ముందుగా టెస్టు కెప్టెన్‌గా చేసి, ఆపై వన్డే బాధ్యతలు కూడా అప్పగించాలని బోర్డు యోచిస్తోంది. 2019 నుండి 2023 వరకు మూడు ఫార్మాట్లలో కెప్టెన్‌గా ఉన్న బాబర్, ఆ తర్వాత జరిగిన పరిణామాల వల్ల తప్పుకోవాల్సి వచ్చింది. ఇప్పుడు మళ్లీ అతనికి పూర్తిస్థాయి బాధ్యతలు ఇస్తే జట్టులో స్థిరత్వం వస్తుందని బోర్డు భావిస్తోంది. రెండో టెస్టులో బాబర్ రాణిస్తే, అధికారికంగా ఈ మార్పులు జరిగే అవకాశం ఉంది.

## వైభవ్ సూర్యవంశీకి ఏబీ డివిలియర్స్ ఛాలెంజ్!

భారత క్రికెట్లో ప్రస్తుతం సెన్సేషన్‌గా మారిన 15 ఏళ్ల యువ కెరటం వైభవ్ సూర్యవంశీ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ తరఫున అరంగేట్రం చేసినప్పటి నుంచి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి దిగ్గజాల మధ్య కూడా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. అద్భుతమైన హిట్టింగ్ సామర్థ్యం ఉన్న వైభవ్ ప్రతిభను మైఖేల్ వాన్, అలిస్టర్ కుక్ వంటి మాజీలు కొనియాడారు. త్వరలోనే వైభవ్ భారత సీనియర్ జట్టులోకి వస్తాడని అంతా భావిస్తున్నారు. అయితే ఆర్సీబీ లెజెండ్ ఏబీ డివిలియర్స్ మాత్రం వైభవ్ సూర్యవంశీ భవిష్యత్తుపై భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. స్టువర్ట్ బ్రాడ్, జోస్ బట్లర్ నిర్వహించిన 'ఫర్ ది లవ్ ఆఫ్ క్రికెట్' పాడ్‌కాస్ట్‌లో ఏబీ డివిలియర్స్ మాట్లాడుతూ.. వైభవ్ సూర్యవంశీ కెరీర్ సుదీర్ఘంగా సాగాలంటే అతను కేవలం టీ20లకు మాత్రమే పరిమితం కాకూడదని సూచించారు. "వైభవ్‌లో అద్భుతమైన ప్రతిభ ఉంది, కానీ అతను ఎక్కువ కాలం రాణించగలడా? అనే దానిపై నాకు అనుమానం ఉంది" అని ఏబీ డివిలియర్స్ స్పష్టం చేశాడు. ఏబీడీ దృష్టిలో టీ20 క్రికెట్, టెస్ట్ క్రికెట్ మధ్య చాలా తేడా ఉంటుంది. వైభవ్ సూర్యవంశీ తనను తాను కేవలం టీ20 స్పెషలిస్ట్‌గా మార్చుకుంటే అతని కెరీర్ విజయవంతంగా సాగుతుందని.. కానీ వన్డేలు, టెస్టుల్లోకి అడుగుపెడితే మాత్రం కఠినమైన సవాళ్లు ఎదురవుతాయని హెచ్చరించాడు. టెస్ట్ క్రికెట్‌లో మానసిక, శారీరక దృఢత్వం చాలా అవసరమని.. అక్కడ ఎదురయ్యే అడ్డంకులను అధిగమించడం అంత సులభం కాదని ఆయన అభిప్రాయపడ్డాడు. "వైభవ్ సూర్యవంశీకి అన్ని రకాల షాట్లు ఆడే సత్తా ఉంది, కానీ టెస్ట్ క్రికెట్ ఆడేటప్పుడు అతను తనలోని కొత్త కోణాన్ని కనుగొనాల్సి ఉంటుంది. అది ఒక గంభీరమైన ప్రయాణం లాంటిది.

## ప్యాట్ కమిన్స్‌ పై బీసీసీఐ వేటు.

ఐపీఎల్ 2026లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఘోర ఓటమి చవిచూసిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అహ్మదాబాద్‌లో జరిగిన ఈ పోరులో జట్టు ప్రదర్శనపై విమర్శలు వస్తుండగానే, కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌పై బీసీసీఐ భారీ జరిమానా విధించింది. స్లో ఓవర్ రేట్ కారణంగా కమిన్స్ ఈ శిక్షకు గురయ్యారు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత సమయంలో ఓవర్లను పూర్తి చేయలేకపోయింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం.. స్లో ఓవర్ రేట్ తప్పిదానికి పాల్పడినందుకు కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌కు రూ.12 లక్షల జరిమానా విధిస్తున్నట్లు బీసీసీఐ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ సీజన్‌లో హైదరాబాద్ జట్టుకు ఇది మొదటి తప్పిదం కావడంతో కేవలం జరిమానాతో సరిపెట్టారు. ఐపీఎల్ నిబంధనల ప్రకారం, ఒక కెప్టెన్ పదే పదే ఈ తప్పిదాన్ని పునరావృతం చేస్తే కఠిన చర్యలు ఉ



ంటాయి. జరిమానా మొత్తం రూ.25 లక్షలు దాటితే కెప్టెన్‌కు ఒక డీమెరిట్ పాయింట్ ఇస్తారు. అయితే 2025 సీజన్ నుంచి వచ్చిన మార్పుల ప్రకారం.. ఓవర్ రేట్ తప్పిదాల వల్ల నేరుగా నిషేధం విధించరు. ఒకవేళ ఒక సీజన్‌లో 5 డీమెరిట్ పాయింట్లు వస్తేనే సదరు కెప్టెన్ లేదా ఆటగాడిపై ఒక మ్యాచ్ నిషేధం పడే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం కమిన్స్ కేవలం ఒకసారే ఈ తప్పిదం చేశారు కాబట్టి ఆయన ఆడేందుకు ఎలాంటి అడ్డంకులు లేవు. కావ్య మారన్ నేతృత్వంలోని సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్రస్తుతం 12 మ్యాచ్‌లలో 14 పాయింట్లతో పాయింట్ల పట్టికలో మూడవ స్థానంలో ఉంది. గుజరాత్ చేతిలో 82 పరుగుల తేడాతో ఓడిపోవడం జట్టు నెట్ రన్ రేట్‌పై ప్రభావం చూపింది. ప్లేఆఫ్స్ రేసులో ఉన్న సన్‌రైజర్స్‌కు ఇప్పుడు కెప్టెన్‌పై జరిమానా పడటం మానసికంగా కొంత ఇబ్బంది కలిగించే విషయమే. ఇదే సీజన్‌లో శ్రేయాస్ అయ్యర్ ఇప్పటికే రెండుసార్లు జరిమానా కట్టి రూ.36 లక్షలు చెల్లించడం గమనార్హం. రూ. 14 కోట్లకు రిటైన్ చేసుకున్న ప్యాట్ కమిన్స్, తదుపరి మ్యాచ్‌లలో జట్టును సమయానికి ఓవర్లు వేయించేలా నడిపించాల్సి ఉంటుంది. రాబోయే మ్యాచ్‌లలో మళ్ళీ ఈ పొరపాటు జరిగితే జరిమానా పెరగడమే కాకుండా డీమెరిట్ పాయింట్లు వచ్చే ప్రమాదం ఉంది. ఇప్పటికే ఓటమితో డీలా పడ్డ కావ్య మారన్ సేన, ఈ నిబంధనల విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## వింత షాట్‌తో అదరగొట్టిన వాషింగ్టన్ సుందర్

ఐపీఎల్ 2026లో గుజరాత్ టైటాన్స్ దూసుకుపోతోంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను 82 పరుగుల భారీ తేడాతో ఓడించి, పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. ఈ మ్యాచ్‌లో



అందరి దృష్టిని ఆకర్షించింది మాత్రం వాషింగ్టన్ సుందర్ కొట్టిన ఆ అద్భుతమైన సిక్సర్. ఏకంగా గ్రౌండ్‌పై కూర్చుని మరీ కొట్టిన ఆ షాట్‌ను చూసి స్టేడియం మొత్తం ఒక్కసారిగా హోరెత్తిపోయింది. గుజరాత్ ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లో ఈ వింత దృశ్యం చోటుచేసుకుంది. ఇషాన్ మలింగ వేసిన లో-ఫుల్ టాస్ బంతిని వాషింగ్టన్ సుందర్ అద్భుతంగా డీల్ చేశాడు. దాదాపు నేలపై కూర్చుని, ఆ బంతిని డీప్ మిడ్ వికెట్ మీదుగా ఫ్లాట్ సిక్సర్‌గా మలిచాడు. ఈ షాట్ చూసిన గుజరాత్ టైటాన్స్ ఆటగాళ్లంతా డగౌట్‌లో లేచి నిలబడి చప్పట్లు కొట్టారు. క్రికెట్ చరిత్రలోనే ఇది ఒక అత్యంత అరుదైన, క్రియేటివ్ షాట్ అని విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. టాస్ గెలిచిన గుజరాత్ మొదట బ్యాటింగ్ చేపట్టింది. పిచ్ బ్యాటింగ్‌కు అంత సులభంగా లేకపోయినా, సాయి సుదర్శన్ (61) ఎంతో పరిణతితో ఆడాడు. మరోవైపు వాషింగ్టన్ సుందర్ కేవలం 33 బంతుల్లోనే 50 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. వీరిద్దరి వీరోచిత పోరాటంతో గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది. వికెట్ కష్టంగా ఉంది, అందుకే చివరి వరకు క్రీజులో ఉండాలని ప్లాన్ చేశామని మ్యాచ్ అనంతరం సుందర్ చెప్పుకొచ్చాడు. 169 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆరంభం నుంచే తడబడింది. గుజరాత్ బౌలర్లు కగిసో రబాడ (3/28), జేసన్ హోల్డర్ (3/20) నిప్పులు చెరిగే బంతులతో హైదరాబాద్ బ్యాటర్లను వణికించారు. పవర్‌ప్లే ముగిసేసరికే హైదరాబాద్ 60 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ తర్వాత కోలుకోలేకపోయిన ఆరెంజ్ ఆర్మీ కేవలం 14.5 ఓవర్లలో 86 పరుగులకే కుప్పకూలింది. ఈ గెలుపుతో గుజరాత్ టైటాన్స్ ఈ సీజన్‌లో వరుసగా ఐదో విజయాన్ని నమోదు చేసింది. టీమ్ వర్క్, పక్కా ప్లానింగ్ తో గుజరాత్ ఇప్పుడు ఐపీఎల్ 2026లో అత్యంత బలమైన జట్టుగా కనిపిస్తోంది. రబాడ, సిరాజ్ వంటి వరల్డ్ క్లాస్ బౌలర్లు నెట్స్‌లో ఎదుర్కోవడం వల్లే తమ బ్యాటింగ్ మెరుగుపడిందని సుందర్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నాడు. హైదరాబాద్‌ను చిత్తు చేసిన గుజరాత్, ఇప్పుడు టైటిల్ రేసులో అందరికంటే ముందు వరుసలో నిలిచింది.

# డిస్ట్రిబ్యూటర్లకు, నిర్మాతలకు కూడా సమస్యలు ఉన్నాయి..

## సినిమా నడిస్తేనే మనందరం నడుస్తాం: తెలుగు సినీ నిర్మాతలు

ఎగ్జిబిటర్లకు మాత్రమే కాదు.. డిస్ట్రిబ్యూటర్లకు, నిర్మాతలకు కూడా సమస్యలు ఉన్నాయని తెలుగు సినీ నిర్మాతలు అన్నారు. తాము ఇబ్బందుల్లో ఉన్నామని, పర్సెంటేజ్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎగ్జిబిటర్లు ఇటీవల ప్రెస్ మీట్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై బుధవారం సాయంత్రం తెలుగు నిర్మాతలు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్ లో నిర్మాతలు యలమంచిలి రవిశంకర్, సూర్యదేవర నాగవంశీ, సాహు గారపాటి, సుధాకర్ చెరుకూరి, వెంకట సతీష్ కిలారు తదితరులు పాల్గొన్నారు. ఎగ్జిబిటర్లు ఏక పక్షంగా ప్రెస్ మీట్ నిర్వహించి బెదిరించినట్టుగా మాట్లాడటం సరికాదని, అందరం కూర్చొని మాట్లాడుకొని సమస్యను పరిష్కరించుకోవాలని నిర్మాతలు అన్నారు. ఎగ్జిబిటర్ల సమస్యను పరిష్కరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని, అదే సమయంలో తమ సమస్యలకు కూడా పరిష్కారం కావాలని నిర్మాతలు అన్నారు.

నిర్మాత యలమంచిలి రవిశంకర్ మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. ఈ ప్రెస్ మీట్ ముఖ్య ఉద్దేశం ఏంటంటే, నిన్న ఎగ్జిబిటర్స్ ప్రెస్ మీట్ నిర్వహించి వారికి అన్యాయం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఈ అంశంపై నిర్మాతల కోణం కూడా తెలియజేయాలని, నిజానిజాలు తెలపాలనే ఉద్దేశంతో ఈ ప్రెస్ మీట్ నిర్వహిస్తున్నాము. ఎగ్జిబిటర్లు బాగా ఇబ్బందులు పడుతున్నారు, అందుకే పర్సెంటేజ్ విధానానికి రావాలి అనుకుంటున్నామని తెలిపారు. ఎగ్జిబిటర్లు ఇబ్బంది పడుతున్నారు.. మేము దానికి అంగీకరిస్తాం. కానీ, డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలు కూడా ఇబ్బందులు పడుతున్నారు. దీనిని మీరు దయచేసి గ్రహించండి. ఎన్నో ఏళ్లుగా నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు కలిసికట్టుగా పనిచేస్తున్నాం. ఇప్పుడు నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు ఎవరూ సంతోషంగా లేరు. కానీ, మేము ఒక్కరిమే మా ప్రయోజనం మేము చూసుకొని వెళ్ళిపోతాము అనడం సరైనది కాదు. మూడు సెక్టార్లు కూర్చొని మాట్లాడుకోవాలి.

రాత్రికి రాత్రే జరిగిపోవాలంటే జరిగిపోయేవి కావు. ముగ్గురికీ సమస్యలు ఉన్నాయి. చర్చించుకొని పరిష్కరించుకుందాం. 'హరి హర వీరమల్లు' విడుదల సమయంలో ఈ సమస్య తెరపైకి వచ్చింది. అప్పటినుంచి ఎన్నో సినిమాలు విడుదలయ్యాయి. ఇన్ని సినిమాలకు లేని సమస్య మళ్ళీ ఇప్పుడే ఎందుకు వచ్చింది? ఇప్పుడే జరిగిపోవాలని ఎందుకు పట్టుబడుతున్నారు? ఇలా చేయడం కరెక్ట్ కాదు. అందరం కూర్చొని మాట్లాడుకొని సమస్యను పరిష్కరించుకుందాం. నాలుగైదు నెలల నుంచి సరైన సినిమా లేక అందరూ ఇబ్బందుల్లో ఉన్నారు. పెద్ది రూపంలో ఒక మంచి సినిమా వస్తున్న సమయంలో ఇలాంటి పరిస్థితులు సృష్టించడం సరైనది కాదు. సమస్య ఉంది, మేము కాదనడం లేదు. ఎగ్జిబిటర్ల సమస్యతో పాటు అన్ని సమస్యలు చర్చించి, అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకుందాం. ఒక పద్ధతి ప్రకారం చేసుకోవాలి. థియేటర్లను గ్రేడింగ్ చేసుకోవాలి. అన్ని థియేటర్లలో ఒకే రకమైన వసతులు ఉండవు కాబట్టి అన్నింటిని ఒకే గాడికి కట్టలేము. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో వసతులు మెరుగు పర్చాలి. ఇవన్నీ కూర్చొని మాట్లాడుకుంటే పరిస్కారమవుతాం. అందరం కలిసికట్టుగా ముందుకి వెళ్దాం." అన్నారు.

నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ.. "ఎకో సిస్టమ్ లో ఒకరు బాగోకపోతే ముగ్గురూ బాగోరు. ఎగ్జిబిటర్, డిస్ట్రిబ్యూటర్, ప్రొడ్యూసర్ ముగ్గురూ బాలేదు. ప్రెస్ మీట్ పెట్టి ఎగ్జిబిటర్ల పరిస్థితి బాలేదని చెప్పారు. కానీ, డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతల పరిస్థితి కూడా అలాగే ఉంది. కొన్ని నెలల నుంచి చూస్తూనే ఉన్నాం. కంటెంట్ లేక శ్రీరాములు



లాంటి థియేటర్ ను మూసేయాల్సి వచ్చిందని వాళ్ళే చెప్పారు. ఎగ్జిబిటర్లు ఇలాంటి షరతులు పెట్టడం వల్ల నిర్మాతల నుంచి ఇంకా కంటెంట్ తగ్గిపోతుంది తప్ప, దాని వల్ల ఎవరికీ ఉపయోగం ఉండదు కదా. ఇలా ఏక పక్షంగా నిర్ణయాలు తీసుకొని, ఫలానా తేదీ చివరి రోజు అంటూ బెదిరించినట్టుగా మాట్లాడకండి. ఇక్కడ ఉన్న నిర్మాతలవి 50 శాతానికి పైగా షూటింగ్ అయిపోయిన సినిమాలు కనీసం 25 ఉన్నాయి. వీటిలో చిన్న, పెద్ద అన్ని సినిమాలు ఉన్నాయి. ఇప్పటికే 70-80 శాతం బడ్జెట్ ఖర్చు పెట్టి ఉన్నాము. ఇలాంటి సమయంలో కొత్త విధానం తీసుకొస్తామంటే అది సబబుగా ఉండదు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న సినిమాల విషయంలో ఆ విధానాన్ని అంగీకరించలేము. కొత్తగా నిర్మించబోయే సినిమాల విషయంలో ఈ విధానంపై ఆలోచిస్తాము. కానీ, దానికి కొన్ని షరతులు ఉన్నాయి. థియేటర్ల గ్రేడింగ్, మెయింటనెన్స్ ఛార్జ్, ఆన్ లైన్ టికెట్ బుకింగ్ కన్వినెన్స్ ఛార్జ్ వంటి విషయాలపై చర్చించిన తర్వాత.. కొత్తగా నిర్మించబోయే సినిమాల విషయంలో పర్సెంటేజ్ విధానానికి వెళ్ళడంలో మాకు అభ్యంతరం లేదు. ఒక పెద్ద ఎగ్జిబిటర్, ఆయనకు 300 మల్టీప్లెక్స్ లు ఉన్నాయి. ఎన్నో సింగిల్ స్క్రీన్ థియేటర్ల ఆదాయానికి గండి కొడుతున్న అలాంటి ఆయన.. నిన్న ప్రెస్ మీట్ లో సింగిల్ స్క్రీన్ థియేటర్ల కష్టాల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా అనిపించింది. ఇతర రాష్ట్రాల్లో పర్సెంటేజ్ విధానం అమల్లో ఉంది అంటున్నారు. కానీ, ఆయా రాష్ట్రాల్లో ఎవరి పరిస్థితి బాలేదు. వాళ్ళకంటే మనమే మెరుగైన స్థితిలో ఉన్నాము. అలాంటిది మనం వెనక్కి వెళ్లడం ఎందుకు?. ఎగ్జిబిటర్ ఎంత ముఖ్యమో, డిస్ట్రిబ్యూటర్ కూడా అంతే ముఖ్యం కదా. అలాంటిది డిస్ట్రిబ్యూటర్ ను చంపేసి, ఎగ్జిబిటర్ ను కాపాడాలి అనడం ఎంతవరకు కరెక్ట్?. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో మెరుగైన వసతులు కల్పిస్తే.. థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య పెరుగుతుంది." అన్నారు.

నిర్మాత సాహు గారపాటి మాట్లాడుతూ.. "నిన్న ఎగ్జిబిటర్ల ప్రెస్ మీట్ చూసిన తర్వాత మేము ఈ ప్రెస్ మీట్ పెట్టాలని నిర్ణయించుకున్నాము. ఎందుకంటే అది బెదిరించినట్టుగా ఉంది కానీ, కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకుందాం అన్నట్టుగా లేదు. మనంలో మనం ఇలా కొట్టుకోవడం వల్ల లోకువ అయిపోతాం. సమస్యను పరిష్కరించుకునే దిశగా మనం వెళ్ళట్లేదు. ఈ అంశంపై ఫిల్మ్ ఛాంబర్ తరపు నుంచి కూడా మీటింగ్ లు జరిగాయి.

ఓ వైపు చర్చలు జరుగుతుండగానే, అలా ఏక పక్షంగా ప్రెస్ మీట్ ఎందుకు పెట్టారో మాకు అర్థం కావడంలేదు. ప్రతిసారీ ఒక పెద్ద సినిమా వస్తున్నప్పుడు ఏదోక ఆటంకం కలిగిద్దామనే ఉద్దేశంతో చేస్తున్నట్టుగా అనిపిస్తుంది. చాలా సినిమాలకు ప్రభుత్వం నుంచి అనుమతులు తెచ్చుకొని, టికెట్ ధరలు పెంచుకున్నాం. అలాంటిది నిన్న ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ.. అనుమతి లభించినా, మేము థియేటర్లలో ప్రదర్శించం అంటున్నారు. అంటే ప్రభుత్వానికి కూడా వ్యతిరేకంగా వెళ్దాం అనుకుంటున్నారో ఏంటో అర్థం కావడంలేదు. ఇలా చేయడం సరైనది కాదు. ప్రతి సినిమా మన సినిమానే. సినిమా నడిస్తేనే సినీ పరిశ్రమను నమ్ముకున్న మనందరం నడుస్తాం. అది పక్కన పెట్టి, ఒక్కో సినిమాకు ఒక్కోలా చేయడం అనేది సరైనది కాదు.

అందరం కూర్చొని మాట్లాడుకొని, నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది." అన్నారు.

నిర్మాత సుధాకర్ చెరుకూరి మాట్లాడుతూ.. "20 సంవత్సరాల నుంచి తెలంగాణలో ఎవరు డిస్ట్రిబ్యూషన్ చేస్తున్నారో అందరికీ తెలుసు. 20 సంవత్సరాల నుంచి ఎగ్జిబిటర్లకు న్యాయం చేయలేనిది ఈరోజు గుర్తుకొచ్చిందా?. మొన్న సంక్రాంతి సినిమాలకు కూడా టికెట్ రేట్లు తెచ్చుకున్నారు కదా?. మళ్ళీ ఇప్పుడు వాళ్ళే ఇలా మాట్లాడటం ఎంతవరకు సబబు?" అన్నారు.




### జూన్ 19న రాబోతోన్న సమంత యాక్షన్ కామెడీ ఫ్యామిలీ డ్రామా 'మా ఇంటి బంగారం'

ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద సమంత, రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'మా ఇంటి బంగారం'. సమంత హీరోయిన్‌గా నందినీ రెడ్డి తెరకెక్కించిన ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. 'మా ఇంటి బంగారం' టీజర్ ఇప్పటికే అందరిలోనూ బజ్‌ను క్రియేట్ చేసింది. 'తస్సాదియ్యా' అనే పాట కూడా యూట్యూబ్‌ని షేక్ చేసేస్తోంది. మంచి బజ్‌ను క్రియేట్ చేసిన ఈ సినిమాని జూన్ 19న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ మేరకు రిలీజ్ డేట్‌ను రివీల్ చేస్తూ ఓ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో సమంత చీరకట్టులో ఆ గన్ను పట్టుకున్న తీరు, ఆ చూస్తున్న చూపులు అదిరిపోయాయి. వేటకు వెళ్తున్న సివంగిలా సమంత లుక్ కనిపిస్తోంది. ఇక సినిమాని జూన్ 19న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు. 'ఓ బేబీ' తరువాత నందినీ రెడ్డి, సమంత కలిసి చేస్తున్న చిత్రం కావడంతో సహజంగానే ఆడియెన్స్‌లో అంచనాలు ఏర్పడ్డాయి. ఇక రాజ్ నిడిమోరు స్టోరీ, స్క్రీన్ ప్లేని అందిస్తుండటంతో మరింతగా హైప్ ఏర్పడింది. ఈ సినిమాలో దిగ్నాథ్, గుల్షన్ దేవయ్య ప్రధాన పాత్రల్ని పోషించారు. శ్రీ ముఖి, గౌతమి, ఆనంద్, లక్ష్మీ, శ్రీనివాస్ గవిరెడ్డి, మంజూష తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపిస్తారు. చిన్నా, పెద్దా అన్న తేడా లేకుండా ఫ్యామిలీ అంతా కలిసి చూసే చిత్రంగా 'మా ఇంటి బంగారం' రాబోతోంది. ఈ సినిమాని జూన్ 19న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు.

### మే 15న "ముసలోడికి దసరా పండుగ" మూవీ విడుదల!

నాన్‌స్టాప్ నవ్వులు పండించడానికి టాలీవుడ్ తెరపైకి ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్‌టైన్మెంట్ మూవీ రాబోతోంది. రాజీ నాయుడు – సీతమ్మ వాళ్లె ఆశీస్సులతో రమణా ఫిలిమ్స్ బ్యానర్‌పై యువ నిర్మాత రమణ వాళ్లె నిర్మిస్తున్న ద్విభాషా చిత్రం "ముసలోడికి దసరా పండుగ" విలక్షణ నటుడు నాజర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమా ఈ శుక్రవారం (మే 15న) థియేటర్‌లలో విడుదల కాబోతోంది. ఇప్పటికే ట్రైలర్ ప్రచార చిత్రాలతో భారీ అంచనాలు అందుకున్న ఈ సినిమాపై ఇండస్ట్రీలో భారీ అంచనాలు పెరుగుతున్నాయి. ఈ సందర్భంగా నిర్మాత రమణ వాళ్లె మాట్లాడుతూ.. "ప్రేక్షకులు థియేటర్‌కు వస్తే రెండు గంటల పాటు కష్టాలన్నీ మర్చిపోయి హాయిగా నవ్వుకునేలా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దాం. సినిమా అవుట్‌పుట్ పట్ల మేము చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి రెస్పాన్స్ వస్తోంది. సినిమా ప్రతి ఒక్కరికి నచ్చుతుందని నమ్మకంగా చెప్పగలం. ఈ సినిమాను మా పితృ సమానులు దివంగత దర్శకుడు ఈవీవీ సత్యన ◌ారాయణకు అంకితమిస్తున్నాం" అని తెలిపారు. చాలా కాలం తర్వాత తెలుగు తెరపైకి ఫ్యామిలీ ఎమోషన్స్, ఫుల్ లెంగ్త్ కామెడీతో రాబోతున్న ఈ మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి.






### గంగా ఎంటర్టైన్మెంట్స్, స్వస్తిక్ విజన్స్ సంయుక్త నిర్మాణంలో కేజేఆర్ హీరోగా తెరకెక్కిన 'గుర్తింపు' ట్రైలర్ విడుదల

స్పోర్ట్స్, కోర్ట్ డ్రామాగా గంగా ఎంటర్టైన్మెంట్స్, స్వస్తిక్ విజన్స్ సంయుక్త నిర్మాణంలో కేజేఆర్ హీరోగా ఎస్కే ప్రశాంత్, అజిత్ బాస్కర్, అరుణ్ మురుగన్ నిర్మించిన చిత్రం 'గుర్తింపు'. ఈ మూవీకి జె.పి. తెన్ పతియాన్ దర్శకత్వం వహించారు. దేశంలోని క్రీడా వ్యవస్థ, రాజకీయ వ్యవస్థ, ప్రభుత్వ పనితీరు, పేదలు క్రీడలకు ఎంత దూరంలో ఉన్నారు అనే విషయాల్ని ఇతివృత్తంగా తీసుకుని 'గుర్తింపు' సినిమాని తెరకెక్కించారు. తాజాగా ఈ సినిమాకి సంబంధించిన ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. 'క్రికెట్ మన నేషనల్ గేమ్'.. 'హాకీ మన నేషనల్ గేమ్'.. 'మన దేశానికి నేషనల్ గేమ్ అనేదే లేదు', 'మీరందరూ చూసే పది సెకన్లు కాదు సార్ నా జీవితం.. దాని వెనకాల నా 29 ఏళ్ల జీవితం, శ్రమ ఉంది సర్.. మీట్‌కి వెళ్తే గెలుస్తాం.. కానీ అక్కడి వరకు వెళ్లలేకపోతున్నాం'.. 'మనలాంటి వాళ్లకి గేమ్ మామూలు విషయం కాదు.. అదే మనకు విడుదల', 'స్పోర్ట్స్ అని కొడితే క్రికెట్ గురించి మాత్రమే న్యూస్ వస్తుంది', 'దేశం కోసం పోరాడే వాళ్లకి మాత్రమే కాదు.. క్రీడాకారులకి కూడా ఎంతో రుణపడి ఉంటుంది', 'ఇలాంటి వాళ్లంతా గవర్నమెంట్ ఎంత చేసినా ఏదో ఒక లోటు కనిపెడుతూనే ఉంటారు, 'అథ్లెటిక్స్‌లో గోల్డ్ గోల్డ్ అని రొమ్ము విరుచుకుని ముప్పావువంతు మెడల్స్ సాధించింది మీరు చెప్పిన ఆ కూటికి దిక్కులేని వాళ్లే మేడం', 'నాకున్న ఒకే ఆశ.. నీ తరంలోనే నీ జీవితం మారిపోవాలి' అంటూ సాగే డైలాగ్స్‌తో ట్రైలర్ అదిరిపోయింది. ఈ ట్రైలర్‌ను గమనిస్తే ఓ పేదవాడు అథ్లెటిక్‌గా ఎదిగే క్రమంలో ఎలాంటి పరిస్థితుల్ని ఎదుర్కొన్నాడు.. ఈ ప్రయాణంలో క్రీడా శాఖ మంత్రిని కోర్టు మెట్లు ఎందుకు ఎక్కించాడు.. అసలు అతనికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సమస్యలు వచ్చాయి.. కోర్టులో కోరుకున్న న్యాయం దక్కిందా? లేదా? అనే ఉత్సుకత కలిగించేలా ట్రైలర్‌ను కట్ చేశారు. విజువల్‌గా, సౌండింగ్ పరంగా ట్రైలర్ అదిరిపోయింది. హీరోగా కేజేఆర్ లుక్స్, బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్, పర్ఫామెన్స్ ఈ ట్రైలర్‌లో అదిరిపోయింది. ఈ మూవీని జూన్‌లో విడుదల చేసేందుకు చిత్రయూనిట్ సన్నాహాలు చేస్తోంది.

## దూరదర్శని చూసిన ప్రేక్షకులకు వాళ్ల సొంతూరికి వెళ్లిన ఫీల్ కలుగుతుంది: హీరో సువిక్షిత్

సువిక్షిత్, గీతికా రతన్ జంటగా ఓ యదార్థ సంఘటన ఆధారంగా రూపొందుతోన్న ఫీల్‌గుడ్ లవ్ ఎంటర్‌టైనర్ 'దూరదర్శని'. కలిపింది ఇద్దరిని ఉపశీర్షిక. కార్తికేయ కొమ్మి దర్శకత్వంలో వారాహ మూవీ మేకర్స్ పతాకంపై జయ శంకర్ రెడ్డి.ఎం, పాటిమీది సంతోష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. అన్ని పనులను పూర్తిచేసుకున్న ఈ చిత్రం మే 15న విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా ఈ చిత్రం హీరో సువిక్షిత్ చిత్ర విశేషాలను పంచుకున్నారు. ఆ విశేషాలివి.

**నేపథ్యం ఏమిటి?**

కడప జిల్లా రాయచోటి. నాకు వ్యాపారం ఉంది. చిన్నప్పటి నుండి సినిమాలంటే పాషన్.. సినిమాలను చూసి ఇన్‌స్పయిర్ అయ్యే వాడిని. అనుకోకుండా ఈ సినిమా ద్వారా హీరోగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాను.

**ఈ సినిమాలోకి హీరోగా ఎలా అవకాశం వచ్చింది?**

రచయిత నారాయణ గారు, అరుణాచలంలో కలిసిన ఓ యాచకుడి జీవిత గాథ ఆధారంగా ఈకథను అనుకుని రాసుకున్నారు. అయితే మొదట ఈ సినిమాను వేరే హీరోతో చేద్దామని ప్లాన్ చేశాం. అయితే కథకు కొత్త హీరో అవసరం కాబట్టి నాకున్న ఇంట్రెస్ట్‌తో. ఆ పాత్రకు నేను సెట్ అవుతానని భావించి కథానాయకుడిగా నేనే నటించాను. ఇటీవల విడుదలైన టీజర్, పాటలు, ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. తప్పకుండా చిత్రానికి ప్రేక్షకుల ఆదరణ ఉంటుందని అనుకుంటున్నాను.

**మిమ్ములను మీరు ఈ కథ కోసం ఎలా మౌల్డ్ చేసుకున్నారు?**

ఈ కథను నేను కూడా విన్నాను. 90 బ్యాక్ డ్రాప్‌లో నడిచే ఈ కథలో లీడ్ పాత్రకు అప్పట్లో ఎలాంటి అనుభూతి పొందామో తెలుసుకుని నటించాలి. ఆ అనుభూతి పొందిన వారిలో నేను కూడా ఉన్నాను. అందుకే నేనే చేస్తే సహజంగా ఉంటుందని భావించాను. నేను ఈసినిమాలో ప్రత్యేకంగా నటించలేదు. జస్ట్ ఆ టైమ్‌లో ఎలా ఉండాలో అలా బిహేవ్ చేశాను.

**రిలీజ్‌ను గ్రాండ్‌గా ప్లాన్ చేస్తున్నారా?**

మేము ఎదో తక్కువ థియేటర్స్‌లో రిలీజ్ చేద్దాం



అనుకున్నాను. ఇప్పుడు దాదాపుగా 250పైగా థియేటర్స్‌లో విడుదల చేస్తున్నాం.

**సినిమాలో హీరో , హీరోయిన్ చనిపోతారు అంటున్నారు? ఆ పాయింట్‌ను ఎందుకు రివీల్ చేశారు?**

హీరో, హీరోయిన్ చనిపోయిన తరువాత హ్యాపీ ఎండింగ్ ఎలా ఇచ్చాం. అసలు అరుణాచలంలోకి ఆ పెద్దాయన ఎలా వచ్చాడు? ఆయన జీవితంలో జరిగింది ఏమిటి అనేది కథ. సినిమాలో హీరో ఫాదర్‌గా ఆ పెద్దాయన పాత్ర కనిపిస్తుంది. 90లో ప్రతి ఒక్కరూ వాళ్ల ఊరిలో తిరిగొచ్చిన ఫీల్ కలుగుతుంది.

**ఈ సినిమాలో హీరో పాత్రలో మీరే నటించడానికి కారణం ఏమిటి?**

ఈ సినిమాలో దాదాపు అందరూ కొత్తవాళ్లే. సహజత్వం కోసం కొత్తవాళ్లతో నటించాం. పేరున్న ఆర్టిస్టులు నటిస్తే పాత్రలు కనిపించవు. అతని పాపులారిటీ కనిపిస్తుంది. అందుకే నేచురాలిటి ఫీల్ కోసం కొత్తవాళ్లతో చేశాం.

**ఈ సినిమా వర్కింగ్ ఎక్స్ పీరియన్స్ ఏలా ఉంది?**

ప్రతి సినిమాకు ఉండే కష్టాలు మాకు ఉన్నాయి. అయితే ఆర్టిస్టులు, టెక్నిషియన్స్ అందరూ సపోర్ట్ చేశారు. కానీ ఈ రోజు సినిమాను విడుదల వరకు తీసుకరావడం మేము సాధించిన విజయంగా భావిస్తున్నాం. ఇక మంచి సినిమాను తప్పకుండా ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉంది. ఈ సినిమాను క్వాలిటీ కోసం బెస్ట్ అవుట్‌పుట్ ఇవ్వటానికి టైమ్ తీసుకున్నాం.

యానాం, కాకినాడ పరిసర ప్రాంతాల్లో చాలా నేచురల్‌గా లోకేషన్స్‌లో 90వ దశకం గుర్తొచ్చేలా సెట్‌లు వేసి ఈ సినిమా తీశాం. క్వాలిటీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాదు.

**90వ దశకం బ్యాక్‌డ్రాప్‌ను ఎంచుకోవడానికి రీజన్ ఏమిటి?**

సిటీకి అలవాటు పడి అందరం మన మూలాలను, పల్లెటూర్లను మర్చిపోతున్నాం. అందుకే అందర్నీ వెనక్కి తీసుకెళ్లి జ్ఞాపకాలు గుర్తుకు తెస్తున్నాం. ఈ సినిమా చూసిన వారికి వాళ్ల సొంతూరు గుర్తుకొస్తుంది.

**సినిమా టిక్కెట్‌తో పాటు కర్చీఫ్ ఇస్తామని అంటున్నారు?**

ఈ సినిమా చాలా ఎమోషనల్‌గా ఉంటుంది. ఈ సినిమాలో ఎమోషన్ చూసి ఎడ్వకుండా ఎవ్వరూ ఉండలేరు.

**హీరోగా కంటిన్యూ చేస్తారా?**

తప్పకుండా మంచి కథలతో సినిమాలు చేయాలని ఉంది.

Published ,printed and owend by Sudheer Kumar Katepally printed at Sree sesha Sai enterprises , plot no .98/part 1,co-operative industrial estate phase-II, Gandhi nagar Hyderabad,Medchal Malkajgiri , Telangana-500037. Published at 6-3-553,Flat no .G2, CLassic Court Ane A, opp:NKM Grand hotel, Erramanzil Colony, Somajiguda, Hyderabad, Telangana-500082.Editor : Sudheer kumar katepally ph: 9000657700 PRGI NO: TGTEL/A2380